ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

విజన్ ఆంధ్ర
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 23 జూలై 2026 | Thursday 23 July 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 108 | Vol.No 28 Issue No .108 | www.visionandhra.in

# నిరసన తెలిపితే పాశవిక దాడులా?

- రాహుల్ గాంధీ రక్తం నేలకు చిందింది
- రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న కేంద్రం
- నిందితులను శిక్షించకుండా విద్యార్థులపై దాడులా?
- కేటీఆర్ బినామీ సంస్థపై బీజేపీకి ఎందుకంత ప్రేమ?
- నరేంద్ర, ధర్మేంద్ర ఇద్దరూ దేశాన్ని దోచుకుంటున్నారు
- కొడంగల్ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ నిరసన ర్యాలీ






నీట్ పేపర్ లీక్ పై పోరాటం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపితే పాశవిక దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి, పోలీసుల పాశవిక దాడులపై కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి నాయకత్వంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ తో బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మార్చిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను అమ్ముకుని బీజేపీ నాయకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని జంతర్ మంతర్ వేదికగా విద్యార్థులు చేపట్టిన నిరసనకు రాజకీయాలకు అతీతంగా పార్టీలు మద్దతు తెలిపాయన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేసి, నీట్ పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవికంగా దాడి జరుపుతారా అంటూ ప్రశ్నించారు. విద్యార్థినులపై దుర్మారంగంగా దాడి చేయడమే కాకుండా.. విద్యార్థుల తలలు పగలగొట్టారన్నారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించకుండా పోయారని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? ఎవరైనా కిడ్నాప్ చేశారా అని సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పై పాశవికంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. పాశవిక దాడితో రాహుల్ గాంధీ రక్తం నేలకు చిందిందని, దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదని చెప్పారు. ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. దేశం కోసం రక్తం మిగతా 2లో..

## కాంగ్రెస్ ఓట్లు తొలగించేందుకు బిజెపి ఎత్తులు

- కొడంగల్‌లో నన్ను దెబ్బతీయాలని కుట్రలు
- ఓట్లు పోకుండా జాగ్రత్తలు తీసుకోండి
- సర్‌పై బూత్‌లెవల్ కార్యకర్తలతో సిఎం రేవంత్



వికారాబాద్,జూలై22 : కొడంగల్ ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాదంతోనే కాంగ్రెస్‌కు రాష్ట్రానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్‌లో పర్యటించిన సీఎం.. స్థానిక నాయకులు, బీఎల్ఏలతో సర్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'కొడంగల్‌లో నన్ను మిగతా 2లో..

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

- సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన పొంగులేటి



హైదరాబాద్,జూలై22 : పేదవాడి ఆత్మగౌరవమైన సొంత ఇంటి కలను మేం నెరవేరుస్తున్నామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గాంధీభవన్‌లో ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను ఆయన స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మిగతా 2లో..

## 'ఎల్ నినో' షాక్‌ను తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ

- రాష్ట్రంలో పవర్ కట్ అనేదే లేదు
- వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన 16,500 మెగావాట్ల పీక్ డిమాండ్
- 2 వేల మెగావాట్ల నిరంతరాయంగా విద్యుత్ సరఫరా
- దేశంలోనే తొలిసారిగా 'ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్'
- అప్పుల రీస్ట్రక్చరింగ్‌తో డిస్కంలను నంబర్-1గా తీర్చిదిద్దే ప్రణాళికలు
- ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష



హన్మకొండ,జూలై22 :'ఎల్ నినో' ప్రతికూల వాతావరణ ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన విద్యుత్ డిమాండ్, పడిపోయిన జల విద్యుత్ ఉత్పత్తితో ఒకేసారి పడిన 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా తట్టుకుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. సాధారణంగా వర్షాకాలంలో 11,000 మెగావాట్లుగా ఉండే పీక్ డిమాండ్ అనూహ్యంగా 16,500 మెగావాట్లకు చేరడం, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేక 2,000 మెగావాట్ల జల విద్యుత్ (హైడల్ పవర్) నిలిచిపోవడం డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థపై తీవ్రమైన షాక్ లాంటి ఒత్తిడిని తెచ్చిందన్నారు. అయినప్పటికీ, విద్యుత్ సిబ్బంది అహర్నిశలు శ్రమించి, ముందుచూపుతో పక్కా ప్రణాళికలను మిగతా 2లో..

## పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

- ఒక్క దాంట్లో కూడా దోషులను తేల్చలేదు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాల్సిందే
- మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ డిమాండ్



న్యూఢిల్లీ,జూలై22 : గత 10 ఏళ్లల్లో 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక్క కేసులో కూడా దోషులు ఎవరో తేలలేదని అన్నారు. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై ఉద్యమిస్తున్న యువతకు మద్దతుగా రాహెల్ గాంధీ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై మిగతా 2లో..

## మూడోరోజూ పార్లమెంట్‌లో గందరగోళం

- విపక్షాల నిరసనలతో హోరెత్తిన సభ
- నల్ల చొక్కలాతో పార్లమెంట్ ముందు విపక్షాల నిరసన


మిగతా 2లో..

## కాంగ్రెస్, బిజెపి పోటాపోటీ ఆందోళనలు

- లోక్‌భవన్ ముట్టడికి కాంగ్రెస్ యత్నం
- గాంధీభవన్ ముట్టడికి బిజెపి నేతల దూకుడు
- ఇరువర్గాల పరస్పరం దాడులతో ఉద్రిక్తత
- రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన పోలీసులు
- నగరంలో పలువురు కాంగ్రెస్, బిజెపి నేతల అరెస్ట్




హైదరాబాద్,జూలై22 : కాంగ్రెస్, బీజేపీ ఆందోళనలతో బుధవారం హైదరాబాద్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లోక్‌భవన్ ముట్టడికి పిలుపునివ్వగా, మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ఎదుట కాంగ్రెస్ చేపట్టిన నిరసనను ఖండిస్తూ బీజేపీ నాయకులు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో ఇరువర్గాలు ముట్టడికి బలయుదేరడంతో పాటు పరస్పర దాడులకు తెగించారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న నిరసనలతో నాంపల్లి బీజేపీ కార్యాలయం దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ ఆఫీస్ మిగతా 2లో..

## ట్రైనీ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు విచారణ

- సోమవారానికి వాయిదా వేసిన హైకోర్టు
- విచారణకు రంగంలోకి దిగిన ఉమెన్ సేఫ్టీ డిసిపి లావణ్య



హైదరాబాద్: ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. కేసుకు సంబంధించిన వివరాలు సమర్పించాలంటూ పోలీసులను ఆదేశించింది. పిటిషనర్ ట్రైనీ ఐపీఎస్ గా ఉన్నారని.. అప్పటి వరకు తదుపరి చర్యలు చేపట్టకుండా పోలీసులను ఆదేశించాలంటూ అతని తరఫు మిగతా 2లో..

## మంగళగిరి కోసం బాబుతో గొడవ పడ్డా

- నిధులకు కొరత ఉన్నా, అభివృద్ధిలో వెనకడుగు లేదు
- నియోజకవర్గంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీలో లోకేశ్



గుంటూరు,జులై22 : మంగళగిరి నియోజకవర్గంలో రెండో రోజు పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. 'మన ఇల్లు – మన లోకేశ్' పేరిట మంత్రి నారా లోకేశ్.. ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టారు. రెండు రోజుల్లో 3,000 మందికి పట్టాలను పంపిణీ చేయనున్నారు. కొండవాలు ప్రాంతాలు, అటవీ భూములు, మిగతా 2లో..

## భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి రండి

- ప్రధాని మోడీని ఆహ్వానించిన సిఎం చంద్రబాబు
- సుమారు 30 నిముషాల పాటు వివిధ అంశాలపై చర్చ
- పలువురు కేంద్రమంత్రులతోనూ బాబు వరుస భేటీలు
- గోదావరి, కావేరీ అనుసంధానంపై పాటిల్‌తో చర్చలు



న్యూఢిల్లీ,జూలై 22 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని ఆహ్వానించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చేందుకు ప్రధాని మోదీ అంగీకరించినట్లు తెలుస్తోంది. సుమారు 30 నిమిషాలకు పైగా చంద్రబాబు, మోదీ ముఖాముఖీ భేటీ అయ్యారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగినట్లు సమాచారం. ఈరోజు(బుధవారం) చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు కూడా ప్రధానిని కలిశారు. ప్రధానితో చంద్రబాబు భేటీ మిగతా 2లో..

## బిజెపి కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి

- రామచంద్రరావు, ఎమ్మెల్యే రాకేశ్‌ల ముందస్తు అరెస్ట్ ,
- కరీంనగర్‌లో బండి కార్యాలయంపై దాడికి యత్నం



హైదరాబాద్,జూలై22 : కాంగ్రెస్, బిజెపిల ఆందోళనలో భాగంగా హైదరాబాద్ బిజెపి కార్యాలయం వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. గాంధీభవన్ ముట్టడికి బీజేపీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో బీజేపీ నేతలు పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ మిగతా 2లో..

## సిసిఐ పునరుద్దరణపై మీ వైఖరి ఏంటి

- జిల్లా అభివృద్ధికి సిమెంట్ ఫ్యాక్టరీ అతి ముఖ్యం,
- సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ నేత కెటిఆర్ లేఖ




హైదరాబాద్,జూలై22 :ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఆదిలాబాద్ అభివృద్ధికి సీసీఐ పునరుద్ధరణ కీలకమని.. రూ.250 కోట్ల రాష్ట్ర వాటాతో పునరుద్ధరణ సాధ్యమేనని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోవడమే జాప్యానికి కారణమన్న కేటీఆర్ సీసీఐ పునరుద్ధరణపై రేవంత్ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన ప్రతిపాదనలను ప్రస్తావించారు. ఆదిలాబాద్ ప్రజల ఆకాంక్షలను మిగతా 2లో..

## మూడోరోజూ పార్లమెంట్‌లో గందరగోళం

న్యూఢిల్లీ,జులై22 : వరుసగా మూడో రోజు కూడా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యులు వాయిదా తీర్మానాలపై చర్చకు పట్టుబట్టడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. బుధవారం కూడా లోక్‌సభ, రాజ్యసభలో గందరగోలం నెలకొన్నది. దీంతో రెండు సభలు 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ చేపట్టాలని లోక్‌సభలో విపక్షాలు డిమాండ్ చేశాయి. సభను ఆర్డర్‌లోకి తెచ్చేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. కానీ ఫలితం కనిపించలేదు. ప్రశ్నోత్తరాల సమయం జరిగే రీతిలో విపక్షాలు సహకరించాలని ఆయన కోరారు. ఎటువంటి సమస్యపైన అయినా చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కానీ విపక్ష సభ్యులు వినిపించుకోలేదు. నినాదాలు చేశారు. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలవరకు వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా విపక్షాలు సీజేపీపై లాఠీచార్జ్ అంశాన్ని చర్చించాలని పట్టుపట్టాయి. కానీ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ వ్యతిరేకించారు. గందరగోళ నేపథ్యంలో సభను 12 వరకు వాయిదావేశారు. మరో వైపు విపక్ష ఎంపీలు ఇవాళ నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఆవరణలో ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన చేశారు. నీట్ పేపర్ లీకేజీ అంశంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా నల్ల దుస్తులు ధరించినట్లు కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా ఆరోపించారు.

## మంగళగిరి కోసం బాబుతో గొడవ పడ్డా

దేవాలయ భూముల్లో ఇల్లు నిర్మించుకొని దశాబ్దాలుగా ప్రజలు నివసిస్తున్నారు. దీంతో అర్హులైన పేద కుటుంబాలకు మంత్రి బట్టలు పెట్టి.. పసుపు, కుంకుమలతో పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి నిధుల కొరత ఉన్నా మంగళగిరిలో అభివృద్ధి ఆగట్లేదని తెలిపారు. మంగళగిరి అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుతో కూడా గొడవ పెట్టుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ నిధులతో ఇబ్బంది ఉంటే సీఎస్సార్ నిధులు, వివిధ ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుని అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఎక్కడా ఎలాంటి ఆరోపణలు లేకుండా పారదర్శకంగా ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టామన్నారు. ఇచ్చిన హామీ మేరకు బొట్టు పెట్టి ఇళ్ల పట్టాలను అందజేస్తున్నట్లు చెప్పారు. దేశం మొత్తం నిడమర్రు పాఠశాల గురించి మాట్లాడుకోవడం గర్వంగా ఉందన్నారు. ఇంటి పట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజీ, 100 పడకల ఆసుపత్రి, నీటి సమస్య.. ఇలా అన్నింటికీ రెండేళ్లలోనే పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. మంగళగిరి ప్రజలు ఓడించారనే కసితో ఇంకా బాగా పనిచేశానని చెప్పుకొచ్చారు. ప్రతిపక్షంలో ఉండగా 29 సంక్షేమ పథకాలను సొంత నిధులతో అమలు చేసి.. అధికారం ఇస్తే ఇంకెలా చేస్తానో అనే భరోసా కల్పించానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## సిసిఐ పునరుద్ధరణపై మీ వైఖరి ఏంటి

నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. రెండున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ చిత్త శుద్ధి లోపం వల్లే జాప్యం జరిగిందని.. సీసీఐపై ఆరు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇటీవలే సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీసీఐ సాధన సమితి బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు / ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసిందని తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశాం. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎ÷-లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ఎ÷-లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ప్లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు.

## ట్రైనీ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు విచారణ

న్యాయవాది కోరినా హైకోర్టు అంగీకరించలేదు. తప్పుడు ఆరోపణలతో పోలీసులు కేసు నమోదు చేశారని, ఆ కేసును కొట్టివేయాలని ఉదయ్ కృష్ణారెడ్డి పిటిషన్‌లో కోరారు. తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదు మేరకు అతనిపై అత్తాపూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. లైంగికంగా వేధించడంతో పాటు.. వ్యక్తిగత వీడియోలను తన భర్తకు పంపించి ఇబ్బందులకు గురి చేశాడని బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసును పోలీసు ఉన్నతాధికారులు ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు బదిలీ అనంతరం డీసీపీ లావణ్య బుధవారం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీకి చేరుకుని దర్యాప్తు ప్రక్రియను ప్రారంభించారు. కేసులో ఫిర్యాదు చేసిన ట్రైనీ ఐపీఎస్ అధికారి వాంగ్మూలాన్ని నమోదు చేయడానికి ఆమె అకాడమీకి వెళ్లారు. అకాడమీలో ఉన్నతాధికారుల సమక్షంలో ట్రైనీ ఐపీఎస్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు. ఈ వాంగ్మూలం కేసు దర్యాప్తులో అత్యంత కీలకంగా మారే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు, అందుబాటులో ఉన్న డిజిటల్, ఇతర ఆధారాలు, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలను సమగ్రంగా పరిశీలించనున్నారు. మహిళా భద్రతకు సంబంధించిన అంశం కావడంతో ఈ కేసును ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసు దర్యాప్తు సమయంలో అకాడమీలోని అధికారులు, సహచర ట్రైనీలు, ఇతర సంబంధిత వ్యక్తుల వివరాలను కూడా సేకరించే అవకాశం ఉంది. కేసుకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలించి వాస్తవాలను ప్రత్యేక దర్యాప్తు బృందం వెలుగులోకి తీసుకురానుంది. డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ స్వయంగా పర్యవేక్షిస్తున్న ఈ విచారణలో ట్రైనీ ఐపీఎస్ అధికారి ఇచ్చే వాంగ్మూలం కీలక ఆధారంగా మారనుంది. ఈ తాజా పరిణామాలతో ఉదయ్ కృష్ణారెడ్డి కేసు దర్యాప్తు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ ఓట్లు తొలగించేందుకు బిజెపి ఎత్తులు

దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో దెబ్బతీయాలంటే పునాదులు దెబ్బతీయాలని చూస్తున్నారు. పేర్లు వేరైనా బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటే. కొడంగల్‌లో కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించాలని చూస్తున్నారు. ఇంట్లో పొగ పెడితే రేవంత్ రెడ్డి బయటకు రాకుండా ఉంటారని కుట్రలు చేస్తున్నారు. ఎదురు నిలబడలేక దొంగదెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారు. కొడంగల్‌లో కుట్రలు చేసేవారిని బొంద పెట్టే బాధ్యత మీపై ఉందని సిఎం అన్నారు. 119 నియోజకవర్గాలను అభివృద్ధి చేయడం కోసం రోజుకు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవడంలేదని సీఎం తెలిపారు. ఆగస్టు 3 వరకు సర్ గడువు ఉందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 2,51,255 ఓట్లున్నాయని.. కానీ 1,96,626 ఓట్లు మాత్రమే సర్‌లో నమోదు చేసుకున్నారని.. మిగిలిన 54,635 నమోదు చేసుకోలేదని సీఎం తెలిపారు. మొత్తం ఓట్లలో ఇంకా 22 శాతం నమోదు జరగలేదని చెప్పారు. ఆ ఓట్లను తొలగిస్తే ప్రమాదం పొంచి ఉందన్నారు. వారందరినీ తిరిగి నమోదు చేయించాల్సిన బాధ్యత బీఎల్ఏలపై ఉందన్నారు. ఓటు పోగొట్టుకుంటే గుర్తింపు ఉండదని సీఎం తెలిపారు. ఓటు లేకుంటే చనిపోయిన వారితో సమానమన్నారు. కార్యకర్తగా ఇంటింటికీ వెళ్లి ఓటరు వెరిఫికేషన్ ఫారం నమోదు చేయించాలని నేతలకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఓట్లు తొలగించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటై కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయాలని గూడుపుఠాణి చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల వివరాలు ఎన్నికల అధికారులకు అందించాల్సిన బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లపైనే ఉందన్నారు. ఈనెల 30లోగా నూటికి నూరు శాతం కొడంగల్ నియోజకవర్గంలో ప్రక్షాళన పూర్తి కావాలని తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటు కోల్పోవడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

ప్రభుత్వంలో ప్రజల బాధలు వినడానికి ఎలాంటి అవకాశం ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 7.5 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. గతంలో హైదరాబాద్ వంటి నగరంలో సొంత ఇల్లు కలగానే ఉండేది. అప్పట్లో డబుల్ బెడ్ రూమ్ అంటూ మాయ మాటలు చెప్పి మోసం చేశారు. మేం హైదరాబాద్‌లో ఎకరం రూ.200 కోట్లు ఉన్నా.. ప్రజల సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నాం. నగర ప్రజలు ఇళ్ల కోసం 'మీసేవ'లో అప్లై చేసుకోవాలి. గతంలో చేసిన వారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవాలని పొంగులేటి తెలిపారు.

## నిరసన తెలిపితే పాశవిక దాడులా?

చిందించిన గొప్పకుటుంబం ఇందిరమ్మ కుటుంబం అన్నారు. బాంబు దాడితో శరీరం ముక్కలైనా దేశ సమైక్యత కోసం ప్రాణాలిచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా సోనియా గాంధీ ప్రధాని పదవి తీసుకోలేదని, కనీసం మంత్రి పదవి తీసుకోలేదని తెలిపారు. మన్మోహన్ సింగ్ ను ప్రధాని చేసి త్యాగనిరతిని చాటుకున్న గొప్ప వ్యక్తి సోనియా గాంధీ అని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా ఖర్గేను నియమించారు తప్ప పదవులు తీసుకోలేదని గుర్తు చేశారు. ప్రజా స్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని, పేపర్ లీక్ పై పార్లమెంటులో చర్చ జరగకుండా ప్రధాని అడ్డుకున్నారని విమర్శించారు.

**దేశాన్ని దోచుకుంటున్న నరేంద్ర, ధర్మేంద్ర...**

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఇద్దరూ కలిసి దేశాన్ని దోచుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో బీఆరెస్ అధికారంలో ఉన్న సమయంలో 2019లో ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా సంస్థ అవకతవకలకు పాల్పడిందని గుర్తు చేశారు. ఆ సంస్థ 27 మంది విద్యార్థుల ప్రాణాలు బలిగొందన్నారు. అనుభవం, అర్హత లేకపోయినా రాజకీయ ఒత్తిళ్లతో ఆనాడు కేటీఆర్ తన బినామీ సంస్థ గ్లోబరీనాకు ప్రాజెక్టును అప్పగించిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పప్పులు ఉడకవని గ్లోబరీనా సంస్థ జశీవఎజ్ఞ్ జుఎబఝ్ఞ్అశీఅ గా పేరు మార్చుకుని గ్లోబరీనా సంస్థ కేంద్రం వద్దకు వెళ్లింది. ఢిల్లీ బీజేపీ వాళ్లతో మాట్లాడుకుని వాళ్లకు కేటీఆర్ కాంట్రాక్టు ఇప్పించారు. నీట్ పరీక్ష నిర్వహించడంతో దొంగతనం చేయొచ్చన్న ధైర్యం వాళ్లకు వచ్చింది. జదీూజు లో జరిగిన అక్రమాలు, నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై విద్యార్థులు నిరసన తెలిపారని, ధర్మేంద్ర ప్రధాన్ ను పదవి నుంచి తొలగించకుండా విద్యార్థుల తలలు పగలగొట్టారని కేంద్ర ప్రభుత్వ వైఖరిని సీఎం తప్పుపట్టారు. నరేంద్ర, ధర్మేంద్ర ఇద్దరూ కలిసి దేశాన్ని దోచుకుంటున్నారని, దేశాన్ని దోచుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. విద్యార్థులు, యువత పక్షాన నిలిచి మోదీపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. అందరం కలిసి పోరాటం చేసి మోడీని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని శ్రేణులకు సీఎం పిలుపునిచ్చారు.

**అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ..**

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొడంగల్ లో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఉదయం కొడంగల్ లోని నివాసంలో ఎస్ఐఆర్ పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నేరుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరారు. రాహుల్ గాంధీపై జరిగిన దాడి చిత్రాలతో కూడిన బ్యానర్ తో ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులతో కలిసి భారీ ర్యాలీతో కాలినడకన సీఎం అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజకవర్గ ముఖ్యనాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ఎల్ నినో' షాక్‌ను తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ

అమలు చేయడం వల్లే ఈ సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగు తున్నామన్నారు. హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ రంగ ప్రగతిపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు సీఎండీ వరుణ్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కాళేశ్వరం, దేవాదుల, సీతారామ వంటి బృహత్తర ఎత్తిపోతల పథకాలతో పాటు వర్షాభావంతో రైతులు బోర్ వెల్స్ ఎక్కువగా వాడటం వల్ల పెరిగిన విద్యుత్ అవసరాలను ప్రభుత్వం విజయవంతంగా మేనేజ్ చేసిందన్నారు. రాష్ట్రంలో 'పవర్ కట్' అనేదే లేదని, వర్షాలు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల స్తంభాలు, లైన్లపై చెట్లు కూలినప్పుడు మాత్రమే తాత్కాలికంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, దీనిని ప్రజలు పవర్ కట్‌గా భావించవద్దని స్పష్టం చేశారు. 'ప్రజా బాట', 'పొలం బాట' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా అధికారులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని అభినందించారు. గతంలో ఎక్కువ వడ్డీలతో తెచ్చిన పాత రుణాలను 'రీస్ట్రక్చరింగ్' చేయడం ద్వారా సంస్థల రుణభారం తగ్గించి, డిస్కంలను దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యుత్ సేవా ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు దేశంలోనే ప్రథమంగా తెలంగాణలో ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. గతంలో వైద్యారోగ్య శాఖలో 108 అంబ్యులెన్స్ సేవలు తీసుకొచ్చిన తరహాలోనే, ఇప్పుడు విద్యుత్ అత్యవసర సమస్యల కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, నిచ్చెనలు, వైర్లతో పాటు నిపుణులైన ఇంజనీర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా ఈ వాహనాలను రంగంలోకి దించామన్నారు. వినియోగదారులు ఉచిత టోల్ ఫ్రీ నంబర్1912 కు ఫోన్ చేయగానే, కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికత ద్వారా సమాచారాన్ని స్వీకరించి, ఆటోమేటిక్‌గా క్షణాల్లో సమాచారాన్ని అంబ్యులెన్స్ సిబ్బందికి చేరవేస్తుందని... మెసేజ్ ఆధారంగా అంబ్యులెన్స్ నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను తక్షణమే పరిష్కరిస్తుందని వివరించారు. విద్యుత్ వ్యవస్థకు మూలస్తంభాలైన లైన్‌మెన్లు, ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని ఉద్ఘాటిస్తూ... విధి నిర్వహణలో అనుకోకుండా ప్రమాదం జరిగి సిబ్బంది మరణిస్తే ఆ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు రూ. 1.20 కోట్లు బీమా సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. అలాగే లైన్ క్లియరెన్స్ సమయంలో ప్రమాదాలను అరికట్టేందుకు అవసరమైన సేఫ్టీ కిట్లు, యూనిఫారాలు అందించినట్లు పేర్కొన్నారు. మరోవైపు 'గృహజ్యోతి' పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న 53 లక్షల కుటుంబాల బిల్లుల మొత్తాన్ని ఆర్థిక శాఖ డిస్కం కంపెనీలకు చెల్లిస్తోందని తెలిపారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ఏటా అయ్యే ?రూ. 14,000 కోట్ల సబ్సిడీ నిధులను? కూడా ఆర్థిక శాఖ నేరుగా డిస్కంలకు విడుదల చేస్తోందని వెల్లడించారు.

## పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ మొత్తం రిగ్గింగ్ బారిన పడిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పనితీరు అసమర్థంగా, అవినీతిమయంగా ఉందని ఆరోపించారు. ఆయన రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆయన రాజీనామాకు విద్యార్థులు పట్టుబడుతున్నారని, ఇది సరైన డిమాండేనని వ్యాఖ్యానించారు. ఈ దుస్థితికి ప్రతిబింబంగా మారిన ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. గత పదేళ్లలో సుమారు 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయి. అంటే.. సగటున వారానికి ఒక పేపర్ లీక్ జరిగింది. కోట్ల మంది విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడింది. కానీ ఒక్క కేసులో కూడా దోషులెవరో తేలలేదు. ఇలా ఎందుకు జరిగిందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒకప్పుడు దేశానికి సంపదగా ఉన్న విద్యారంగం ఎన్డీయే పాలనలో ధ్వంసమైందని రాహుల్ గాంధీ ఆరోపించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు విద్య భారంగా మారిందని చెప్పారు. కోచింగ్‌పై నీట్ అభ్యర్థుల వార్షిక ఖర్చు రూ. 1.32 లక్షల కోట్లని అన్నారు. ఇది విద్యారంగం వార్షిక బ్జడెట్ రూ. 1.42 లక్షల కోట్లకు దాదాపు సమానమని వ్యాఖ్యానించారు. సంపన్నుల కోసమే ఉద్దేశించిన ఈ వ్యవస్థలో పేదలకు స్థానం లేదని అన్నారు. సోమవారం నిరసనల సందర్భంగా విద్యార్థులపై లాఠీ చార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందేనని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థుల విషయంలో ఏం జరుగుతోంది. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని యువత కోరుతోంది. కానీ, ఈ ప్రభుత్వం శాంతియుతంగా నిరసనలు చేస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయించింది. మధ్యతరగతి కుటుంబాలకు చదువు ఆర్థిక భారంగా మారింది. విద్యపై రూ. 1.4లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు కేంద్రం చెబుతోంది. కానీ, గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయి. దీని వల్ల 7.50కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులు ఎంత బాధపడుతున్నా.. ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదు. ఈ పేపర్ లీకేజీ ఘటనల్లో ఇప్పటివరకు శిక్షపడిన నేరస్థుల సంఖ్య సున్నా అని రాహుల్ విమర్శించారు. దేశ యువతకు ఉద్యోగాలు లేవు. విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నాశనం చేస్తోంది. మన దేశంలో చైనా వస్తువుల సంఖ్య పెరిగింది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బ్యాంకులను బడా వ్యాపారులు లూటీ చేస్తున్నారు. ఏఐ వల్ల కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలు పోతున్నాయి. కేంద్రం విధానాల వల్ల పేదలు, విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యార్థులంటే మనకు శత్రువులు కాదు. ఈ దేశ భవిష్యత్తు అన్న విషయం కేంద్రం గుర్తుంచుకోవాలని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారు. లీకేజీకి బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేయాలని యువత డిమాండ్ చేస్తోంది.

కేంద్ర ప్రభుత్వం నుంచి జవాబుదారీతనాన్ని యువత కోరుకుంటోంది. ఆందోళన చేస్తోన్న యువతపై దాడి చేసిన వారికి శిక్ష పడాలని కోరుతోంది. ఇక, ఈ వైఫల్యాలకు గానూ ప్రధాని క్షమాపణలు చెప్పాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల డిమాండ్లకు మేం పూర్తి మద్దతు ప్రకటించాం అని రాహుల్ వెల్లడించారు. విద్యార్థుల ఆందోళనను మేం రాజకీయాలకు వాడుకోవట్లేదు. ప్రతిపక్ష నేతగా ప్రజల గళం వినిపించడం నా బాధ్యత. దీనిపై పార్లమెంట్‌లో మాట్లాడేందుకు కేంద్రం అవకాశం ఇవ్వట్లేదు. అందుకే విద్యార్థులకు మద్దతుగా వీధుల్లోకి వచ్చాం. నిన్న నిరసనల్లో నా పట్ల జరిగిన దానికి బాధపడటం లేదు. విద్యార్థులకు జరుగుతోన్న నష్టం విషయంలోనే బాధగా ఉంది. పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ప్రజల కోసం ఎన్ని దెబ్బలు తినేందుకైనా నేను సిద్ధం అని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు

## కాంగ్రెస్, బిజెపి పోటాపోటీ ఆందోళనలు

ముట్టడికి కాంగ్రెస్ నేతలు యత్నించారు. కాంగ్రెస్ నేతలు రాకుండా బీజేపీ నేతలు కర్రలతో అడ్డుకున్నారు. మరోపక్క. రాజ్ భవన్ ముట్టడికి యత్నించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు నాంపల్లి పీఎస్‌కు తరలించారు. కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి నాంపల్లి పీఎస్‌కు చేరుకున్నారు. ఖైరతాబాద్‌లో కూడా కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. నెక్లెస్ రోడ్డులోని ఐమాక్స్ సమీపంలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం దగ్గరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లోక్ భవన్ ముట్టడికి యత్నించిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఘటనా స్థలంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్దకు చేరుకున్న బీజేపీ నాయకులను అక్కడే అడ్డుకున్నారు. అలాగే లోక్‌భవన్ వైపు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఖైరతాబాద్ సర్కిల్ వద్ద నిలువరించారు. ఈ క్రమంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ రాష్ట్ర కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కర్రలతో దాడులు జరిగాయని, కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసు వాహనాలపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ముందస్తు చర్యల్లో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. తొలుత కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ నెక్లెస్‌రోడ్ నుంచి లోక్‌భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజారుద్దీన్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ర్యాలీ లోక్‌భవన్‌కు చేరుకున్న వెంటనే మంత్రులు, కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో కరీంనగర్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కేంద్రమంత్రి బండి సంజయ్ ఇంటిని ముట్టడించేందుకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లగా... వారిని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా అడ్డుకున్నారు. చేతుల్లో కర్రలతో బండి సంజయ్ ఇంటికి బీజేపీ నేతలు కాపలాగా నిలవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. బీజేపీ నేతలపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడులకు తెగబడ్డారు. ఇరుపార్టీల కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో కరీంనగర్ వీధులు రణరంగాన్ని తలపించాయి. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఉద్రిక్తతలను అదుపు చేసేందుకు లాఠీలకు పనిచెప్పారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను చెదరగొట్టి, పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా... కాంగ్రెస్ దాడికి నిరసనగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు యత్నించాయి. అయితే వారిని కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడంతో మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రెండు ప్రధాన పార్టీల సవాల్-ప్రతిసవాల్‌తో కరీంనగర్‌లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

## బిజెపి కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి




నిరసనకు దిగారు. నేతల అరెస్టుల సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. బీజేపీ నాయకుల అరెస్టుపై పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసం ఎదుట మంగళవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆందోళన చేశారు. దీనికి నిరసనగా బీజేపీ అగ్రనేతలు గాంధీభవన్‌ను ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో హై టెన్షన్ నెలకొంది. కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయం వద్ద కూడా ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్ కార్యాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. కాంగ్రెస్ నేతలను అడ్డుకునే క్రమంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. నంతరం కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో ఆఫీసు పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తత కొనసాగింది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. రాష్ట్రంలో ఒకే రోజు బీజేపీ రాష్ట్ర కార్యాలయం, కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపడుతున్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి రండి



సందర్భంగా ఆసక్తికర సన్నివేశం జరిగింది. టీడీపీ ఎంపీ అప్పలనాయుడిని భోగాపురం విమానాశ్రయం ఉన్న స్థానిక ఎంపీ అంటూ ప్రధాని మోదీకి ఆత్మీయంగా పరిచయం చేశారు. అప్పలనాయుడు నాకు తెలుసు... ఆయన ప్రతిరోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారు' అంటూ ఎంపీని ప్రధాని అభినందించారు. చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహించారు. ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర మంత్రి పీయుష్ గోయల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 50 నిమిషాలు పాటు జరిగిన సమావేశంలో ఏపీకి కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులు, పొగాకు, ఆక్వా రైతుల సమస్యలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఆపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు.ఇందులో భాగంగా కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. గోదావరి - కావేరీ నదుల అనుసంధానంపై కీలక చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. గోదావరి - కావేరీ అనుసంధానంపై భాగస్వామ్య రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం నుంచి కావేరీ అనుసంధానం కన్నా బనకచర్ల నుంచి కావేరీ అనుసంధానం మంచిదని కేంద్ర జల్‌శక్తి శాఖ సూచించినట్లు తెలుస్తోంది. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని జల్‌శక్తి శాఖ.. అన్ని రాష్ట్రాలు భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరారు. సముద్రంలోకి నీరు పోవడం కంటే.. ఉపయోగంలోకి వస్తే బాగుంటుందని కేంద్ర జల్‌శక్తి మంత్రికి సీఎం సూచించారు. అన్ని రాష్ట్రాలను ఒప్పిస్తే కేంద్ర ప్రతిపాదనతో తనకు అభ్యంతరం లేదని.. అందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరగా.. ఇందుకు కేంద్ర జల్‌శక్తి శాఖ అంగీకరించినట్లు తెలుస్తోంది.

# సంపాదకీయం

## ఎజెండాలో నీట్‌పై చర్చ ఎందుకు లేదు !

తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉంటే వారినే నిందిస్తారు. వారిమీదే విమర్శలు గుప్పిస్తారు. పాలన బ్రహ్మాండంగా చేస్తుంటే..పకడ్బందీగా చర్యలు తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది. ఎందుకు దుర్మార్గులు పేపర్ అమ్ముకునేందుకు సాహసిస్తారు. ఇలా చేయడం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదంతా కూడా ప్రభుత్వ వైఫల్యంగానే చూడాలి. అన్ని రాష్ట్రాలు తమంత తాముగా ఎంసెట్ నిర్వహించుకుని, పక్కగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే, దానిని కాదని నీట్‌ను ప్రవేశ పెట్టారు. కేంద్రం ఆంధీనంలోని ఎన్‌టిఎ నీట్ నిర్వహణలో ఎందుకు తప్పుచేసింది. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిజానికి పేపర్లు లీక్ చేసిన వారిని, అమ్ముకున్న వారిని బహిరంగంగా ఉరితీయాలి. ఇకపోతే ప్రస్తుతానికి వస్తే...పేపర్ లీక్‌లో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దీక్షకు దిగారు, కాక్రోచ్ పార్టీ మొదటి డిమాండ్ ఇదే తమ డిమాండ్ అని ప్రకటించింది. ఢిల్లీలో ఆందోళనకు పిలుపును ఇచ్చింది. అయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదు. దీనిపై ప్రధాని స్పందించలేదు. నిరంతరం విదీశీ పర్యటనలతో గడుపుతున్న ప్రధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం లేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, సిజెపి నేతలను పిలిచి మాట్లాడడం, నీట్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగివుంటే బాగుండేది. నిజానికి సమస్యలను పరిష్కరించడం అన్నది ప్రజల కోసమే కదా. మరి ఎందుకు పెద్దగా స్పందించలేదన్నదే సమస్య. ఇకపోతే కాక్రోచ్ పార్టీ చేస్తున్న ఆందోళనలను హైజాక్ చేసేందుకు కాంగ్రెస్ , రాహుల్ గాంధీ యత్నించారనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనలో దూరడం ద్వారా సమస్యకు రాజకీయం పులిమారు. రాహుల్‌కు సమస్యల పట్ల చిత్తశుద్ది కనిపించడం లేదు. పార్లమెంటులో చర్చించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పెద్దమనిషి రాజకీయ డ్రామాకు తెరతీసారు. ఇకపోతే అధికార పార్టీ నేతలు చేస్తున్న వాదనలో పసలేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని నివాసం ఎదుట రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు. విమర్శించ డానికి ఎన్నయినా చెప్పవచ్చు. నిజానికి నీట్ అంశంపై చర్చను ఎజెండాలో పెట్టివుంటే సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి. మొత్తంగా ఇప్పుడు తప్పెవరిదంటే..అధికార పార్టీదే అని చెప్పాలి. సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ ధర్నాలతో హైటెన్షన్ నెలకొంది. విద్యార్థులపై లాఠిచార్జ్‌కు నిరసనగా.. ప్రధాని నివాసం దగ్గర 3 గంటలపాటు కాంగ్రెస్ మెరుపుధర్నా నిర్వహించింది. పార్లమెంటు వాయిదా తర్వాత పాదయాత్ర చేసిన కాంగ్రెస్ ఎంపీలు.. నేరుగా ప్రధాని నివాస దగ్గరకు వెళ్లి ధర్నా నిర్వహిచారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని, హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్ చేశారు. కాగా.. రాహుల్, ప్రియాంక సహా.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత రాత్రి విడుదల చేశారు. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా.. తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం తొలిసారిగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ వివాదానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయకుండా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాన్ ఆరోపించారు. పార్లమెంటులో నీట్ అంశంపై సవివరంగా చర్చించడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వెలుపల నిరసన చేపట్టారని కేంద్ర మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సమగ్ర చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రజాస్వామ్య చర్చ కన్నా రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి విద్యార్థులు అవసరం లేదు.. గొడవలు సృష్టించడమే లక్ష్యమంటూ పేర్కొన్నారు.. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు సమాధానాలు, సంస్కరణలు, జవాబుదారీతనం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అంటున్న ధర్మేంద్ర ప్రధాన్ ఇంతకాలం ఎందుకు స్పందించ లేదో చెప్పాలి. విపక్షంలో ఉన్నవారు ఎవ్వరైనా రాజకీయం చేస్తారు. బిజెపి కూడా అదే చేసేది. ప్రజాస్వామ్య నియమాలను, పార్లమెంటరీ సంప్రదాయాలను పాటిస్తే మంచిది. సమస్య ఏదైనా చర్చకు అవకావం రావాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో పార్లమెంటులో సమర్థవంతంగా చర్చలు సాగడం లేదు. సమస్యలపై ప్రస్తావన జరగడం లేదు. ఇందుకు అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత. విద్యార్థులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం చర్చించాలనుకుంటే ఎందుకు ఎజెండాలో పెట్టలేదో చెప్పాలి. ప్రజాస్వామ్యంలోప్రతిపక్ష పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది. పార్లమెంటులో చర్చలకు అవకాశం రానప్పుడు ఎవ్వరైనా వీధుల్లోనే నిరసనలు తెలుపుతారు. తాము అనుకున్నట్లుగానే పార్లమెంట్ నడవాలని పాలకపక్షం కోరుకోవడం సరికాదు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి, చర్చించి, పరిష్కరిస్తే మంచిది

# విద్యార్థుల భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ పోరాటం

**మోడీ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నది**

**పేపర్ లీక్‌లపై బాధ్యులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి**

**విద్యార్థుల గొంతును కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా వినాలి**

**విద్యార్థులు, యువత, నిరుద్యోగుల హక్కుల కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది**

**152 పేపర్లు లీక్ అయితే ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు..?**

**సూర్యాపేట విద్యార్థుల గొంతు ఢిల్లీ వరకు వినిపించాలి**

**ప్రతి విద్యార్థి ఛత్రోస్ గూంజ్ లో నమోదై మీ ప్రతి ధ్వని వినిపించాలి**



సూర్యాపేట జూలై 22:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులో సృజన స్కూల్ గ్రౌండ్స్ లో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగిరెడ్డి మమత సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఛాత్రోన్ కీ గూంజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలీ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి చదివించిన తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు కష్టపడి చదివిన విద్యార్థుల ఆశలు పేపర్ వికేజి రూపంలో అడియాశలు అయ్యాయని వారి కోసమే కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఢిల్లీలో పోరాడుతున్నారని అన్నారు. 40 లక్షలకు 30 లక్షలకు పేపర్ ను అమ్ముకొని నిజాయితీగల విద్యార్థులకు అన్యాయం చేశారని అన్నారు. ఈ లీకేజీ తో దాదాపు 25మంది విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలి నాలి చేసి తల్లిదండ్రులు చదివిస్తే వారి కష్టాన్ని చూసి పిల్లలు బాగా చదివితే పేపర్ లీకేజీలతో నేడు ఆ కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ పుస్తకాలే చదవాలని మిషన్లుగా విద్యార్థులను తయారు చేసి తీరా చదివిన తర్వాత ఎవడో కార్పొరేట్ వాడు పేపర్ లీకేజీ చేసి అమ్ముకొని మీ భవిష్యత్తును అంధకారం చేస్తున్నారని అన్నారు. 12 సంవత్సరాలలో 152 పేపర్ల లీకేజీలు చేయగా వేలాది మంది విద్యార్థులు నష్టపోయారని అన్నారు. 152 పేపర్ లీకేజీ అయితే ఏ ఒక్కరికైనా శిక్ష పడిందా అని కోట్ల మంది విద్యార్థులు భవిష్యత్తు అంధకారంలో ఉందని అందుకు కారకులను శిక్షిస్తున్నారా అని రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఈ విషయంపై ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తే లాటి చార్జీలతో, ఇష్టారాజ్యంగా దాడులు చేసి హోం శాఖ మంత్రి అమిత్ షా అణిచివేయడం తగదన్నారు. విద్యార్థుల పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిగా, ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీనీ పార్లమెంటులో మాట్లాడనీయకుంటే విద్యార్థుల భవిష్యత్తు కోసం జంతర్ మంతర్ వద్ద ఆందోళనలో పాల్గొన్నారనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున మా నాయకుడు రాహుల్ గాంధీ మేమంతా, ఎంతో మంది విద్యార్థులు భారతదేశ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీకి మనమంతా మద్దతుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అప్పుడే ముందు ముందు ఇలాంటి పేపర్ లీకేజీలను అరికట్టవచ్చని పిలుపునిచ్చారు. నేడు విద్యా వ్యవస్థను ఆర్ ఎస్ ఎస్ కు అమ్మి ఐసీయూలో పెట్టారని ఆరోపించారు. ఎంతోమంది విద్యార్థులు నేడు రోడ్లపైకి వచ్చి పేపర్ లీకేజీకి కారకులైన మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి ఈ పోరాటానికి మద్దతుగా ఛత్రోస్ గూంజ్ విద్యార్థుల ప్రతి ధ్వని లో నమోదై ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట నుంచి మన గొంతు ఢిల్లీ వరకు వినిపించాలని ప్రతి విద్యార్థి ఛాత్రోన్ కీ గూంజ్ నమోదు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత,మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, సూర్యాపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ చెప్పినట్లు ప్రధాని మోడీ దేశంలోని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి

**-బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కౌంటర్**

సంగారెడ్డి బ్యూరో, జులై :22( విజన్ ఆంధ్ర)పేపర్ లీకేజీ ఘటనపై రాహుల్ గాంధీ ప్రధాని మోడీ ఇంటి ముందు ధర్నా చేస్తే తప్పేంటి నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని రాజీనామా చేయాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బుధవారం నాడు రాహుల్ గాంధీ అరెస్టు కు నిరసనగా సంగారెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు డిల్లీ లో ప్రధాని నివాసం ముందు ధర్నా చేసి దేశ ప్రజల మనోభావాలను కించ పరచారని, అందుకు ప్రతిగా గాంధీ భవన్ ను ముట్టడిస్తామన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు వ్యాఖ్యలపై టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థుల పై విచక్షణా రహితంగా దాడి చేసి తప్పు చేసిన బీజేపీ తిరిగి తమ గాంధీ భవన్ ను ముట్టడి స్తామనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీ నేతలు గాంధీ భవన్ ను ముట్టడిస్తే తాము బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. బీజేపీ నేతలతో పాటు కేంద్ర మంత్రులను సైతం ఘెరావ్ చేస్తామన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ తో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయాలని డిమాండ్ చేసినందుకు విద్యార్థులను ఘోరంగా చితకబాదడం దారుణమన్నారు. ఈ ఘటన కు నిరసనగా పిఎం ఇంటి ఎదుట రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు ధర్నా చేశారని అన్నారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు దేశం లోని విద్యార్థులకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

## పలిమెల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్



భూపాలపల్లి జిల్లా : 22 జూలై (విజన్ ఆంధ్ర)జిల్లాలో పోలీసు సేవలను మరింత మెరుగుపర్చే దిశగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్, బుధవారం పలిమెల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించి, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా పనిచేయాలని సిబ్బందికి ఆదేశించారు.

# హనుమకొండకు రూ.56 కోట్ల అభివృద్ధి వరాలు

**విద్యుత్ రంగంలో మౌలిక వసతుల విస్తరణకు శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**సబ్‌స్టేషన్లు, నూతన కార్యాలయ భవనాలు, కార్పొరేట్ మౌలిక వసతుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు**




హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 22 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా హనుమకొండలో రూ.56 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు విద్యుత్ అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి హనుమకొండ నక్కలగుట్టలోని టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి కాలనీ, ఆర్ అండ్ బీ క్వార్టర్స్, విద్యుత్ నగర్, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు, హనుమకొండ నూతన సర్కిల్ కార్యాలయ భవనానికి, అలాగే టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఐదో అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని, టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో అత్యాధునిక సమావేశ మందిరాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా హనుమకొండ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సామర్థ్యం గణనీయంగా పెరగడంతో పాటు, వోల్టేజ్ సమస్యలు తగ్గి, విద్యుత్ అంతరాయాలు నివారించబడతాయి. వేగంగా విస్తరిస్తున్న నగర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణను విద్యుత్ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిపే దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని, విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను అత్యాధునికంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడం, పరిశ్రమలు, వాణిజ్య రంగం, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల విస్తరణ, సబ్‌స్టేషన్ల నిర్మాణం, వినియోగదారులకు మెరుగైన సేవలు, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడంతో పాటు విద్యుత్ రంగాన్ని మరింత ఆధునికీకరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న, జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) నిఖిల, టీజీఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

**డిఐజి ఎల్ఎస్ చౌహాన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 22 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి డిఐజి ఎల్ఎస్ చౌహాన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఘన స్వాగతం పలికారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గ పర్యటన సందర్భంగా దుద్యాల, హకీంపేట్ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించి, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించేందుకు విచ్చేసిన సందర్భంగా డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్ వికారాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ స్నేహా మెహ్రా ముఖ్యమంత్రికి మొక్కను అందజేసి స్వాగతం పలికారు

## తెలంగాణ బొగ్గు బెల్ట్‌లో సీబీఎం నిల్వల అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హన్మకొండజిల్లా బ్యూరో ఛీఫ్ 22జులై (విజన్ఆంధ్ర)తెలంగాణలోని సింగరేణి బొగ్గు క్షేత్రాలు, ములుగు - భూపాలపల్లి ప్రాంతాల్లో ఉన్న కోల్ బెడ్ మీథేన్ (సీబీఎం) నిల్వల అన్వేషణ, అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో కోరారు. బుధవారం రూల్ - 377 కింద ప్రత్యేక అంశాన్ని ప్రస్తావిస్తూ ఈ మేరకువిజ్ఞప్తిచేశారు. తెలంగాణ బొగ్గు బెల్ట్‌లో గణనీయమైన స్థాయిలో సీబీఎం నిల్వలు ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయని ఎంపీ తెలిపారు. సీబీఎం పరిశుభ్రమైన ఇంధన వనరుగా దేశ ఇంధన భద్రతకు తోడ్పడటంతో పాటు విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక అవసరాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భూగర్భ బొగ్గు గనుల్లో మీథేన్ వాయువు నిల్వలను తగ్గించడం ద్వారా గనుల భద్రత మెరుగుపడుతుందని, ప్రమాదాల అవకాశాలు కూడా తగ్గుతాయని చెప్పారు. సీబీఎం వనరుల శాస్త్రీయ అన్వేషణ, వాణిజ్యపరమైన వినియోగం ద్వారా తెలంగాణలోని బొగ్గు గని ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి ఊతం లభిస్తుందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. అయితే గణనీయమైన నిల్వలు ఉన్నప్పటికీ, వాటి అన్వేషణ, అభివృద్ధి ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ బొగ్గు బెల్ట్‌లో సీబీఎం నిల్వలపై సమగ్ర శాస్త్రీయ అధ్యయనం చేపట్టాలని, అన్వేషణ ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే తగిన విధానపరమైన మద్దతు, పెట్టుబడులతో సీబీఎం బ్లాకుల కేటాయింపు, అభివృద్ధికి ప్రోత్సాహం కల్పించాలని సూచించారు. సీబీఎం వెలికితీత, వినియోగానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, ప్రాంతీయ అభివృద్ధి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## బాసర ఆలయంలో వరుణయాగం

**వర్షాలు కురవాలని యాగ నిర్వహణ**

బాసర,జూలై22: చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో బుధవారం వరుణయాగం నిర్వహించారు. ఎల్‌నినో ప్రృభావంతో వర్షాలు కురియక పోవడంతో వరుణ యాగం చేపట్టారు. ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి ఆధ్వర్యంలో వరుణయాగాన్ని మంగళ వాయిద్యాలతో బాలలయం నుండి వైదికశాల ప్రవేశం అనంతరం గురు ప్రార్థన, వరుణయాగ సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవాచణం, నాంది ముఖం, నవగ్రహ మండప వరుణ కళశస్థాపన, అగ్ని ప్రతిష్ట, వరుణ జపములు స్థాపిత దేవతా పూజ హోమములు, నిర్వహించారు. ఆలయ ఈఓ అంజని దేవి మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పాడి పంటలు పండి రాష్ట్ర,దేశ ప్రజలు అందరూ ఆనందంగా ఉండాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఈవో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈవో గంగ శ్రీనివాస్, సూపరింటెండెంట్ లు శివరాజ్, సంజీవ రావు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## జోడేఘాట్‌లో డీటీడీఓ జాదవ్ అంబాజీ పర్యటన ఆదివాసీ పోరుబిడ్డ కుమారం భీమ్‌కు నివాళులు, ఆశ్రమ పాఠశాల తనిఖీ



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 22.(విజన్ ఆంధ్ర) కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం, జోడేఘాట్: కోమరం భీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (డీటీడీఓ) జాదవ్ అంబాజీ బుధవారం కేరమేరి మండలంలోని చారిత్రాత్మక జోడేఘాట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అమరవీరుడు కొమరం భీమ్ స్మారక స్థూపం వద్ద పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కొమరం భీమ్ చేసిన త్యాగాలు, ఆదివాసీల హక్కుల కోసం సాగించిన పోరాటం నేటి తరాలకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. అనంతరం జోడేఘాట్ గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు డీటీడీఓ జాదవ్ అంబాజీ ని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధికి ఆయన కృషి చేయాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. తదుపరి జోడేఘాట్ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించిన డీటీడీఓ విద్యార్థుల హాజరు, తరగతి గదులు, వసతి గృహాము, భోజనశాల, వంటశాల, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, ఆరోగ్యం, భోజన నాణ్యత, వసతి సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడంతో పాటు విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమం లో ఏటీడీఓ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్యూరేటర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టు, విద్యార్థులపై లాఠీచార్జీని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

### నీట్ పేపర్ లీక్‌పై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క....

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 22.(విజన్ ఆంధ్ర) నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, జంతర్ మంతర్ వద్ద నీట్ అంశంపై నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని శాంతియుత నిరసన చేపట్టారు. అనంతరం గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రాస్తారోకో చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నీట్ ప్రశ్నపత్రాలను కోట్ల రూపాయలకు విక్రయించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ప్రజలు, విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రాల లీక్‌కు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని కోరారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం



శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే వారిపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను అణచివేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఢిల్లీ పోలీసులు రాహుల్ గాంధీని కొడితే ఆయన ముక్కులో నుంచి రక్తం కారింది. ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని సుగుణక్క అన్నారు. ఈ దేశం కోసం రక్తం చిందించడంలో రాహుల్ గాంధీ మొదటివారు కాదు.. చివరివారూ కాదు. ఆనాడు మహాత్మాగాంధీ తెల్లదొరలతో కొట్లాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. గాంధీజీని పొట్టన పెట్టుకున్న గాడ్సే వారసులు మీరు..అంటూ భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, ఆసిఫాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా,మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్,ఆసిఫాబాద్ మునిసిపాలిటీ కౌన్సిలర్లు, డిసిసి ఉపాధ్యక్షులు ఉబెద్ బిన్ యహియా (తారీక్) డీసీసీ కార్యవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలోని రైస్ మిల్లర్లు సిఎంఆర్ వద్ద బకాయిలు ప్రభుత్వానికి చెల్లించాలి అదనపు కలెక్టర్ మధుమోహన్



గద్వాల జూలై 22 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ బుధవారం తన ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలోని రైస్ మిల్లర్లు 2022-23 రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన వడ్లకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందని అన్నారు. మూడేళ్ల కిందట 36,814.800 మెట్రిక్ టన్నుల వడ్లను రైతుల నుంచి సేకరించి జిల్లాకు చెందిన 33 మంది మిల్లర్లకు అప్పగించడం జరిగిందన్నారు. ఇందులో ఒక మిల్లర్ మాత్రమే పూర్తిగా ధాన్యానికి సంబంధించిన పూర్తి డబ్బులు చెల్లించారని, మిగతావారు పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. ఆ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యం చాలా వరకు నాణ్యత బాగోలేదనే విమర్శలు రావడంతో ప్రభుత్వం కొంతకాలానికి వేలంపాట ద్వారా అమ్మేందుకు నిర్ణయించిందన్నారు. వేలంపాటలో హక్కులు దక్కించుకున్న వ్యక్తి కొంత ధాన్యం మాత్రమే తీసుకోవడంతో మిగిలిన ధాన్యముకు సంబంధించిన బకాయిలను మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశాలు ఇవ్వగా చాలామంది మిల్లర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. ప్రభుత్వం క్వింటాల్ కు రూ.2236 చొప్పున వడ్ల డబ్బులు చెల్లించాలని ఆదేశించగా, మిల్లర్లు రూ.1830 మాత్రమే చెల్లిస్తామనడం సరికాదన్నారు. మిల్లర్ల వద్ద ఉన్న ధాన్యానికి సంబంధించిన బకాయిలను చెల్లించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, ఎన్ ఫోర్స్ మెంట్ డిటి ప్రశాంత్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రామలింగేశ్వర కామ్లే, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యే పీఎం శ్రీ లక్ష్యం

### బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి

గద్వాల జూలై 22 (విజన్ ఆంధ్ర బ్యూరో)గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియం దగ్గర ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ కింద ఎంపికైన పాఠశాలను బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి సందర్శించారుఈ సందర్భంగా డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూపీఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ )పథకం ప్రభుత్వ పాఠశాలలకు వరం లాంటిదని డికె. స్నిగ్ధరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టింద తెలిపారు .2022లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాలతో పథకాన్ని రూపొందించారు అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు గ్రంథాలయాలు ,ప్రయోగశాలలు ఏర్పాటు అధునాతన మరుగుదొడ్ల నిర్మాణం స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, డిజిటల్ బోధన సౌకర్యాలు ఆధునిక సైన్స్, గణితం,కంప్యూటర్ ల్యాబ్‌లు,గ్రంథాలయం (లైబ్రరీ) అభివృద్ధి పరిశుభ్రమైన తాగునీరు,నైపుణ్యాభివృద్ధి వెల్‌నెస్ కార్యక్రమాలు ఉంటాయని



అన్నారు. ప్రతి ఒక్కరు చదువుకుంటేనే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడురామాంజనేయులు ,కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ,మహిళ మోర్చా అధ్యక్షుడు సమత గౌడ్,కౌన్సిలర్ శాలన్న,బిజెపి సీనియర్ నాయకుడు నర్సన్ దొడ్డి కృష్ణ రెడ్డి ,రిటైర్డ్ ఉపాధ్యాయులు పరమేశ్వర రెడ్డి ,వీర వసంత రాయడు, రామన్ గౌడ్, వెంకటేష్, రాజాచారి తదితరులు పాల్గోన్నారు.

## బైక్ టాక్సీలకు ఏకీకృత నియంత్రణ అవసరం : కట్స్ నివేదిక




హైదరాబాద్, జూలై 22 (విజన్ ఆంధ్ర) : బైక్ టాక్సీలకు దేశ వ్యాప్తంగా ఏకీకృత, సాక్ష్యాధారిత నియంత్రణ చట్రం అవసరమని కట్స్ ఇంటర్నేషనల్ నివేదికలో వెల్లడైందని కట్స్ సంస్థ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఆర్థిక వ్యవహారాల అధికార ప్రతినిధి గోపాల్ కృష్ణ అగర్వాల్ నివేదికను ఆవిష్కరించగా, జాతీయ రహదారి భద్రతా బోర్డు ఛైర్మన్ నితిన్ ఆర్.గోకర్ణ్ ప్రసంగించారని తెలిపారు. రవాణాయేతర బైక్‌లకు షరతులతో అనుమతి, ప్లాట్‌ఫామ్ ఆధారిత జవాబుదారీతనం, ఏకీకృత భద్రతా ప్రమాణాలు, బీమా, హెల్మెట్, పారదర్శక ఛార్జీలు, ప్రోత్సాహకాలతో ఈవీ మార్పును సిఫార్సు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమోల్ కులకర్ణి, ఛవి బన్స్ వాల్, పరోమా భట్, ప్రవేశ్ బియాని, శాంతను శర్మ, నిఖిల్ రాఠీ, అనిల్ శశి, వీరేంద్ర ఎస్. రాథోర్, శిక్షా శ్రీవాస్తవ, శ్రేయా యాదవ్, సౌరవ్ ధర్ పాల్గొన్నట్లు చెప్పారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణలో సమన్వయంతో పనిచేయాలి

### –హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 22 (విజన్ ఆంధ్ర) సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సామాజిక ఆరోగ్య కేంద్రం పరకాల మరియు మున్సిపల్ ,పంచాయత్ రెవెన్యూ విభాగాలతో సమన్వయంతో పని చేయాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. ఈరోజు ఆయన పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రం లో కో ఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ డాక్టర్ వంశీకృష్ణ గారితో కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫీవర్ వార్డును సందర్శించారు. గ్రామాల్లో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించినప్పుడు అవసరమైన వారిని తమ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయాలని, ఇంకా మెరుగైన సేవలు అవసరమనిపిస్తే వైద్యాధికారి సామాజిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయాలని సూచించారు. అలాగే నిర్మాణ దశలో ఉన్న పరకాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని పరిశీలించడం అయినది. అనంతరం పీపీపీ యూనిట్ పరకాలలో జరుగుతున్న ఇంటెన్సీ ఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మరియు వ్యాక్సిన్ స్టోరేజ్ చేస్తున్న తీరును మరియు అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ లను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ ను డాక్టర్ వంశీకృష్ణ డి సి హె ఎస్ గారితో కలిసి ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. డాక్టర్ నరేష్ కుమార్ మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఆర్టిసన్ల ఉద్యమాన్ని ఆపలేరు

### విద్యుత్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్



రాజోలి జులై 22 (విజన్ ఆంధ్ర)తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని టీజీ ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం మింట్ కాంపౌండ్ నందు మహా ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిసన్ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి రావాలన్న పిలుపునిచ్చారు. జేసీసీ పిలుపుమేరకు బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో జిల్లా ఆర్టిసన్ జేసీసీ నాయకులను ,కార్మికులను మహా ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అందులో భాగంగా ఆర్టిసన్ జేసీసీ జిల్లా చైర్మన్ శివప్రసాద్ ను ముందుగా మంగళవారం అర్ధరాత్రి జోగులాంబ గద్వాల జిల్లారాజోలి మండల కేంద్రంలోని ఇంటికి వెళ్లి అరెస్టు చేసి శాంతినగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిసన్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతుంటే పోలీసులు ఆర్టిసన్ కార్మికులను అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తూ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక మునుపు చేపట్టిన పాదయాత్రలో ఆర్టిజన్ కార్మికులకు తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఇచ్చిన హామీలను విద్యుత్ సంస్థలు, యాజమాన్యం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముద్దు నిద్రను వీడి ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.

## 26వ వార్డు ప్రజల ఆరోగ్య విషయంలో ఎప్పటికీ ముందుంటాము.

### మాలోతు శ్రీదేవి బాలునాయక్, 26వ వార్డు కౌన్సిలర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 22(విజన్ ఆంధ్ర):ప్రస్తుతం వానాకాలంలో సీజనల్ వ్యాధులు సంభవిస్తాయి కనుక ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మానుకోట మున్సిపాలిటీలో స్థానిక 26వ వార్డు నందు, 26వ వార్డు కౌన్సిలర్ మాలోతూ శ్రీదేవి బాలునాయక్ చోరువతో, మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చే, డాక్టర్ బాలునాయక్ ఆధ్వర్యంలో, 26వ వార్డు నందు ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున రెడ్డి డాక్టర్ శ్రీనివాస్ పాల్గొని, హెల్త్ క్యాంప్ కు వచ్చిన ప్రతి ఒక్కరిని వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, అలాగే రోగులకు కావాల్సిన మెడిసిన్ ను ఉచితంగా అందివ్వడం జరిగింది.. ఈ మెగా హెల్త్ క్యాంపులో సుమారుగా 180 మంది ప్రజలు పాల్గొనరు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరిగింది. వివిధ కాలనీ నుండి వచ్చిన మహిళలు వృద్ధులు చాలా ఓపికగా కూర్చొని, వాళ్ల సమస్యలను డాక్టర్లకు చెప్పి, డాక్టర్ ఇచ్చిన మెడిసిన్ తీసుకొని ఆనందంగా ఇంటికి వెళ్లడం జరిగింది.. అలాగే 26 వార్డు కౌన్సిలర్ మాలోతు శ్రీదేవి బాలునాయక్ మాట్లాడుతూ మేము 26వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన నాటినుండి మెగా ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహించడం ఇది రెండవసారి ఇంతకుముందు అజర హాస్పిటల్ వరంగల్ వారిచే ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. అప్పుడు సుమారుగా 150 మంది పాల్గొన్నారు..ఇప్పుడు మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చే ఈ కార్యక్రమన్ని నిర్వహించాము.. అలాగే అతి త్వరలో ఉచిత కంటి పరీక్ష మరియు దానికి సంబంధించిన ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు.26 వార్డు ప్రజలు ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటూ, ఆనందంగా జీవించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి చాలా గొప్పగా నిర్వహించడానికి సహకరించిన రవీందర్ కి ప్రత్యేకమైన ధన్యవాదములు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ & 26 వార్డు కౌన్సిలర్ మాలోతు శ్రీదేవి మాలోతు బాలు నాయక్ అజ్మీర శ్రీకాంత్ చుక్కా శ్యాం ప్రసాద్ , మార్గం శైలజ చిలుక సత్యం , రవీందర్ దండం వెంకన్న తేలూరి రమేష్ గారు, సూర్నేని రాము , అనిల్ సునీల్ రాజ్ కుమార్ చిలుక రాము మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీలు

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర)భూ భారతి, మీ సేవ దరఖాస్తులను ఎన్టీఆర్ కాలయాపన లేకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె భూత్పూర్ మండల కేంద్రంలో పర్యటించి, తహశీల్దార్ కార్యాలయంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్‌సి) ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో సమీక్షముందుగా మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్.. భూభారతి మరియు మీ సేవల ద్వారా వచ్చిన పెండింగ్ దరఖాస్తులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి విచారణ అవసరమైన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అలాగే, మండలంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బిఎల్వోలు క్షేత్రస్థాయిలో విధిగా పర్యటించి ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించాలని సూచించారు. వారం రోజుల్లోగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసి, వంద శాతం డిజిటైజేషన్ లక్ష్యాన్ని



సాధించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిషన్ తదితరులు పాల్గొన్నారు. భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలనఅనంతరం భూత్పూర్ పిహెచ్‌సిని సందర్శించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా.. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, ఆసుపత్రి పనితీరుపై ఆరా తీశారు. ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు: ఎస్ హెచ్ జి (హెచ్+) సభ్యుల వైద్య పరీక్షల ఫాలోఅప్ కోసం రిజిస్టర్‌లో ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ల్యాబ్ రికార్డుల తనిఖీ: ప్రయోగశాలలో ప్రతిరోజూ టెస్ట్ రిపోర్టులు సక్రమంగా సిద్ధం చేస్తున్నారా లేదా అని రికార్డులను పరిశీలించారు. అసాధారణ ఫలితాలు వచ్చిన రోగులను వెంటనే సంప్రదించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓపీ వివరాలు: ఆసుపత్రి రోజువారీ ఓపీ వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ హెచ్ జి సభ్యుల ఓపీ రోజుకు సుమారు 40 నుంచి 50 వరకు, సాధారణ ఓపీ 80 నుంచి 100 వరకు ఉంటుందని అధికారులు వివరించారు. టీకా కార్యక్రమాలు: ఆసుపత్రిలో ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ (×వీ×)తో పాటు ప్రతీ బుధవారం, శనివారాల్లో రొటీన్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నట్లు వైద్యాధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అబ్దుల్ రబ్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ చెప్పినట్లు ప్రధాని మోడీ దేశంలోని విద్యార్థులకు క్షమాపణ చెప్పలి

### –బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కౌంటర్

సంగారెడ్డి బ్యూరో, జులై :22( విజన్ ఆంధ్ర)పేపర్ లీకేజీ ఘటనపై రాహుల్ గాంధీ ప్రధాని మోడీ ఇంటి ముందు ధర్నా చేస్తే తప్పేంటి నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని రాజీనామా చేయాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బుధవారం నాడు రాహుల్ గాంధీ అరెస్టు కు నిరసనగా సంగారెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు డిల్లీ లో ప్రధాని నివాసం ముందు ధర్నా చేసి దేశ ప్రజల మనోభావాలను కించ పరచారని, అందుకు ప్రతిగా గాంధీ భవన్ ను ముట్టడిస్తామన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు వ్యాఖ్యలపై టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థుల పై విచక్షణా రహితంగా దాడి చేసి తప్పు చేసిన బీజేపీ తిరిగి తమ గాంధీ భవన్ ను ముట్టడిస్తామనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీ నేతలు గాంధీ భవన్ ను ముట్టడిస్తే తాము బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. బీజేపీ నేతలతో పాటు కేంద్ర మంత్రులను సైతం ఘెరావ్ చేస్తామన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ తో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయాలని డిమాండ్ చేసినందుకు విద్యార్థులను ఘోరంగా చితకబాదడం దారుణమన్నారు. ఈ ఘటన కు నిరసనగా పిఎం ఇంటి ఎదుట రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు ధర్నా చేశారని అన్నారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు దేశం లోని విద్యార్థులకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

# ఒక్కరు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలి

## మునిసిపల్ కమీషనర్ పి. చంద్ర శేఖర్ రావు



అయిజ జూలై 22 (విజన్ ఆంధ్ర )జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం పరిధిలోని గద్వాల రోడ్ నందు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంను మునిసిపల్ కమీషనర్ పి చంద్ర శేఖర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, భూతాపం తగ్గి వర్షాలు విరివిగా కురవాలంటే మొక్కలు నాటే అవశ్యకత ఎంతో ఉందని, ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని, దీన్ని ప్రతీ ఒక్కరూ తమ తమ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎల్నినో ప్రభావం వలన వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడడం మనం గమనిస్తూనే ఉన్నామని, అందువలన మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ జి. సులోచనమ్మ, మద్దిలేటి, బిఆర్ఎస్. నాయకులు వెంకన్న గౌడ్, ఉప్పరి శ్రీను, మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ సి లక్ష్మన్న, ఆఫీస్ స్టాఫ్,వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు,అర్ పి. లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై రాజీ లేదు

## హైవేలపై అక్రమ పార్కింగ్, ఆక్రమణల తొలగింపునకు డెడ్ లైన్

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జూలై 22:(విజన్ ఆంధ్ర)రోడ్డు ప్రమాదంలో పోయే ప్రతి ప్రాణం అత్యంత విలువైందని, ఇకపై రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే సంబంధిత అధికారులపై వ్యక్తిగత శిక్షలు, భారీ జరిమానాలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ హెచ్చరించారు. రాజస్థాన్, రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన భారీ ప్రమాదాలను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించిన నేపథ్యంలో.. జిల్లా స్థాయిలో రవాణా, రెవెన్యూ, విద్య, వైద్యం, పోలీస్, ఆర్ అండ్ బి, పంచాయతీ, నేషనల్ హైవే అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి రోడ్లపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లను వెంటనే గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే 45 రోజుల్లోగా ప్రమాదకర ప్రాంతాల పూర్తి జాబితాను సిద్ధం చేయాలని, 4 నెలల్లోగా ఆయా ప్రాంతాల్లో హై-ఇంటెన్సిటీ ఎల్ఈడి లైట్లు, స్పీడ్ కెమెరాలు,




రెట్రో-రిఫ్లెక్టివ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. హైవేలపై అక్రమ పార్కింగ్ చేస్తే చలానానేజాతీయ రహదారుల మెయిన్ రోడ్డు, పక్కన ఉన్న షోల్డర్స్‌పై భారీ వాహనాలను పార్క్ చేయడంపై పూర్తి నిషేధం అని తెలిపారు. వాహనాలను కేవలం నిర్దేశిత లే-బై ప్రాంతాల్లో లేదా పెట్రోల్ బంకుల వద్ద మాత్రమే ఆపాలని సూచించారు. ప్రతి 75 కిలోమీటర్లకు ఒక లే-బై సదుపాయం ఉండేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు మీరితే ఈ-చలానా, జీపీఎస్ ఆధారిత ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలతో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణల తొలగింపునకు గడువు

హైవేల పక్కన నిబంధనలకు విరుద్ధంగా వెలసిన దాబాలు, హోటళ్లు, వాణిజ్య నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. కొత్తగా ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని, పాత అనుమతులను 30 రోజుల్లోగా సమీక్షించి, అక్రమంగా ఉంటే రద్దు చేయాలని తెలిపారు. డ్రోన్ సర్వేల ద్వారా ఆక్రమణలను తొలగించాలన్నారు.

రూ. 1.5 లక్షల వరకు ఉచితం

ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి 75 కిలోమీటర్లకు ఒక బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని,ట్రామా కేర్ సెంటర్లను మ్యాపింగ్ చేసి, బాధితులకు రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించే పథకాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ప్రతి 15 రోజులకోసారి రివ్యూరోడ్డు భద్రతపై కేవలం మాటలు కాకుండా చేతల్లో చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి 15 రోజులకోసారి ఫాలో-అప్ మీటింగ్ ఉంటుందని, ఆర్టికల్ 21 ప్రకారం పౌరుల జీవించే హక్కును కాపాడటమే అధికారుల తొలి ప్రాధాన్యత కావాలని ఆదేశించారు. కార్యక్రమం లో డిఆర్ఓ ప్రేమ్ రాజ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, డిపిఓ యాదగిరి, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, డీఈఓ అశోక్, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## ప్రణాళిక ప్రకారం నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశం

చందుర్తి రాజన్న సిరిసిల్ల, జూలై 22: చందుర్తి మండలం మూడపల్లిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ప్రణాళిక ప్రకారం నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తూ భవనాల నిర్మాణ స్థలాలు, పనుల పురోగతి, పూర్తి చేసే గడువు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. అవసరమైతే కూలీల సంఖ్యను పెంచి, పనులను మరింత వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్అనంతరం మూడపల్లిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



మొక్కలు నాటారు. నాటుతున్న మొక్కల రకాలు, సంఖ్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా విస్తృతంగా మొక్కలు నాటి, ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రతి శాఖ తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు తమకు కేటాయించిన లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేఎస్బీ కుమారి, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ భూపతి, ఎంపీడీఓ రాధ, సర్పంచ్ మల్లీశ్వరి, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లజెండాలతో కాంగ్రెస్ పార్టీ నిరసన

సూర్యాపేట జూలై 22:(విజన్ ఆంధ్ర)ప్రశ్నాపత్రాల లీకేజీలు, నిరుద్యోగ సమస్యలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం ఎక్స్‌రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో సంకెళ్ళు, నల్లజెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష వ్యవస్థలో పారదర్శకత, జవాబు దారితనానికి శాశ్వత సంస్కరణలు తీసుకురావాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేసినందుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,



పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత,యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగిరెడ్డి మమత సందీప్ రెడ్డి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు సాయి,నరేందర్ నాయుడు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మీ

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 22.(విజన్ ఆంధ్ర)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ చెక్కులు పంపిణీ చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మీ ,ఎమ్మార్వో ,ఈ కార్యక్రమంలో కేరమేరి మండల ప్రజాప్రతినిధులు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు,మండల అధికారులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైంది



సూర్యాపేట జూలై 22:(విజన్ ఆంధ్ర)ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 26వ వార్డులో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు జాబితాలో కొనసాగేందుకు కృషి చేయాల్సిన బాధ్యత బీఎల్ఓలు, బీఎల్ఏలపై ఉందన్నారు. నిజమైన అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా చూడాలని, అవసరమైన పత్రాలతో ప్రతి ఒక్కరూ సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పాలగాని కృష్ణ, వల్దాస్ దేవేందర్, చొక్కయ్య,అరవింద్ రెడ్డి, శ్రీనివాస్, ధర్మ నాయక్, బి ఎల్ వో లు శ్రీదేవి, వీరమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

## బాపన్‌పల్లి లో వంద శాతం ఎస్ ఐ ఆర్ పూర్తి అభినందించిన సర్పంచ్ శ్రీనివాస్



నారాయణపేట జూలై 22 విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం, బాపన్ పల్లి గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ వందశాతం విజయ వంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రక్రియ విజయవంతంగా పూర్తవడానికి అహర్నిశలు కృషి చేసిన బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లు, పంచాయతీ సిబ్బందితో పాటు సహక రించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, అవ సరమైన వివరాలను సకా లంలో సేకరించి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అధికారుల సేవలను ఆయన కొనియాడారు. గ్రామ ప్రజలు చూపిన సహకారం వల్లే బాపన్‌పల్లి గ్రామం ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయగలిగిందని పేర్కొన్నారు.

# కేటీఆర్‌కు 'ఎల్ నినో'పై కనీస అవగాహన లేదు

## కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా నిలకడగా ఉన్నాయి బీఆర్ఎస్ నిర్మించిన మేడిగడ్డ మూడేళ్లకే ఎందుకు కుంగింది? హరీశ్ రావును సూటిగా ప్రశ్నించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..!

హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 22 ( విజన్ ఆంధ్ర ) : బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన "కాలం తెచ్చిన కరువు కాదుడ కాంగ్రెస్ తెచ్చిన కరువు" వ్యాఖ్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. ప్రపంచ వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావంపై కనీస అవగాహన లేకుండా కేటీఆర్ మాట్లాడటం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. అమెరికాలో చదువుకున్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే



ఎల్ నినో ప్రభావం వల్లే ప్రపంచంలోని అనేక దేశాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయని శాస్త్రవేత్తలు స్పష్టంగా చెబుతున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణకు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ప్రకృతి పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎలా బాధ్యులను చేస్తారు? ముఖ్యమంత్రి అక్కడికి వెళ్లి ఏదైనా చేశారా? కనీస శాస్త్రీయ అవగాహన లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం కేటీఆర్ స్థాయికి తగదు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సూచనలు చేస్తే ప్రభుత్వం స్వాగతిస్తుంది. కానీ ప్రజలను తప్పుదారి పట్టించే విషప్రచారానికి పాల్పడితే ప్రజలే తగిన సమాధానం చెబుతారు" అని భట్టి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అక్రమంగా కూడబెట్టిన సొమ్ముతో ఏర్పాటు చేసుకున్న కొన్ని పత్రికలు, టెలివిజన్ ఛానళ్ల ద్వారా ప్రభుత్వంపై నిరాధార ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ సందర్భంగా మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావును ఉద్దేశించి భట్టి విక్రమార్క పలు ప్రశ్నలు సంధించారు. "లక్ష కోట్ల రూపాయలతో నిర్మించామని గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కేవలం మూడేళ్లకే ఎందుకు కుంగిపోయింది? దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకత్వంపై ఉంది" అని నిలదీశారు. కాళేశ్వరం కంటే ఎగువన కాంగ్రెస్ హయాంలో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 20 టీఎంసీల సామర్థ్యంతో నేటికీ సురక్షితంగా నిలిచి లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోందని చెప్పారు. అలాగే ఆరు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) కూడా గోదావరి వరదల్ని సమర్థంగా తట్టుకుని ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉందని గుర్తు చేశారు. "అదే గోదావరి నదిడ అదే ఇసుక పునాదిడ కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తుంటే, బీఆర్ఎస్ నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ మాత్రం మూడేళ్లకే ఎందుకు కుంగిపోయిందో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి" అని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, జులై22 విజన్ ఆంధ్రమత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాల వారీగా ప్రాజెక్టుల పరిధిలో నమోదైన కేసుల వివరాలను తెలుసుకున్నారు. నెలవారి ప్లాన్ తో పాటు ఏడాది పాటు చేసే కార్యక్రమాలను రూపొందించాలని వివరించారుఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూవిద్యాసంస్థలు, దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు వస్తే వెంటనే స్పందించి తనిఖీలు కొనసాగిస్తున్నట్లు




వివరించారు. డీఈవో చైతన్య జైనీ మాట్లాడుతూ.. పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నిరోధక క్లబ్బులు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెంట్ నాగేశ్వరరావు తెలిపారుడీడబ్ల్యుఓ సరస్వతి మాట్లాడుతూ.. విద్యాసంస్థల్లో వాలంటీర్ల సహాయంతో తరచుగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



కడప, జూలై 22 (విజన్ ఆంధ్ర) జిల్లాలోనీ చెన్నూరు మండలం కొం డపేట గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెంట్రల్ స్మార్ట్ కిచెన్లో పర్సనల్ లో భాగంగా నిర్వహిస్తున్న స్మార్ట్ కిచెన్ భవనాన్ని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పరిశీలించారు అనంతరం భోజనం తయారీ తో పాటు ఫుడ్ ట్రక్కు నిర్వహణ పనితీరును పరిశీలించి కిచెన్ నిర్వహకులతో మాట్లాడి వారికి పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంబంధిత నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ పార్టీ నుండి భారీగా టిడిపిలో చేరిక

బద్వేలు, జూలై 22 (విజన్ ఆంధ్ర) బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు విద్యానగర్ కు చెందిన ప్రజలు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, అరవ శ్రీనివాసులురెడ్డి, సాంబశివారెడ్డి, చిన్నిరెడ్డి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో వైసిపి పార్టీ కి చెందిన ఎలగల సంటయ్య, బొడ్డు బోయిన రాజా, బొడ్డు బోయిన చంద్ర, ఈదల నరసింహ, బొడ్డు బోయిన గంగులయ్య, రవి, కాలువ వెంకటసుబ్బయ్య, తోడేటి వెంకటసుబ్బయ్య, పాలకొండు నరసారెడ్డి, మేకల చిన్నరెడ్డియ్య, తోక చిన్న హజరతయ్యా, బొడ్డు పోయిన పెద్ద నారాయణ, బొడ్డుపోయిన శివ, ఎలగాల నరసింహులు, బొడ్డు పోయిన మురళీకృష్ణ, రాజా, వేణు వీరితోపాటు సుమారు 75 కుటుంబాలు ప్రజలు సుమారు 500 మంది ప్రజలు వైసిపి నుండి బద్వేలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మంచూరు



సూర్యనారాయణ రెడ్డి వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి టిడిపి పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోని విద్యానగర్ లో నా సొంత మండలం అట్లూరు వాసులు ఎక్కువగా ఉండటం నాకు చాలా సంతోషంగా ఉందని మీరందరూ నాకు తోడు నీడగా అండగా నిలవాలని మీకు ఎల్లప్పుడూ నేను మీకు అండగా ఉంటానని అదేవిధంగా పార్టీకి క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ పనిచేసి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టిడిపి పార్టీని ఆదరించి గెలిపించాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, అరవ శ్రీనివాసులు రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, సాంబశివరెడ్డి, చెరుకూరి రవి, జహంగీర్ భాష, మాసుపల్లె కృష్ణారెడ్డి, రెడ్డయ్య రెడ్డి, మునిరెడ్డి, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి, బి కోడూరు మండలం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, పోరుమామిళ్ల పార్టీ మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్, కలసపాడు నాయకులు దుగ్గిరెడ్డి, బాలిరెడ్డి, కొంకుల రామకృష్ణ, కొంకుల రాంబాబు, దాదిరెడ్డి వీరారెడ్డి, నరసింహారెడ్డి, బిజీ వేముల మోహన్ రెడ్డి సుబ్బరాయుడు, మున్సి పాలిటీకి చెందిన టిడిపి నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## భాజపాను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి: ఎమ్మెల్యే పాయల్ శంకర

ఆదిలాబాద్, జులై 22 (విజన్ ఆంధ్ర):ఆదిలాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా సంఘటన బైఠక్ (సమావేశం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గౌతమ్ రావు, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు, ప్రజాప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. పార్టీ విధివిధానాలను అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలు, పనితీరు గురించి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన, కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. స్థానిక ప్రజల సమస్యలపై నిరంతరం దృష్టి సారిస్తూ, సమస్యల పరిష్కారానికి పోరాడుతూ పార్టీని మరింత బలపరచాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా, ముందస్తు ప్రణాళికలో భాగంగా చేపడుతున్న సర్ కార్యక్రమంలో ప్రతి బూత్ స్థాయి నేత, కార్యకర్త చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని చంద్రశేఖర్ సూచించారు. బూత్ స్థాయిలో నాయకులు మరింత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ బైఠక్‌లో పట్టణ కౌన్సిలర్లు, జిల్లాలోని బీజేపీ సర్పంచ్‌లు, పలువురు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూసేకరణ పనులు వేగవంతంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, జులై 22 విజన్ ఆంధ్ర జిల్లాలో చేపట్టిన కీలక సాగునీటిరైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా రెవెన్యూ, ఇరిగేషన్‌తో పాటు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రెవెన్యూ, ఇరిగేషన్, భూ సేకరణ విభాగం,నేషనల్ హైవేస్ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమీక్షలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు, గౌరవెల్లి రిజర్వాయర్ కాలువలు, కాకతీయ కాలువ, కాళేశ్వరం ప్రాజెక్టు, కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనుల పురోగతిని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మేర భూసేకరణ పూర్తయింది, ఎంత పెండింగ్‌లో ఉంది, ఎదురవుతున్న సమస్యలు ఏమిటి, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్ - జగిత్యాల ఫోర్‌లేన్ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పురోగతిపై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంత సేకరించారు., ఇంకా ఎంత మిగిలి ఉంది, పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయని వివరాలు తెలుసుకున్నారు. అలాగే కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ భూసేకరణ, రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్‌ఓబీలు) నిర్మాణానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రాజెక్టుల ప్రభావిత రైతులకు, నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తికాని ప్రాంతాల్లో వెంటనే సర్వే చేపట్టి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేసి వివాదాలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాసం (ఆర్ అండ్ ఆర్) వంటి అంశాలను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు, ఇళ్లు కోల్పోతున్న రైతులు, ప్రజలకు నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందించి, పునరావాస చర్యలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఆలస్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారుఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, భూ సేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, కరీంనగర్ ఆర్డీవో షర్మిల, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ మైనార్టీ మహిళ శక్తి పథకం కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్

గద్వాల జూలై 22 (విజన్ ఆంధ్ర బ్యూరో) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు గద్వాల నియోజకవర్గం లోని ఇందిరమ్మ మైనార్టీ మహిళ శక్తి పథకం కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ హాజరై135 మంది మైనార్టీ మహిళా లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేయడం వేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శ్రీ శక్తి పథకంలో భాగంలో నియోజకవర్గంలో నిరుపేదలైన మైనార్టీ సోదరీమణులకు మహిళలకు కుట్టు మిషన్లు అందించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఇంటిదగ్గర కుట్టు మిషన్ ను ద్వారా ఉపాధిని పొందే విధంగా కృషి చేయాలని ఆర్థికంగా మైనార్టీ మహిళలు కూడా ఎదగాలని తెలిపారు. మైనార్టీ సంక్షేమానికి, అభివృద్ధికి నా వంతు



సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలిపారు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ పాలనలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా నిరుపేదలైన ముస్లిం సోదరీమణుల కోసం కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ముస్లిం మైనార్టీ విద్యార్థులు చదువుకోవడానికి మైనార్టీ గురుకుల పాఠశాలలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. డిగ్రీ వరకు మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే కోరినట్లే గద్వాల ప్రాంతానికి త్వరలోనే వారం 15 రోజులు మరో 200 కుట్టు మిషన్లను ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని, అదేవిధంగా మరొక నెలలో రోజుల్లో మరి కొంతమందికి కుట్టు మిషన్లు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్, వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, జిల్లా సీనియర్ నాయకులు గద్దం కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్ వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు

## కేటీఆర్ ను కలిసిన హనుమకొండ, వరంగల్ మైనార్టీ నాయకులు



హన్మకొండ బ్యూరోచిఫ్ 22జూలై( విజన్ ఆంధ్ర )మాజీ మంత్రివర్యులు, భారత రాష్ట్రసమితి పార్టీకార్యానిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామా రావు గారిని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ గారితో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల మైనార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు కేటాయించిన స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి తీసుకొందని వారు కేటీఆర్ దృష్టి తీసుకెళ్లారు... వారిని ఉద్దేశిస్తూ... మైనార్టీలకు బీఆర్ఎస్ పార్టీ, వినయన్న, మేము అండగా ఉంటామని, అభివృద్ధి కి సైతం కట్టుబడి ఉన్నామని, వారి ఉద్యమానికి బాసటగా నిలుస్తామని వారి తరపున పోరాడుతామని భరోసా నిచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ సైతం ఇచ్చారు.

## బ్యాటరీ పేలి బాలుడి మృతి.. గూడెం గ్రామంలో విషాదం



చింతలమానేపల్లి. జూలై 22(విజన్ ఆంధ్ర) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి మండలం గూడెం గ్రామంలో బుధవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నికడి గణేష్ కుమారుడు లోకేష్ (15) ఇంట్లో ఆడుకుంటూ ఉండగా జరిగిన చిన్న పొరపాటు అతని ప్రాణాలను బలిగొందికుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, లోకేష్ ఇంట్లో ఆడుకుంటూ అక్కడే ఉన్న చిన్న సైజు బ్యాటరీని నోట్లో పెట్టుకుని గట్టిగా కొరికాడు. దీంతో బ్యాటరీ ఒక్కసారిగా పేలిపోయింది. పేలుడు ధాటికి బ్యాటరీ ముక్కలు ముఖం, నోరు, చేతులకు తగలడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. నోటి భాగంలో తీవ్ర గాయాలు కావడంతో అధిక రక్తస్రావం జరిగింది. వెంటనే తల్లిదండ్రులు లోకేష్‌ను సమీప ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే పరిస్థితి విషమించడంతో మార్గమధ్యలోనే అతడు మృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కుమారుడి ఆకస్మిక మృతిని జీర్ణించుకోలేక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటనతో గూడెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. గ్రామస్థులు లోకేష్ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, యువకులు బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వస్తువులను నోట్లో పెట్టుకోవడం లేదా కొరకడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని స్థానికులు సూచించారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేద్దాం

### రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా అధికారులు చూడాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, జులై 22 విజన్ ఆంధ్ర రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనిరోడ్డు ప్రమాదాల నివారణకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. దీనికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఆర్అండ్ బీ అధికారులు, ఆర్టీసీ, ఎన్ హెచ్ఏఐ పీడీ భరద్వాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రోడ్డు భద్రత కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్ మాట్లాడారు. వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలనిఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి, అక్కడ స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో వరద నిలిచే రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించి.. నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చి దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేయాలని పేర్కొన్నారు. వాహనదారులకు తెలిసేలా మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, కల్వర్టులకు పసుపు రంగు వేయించి హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలన్నారునగరంలో లైటింగ్ వ్యవస్థ మెరుగుపరచాలికరీంనగర్ నగరపాలక పరిధిలో ప్రధాన రహదారులపై లైటింగ్ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అవసరమైన చోట లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు .ప్రజలకు,వాహనదారులకు సైతం రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం నడుచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల వెంట ఆక్రమణలు, రోడ్డు ప్రమాదాల నివారించేందుకు నిఘా, పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. స్పీడ్ డిటెక్టర్లు, కెమెరాలు , సైన్ బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్లాక్ స్పాట్ వద్ద హైమాస్ట్ లైటింగ్ ఎన్ఫోర్స్మెంట్ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ ప్రక్రియ మొత్తం 60 రోజుల్లో పూర్తి కావాలని ఆదేశించారు. 15 రోజులకు ఒకసారి రవాణా శాఖ, పోలీస్ శాఖ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సమావేశమై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వారి కోసం అందిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 1033 గురించి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారుపోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడంతోనే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత నెల కంటే ఈసారి రోడ్డు ప్రమాదాలు తగ్గాయని.. హిట్ అండ్ రన్, ఈ చలాన్ కేసుల గురించి వివరించారు. వర్షాకాలంలో వాహనాల మెయింటెనెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని వాహనదారులకు సీపీ సూచించారు. ఈ సందర్భంగా బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ బొమ్మ-పద్మా నగర్ జంక్షన్, నీరు నిలిచే, ప్రమాదాలు జరిగే ప్రాంతాల గురించి చర్చించారు. పలు ప్రమాదాల కేసులు వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రాలను తనిఖీ చేసిన ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ



గద్వాల జూలై 22 (విజన్ ఆంధ్ర)గద్వాల మండలంలోని పలు మీ సేవ కేంద్రాలను జిల్లా మేనేజర్లు శివ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపౌరుల నుంచి ఎలాంటి భౌతిక పత్రాలను సేకరించి తహసిల్దార్ కార్యాలయానికి పంపరాదని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సేవ రుసుములకు మించిఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయరాదని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు మీ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చిన ఎస్ఎస్ సి ఇ మేమో, యూరియా బుకింగ్ సేవలపై గద్వాల మండలంలోని మీ సేవ కేంద్రాలలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కె. శివ టిజిటిఎస్ మరియు టిఎస్-ఆన్లైన్ జిల్లా మేనేజర్లతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీ సేవ కేంద్రాల పనితీరు, సేవల అందజేత విధానం, కొత్తగా ప్రవేశపెట్టిన సేవల అమలును పరిశీలించి, వీఎల్ఈలకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన సేవా రుసుములకు మించి ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయరాదని అన్నారు. ప్రతి దరఖాస్తును ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే స్వీకరించి, నిర్ణీత గడువులో పారదర్శకంగా సేవలు అందించాలని వీఎల్ఈలకు సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్

## సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజీలో షీ టీం భరోసా సంయుక్త అవగాహన సదస్సు



భూపాలపల్లి జిల్లా :22 జూలై ( విజన్ ఆంధ్ర)భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజీలో షీ టీం భరోసా టీం సంయుక్తంగా విద్యార్థినుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళలపై జరిగే వేధింపులు, స్ట్రీట్ హరాస్మెంట్, వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, తల్లిదండ్రులు తమ చదువు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి విద్యపై పూర్తి దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా ఎలాంటి భద్రతా సమస్యలు ఎదురైనా వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం షీ టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎవరైనా అసభ్యంగా లేదా అనుచితంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం మొబైల్ నంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్ - 100 సేవలను వినియోగించుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వివరించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలాం ఫౌండేషన్ చేయూత

### -మైక్ సెట్,పలకలు,నోట్‌బుక్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ



చారకొండ,జులై 22(విజన్ ఆంధ్ర)కలాం ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం గోకారం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మైక్ సెట్, పలకలు,నోట్‌బుక్స్‌తో పాటు ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్ట్ సర్వీస్ చైర్మన్ ఇమ్మడి బుచ్చయ్య మాట్లాడుతూ, “రేపటి భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల చేతుల్లోనే ఉంది. వారికి సరైన ప్రోత్సాహం,అవకాశాలు కల్పిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు“అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ప్రతిభకు కొదవ లేదని,ప్రతిభ కనబరిచే విద్యార్థులకు భవిష్యత్తులో మరింత సహకారం అందించేందుకు కలాం ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్,ఉపాధ్యాయులు గోపాల్,విద్యార్థులు పాల్గొని కలాం ఫౌండేషన్,లయన్స్ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

## జాతీయ ఆహార భద్రత చట్టం అమలుపై పార్లమెంట్ ప్రశ్నించిన... ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హన్మకొండ బ్యూరోచిఫ్ 22జూలై (విజన్ఆంధ్ర)తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం అమలుపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్లో ప్రశ్నించారు. జిల్లాలో ఎంత మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారో, అలాగే ఆహార ధాన్యాల కేటాయింపు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ఎంపీ డా. కడియం కావ్య వివరాలు కోరారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి శ్రీమతి నిముబెన్ జయంతీభాయ్ బంభానియా లిఖితపూర్వక వివరణ ఇచ్చారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో 4,51,376 మంది లబ్ధిదారులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద ఉచిత ఆహార ధాన్యాలు పొందుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు గుర్తించిన లబ్ధిదారుల ఆధారంగా కేంద్రం నిర్దేశించిన పరిమితుల మేరకు ఆహార ధాన్యాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కింద ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోల ఆహార ధాన్యాలు, ప్రాధాన్య కుటుంబాల (పీహెచ్‌హెచ్) కింద ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల చొప్పున ఆహార ధాన్యాలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల ఆహార భద్రత అంశాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందాలనేదే తన లక్ష్యం అన్నారు. ఆహార ధాన్యాల కేటాయింపులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, భవిష్యత్తులో లబ్ధిదారుల సంఖ్య పెరిగితే తగిన విధంగా కేటాయింపులు పెంచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

## పవనంపల్లి సర్పంచ్ భర్త పై దాడి

### దాడిని ఖండించిన ముదిరాజ్ సంఘం నాయకులు



మల్దకల్ జూలై 22 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం, పవనంపల్లి లో జరిగింది. బాధితులు ఎవరంటే గ్రామ ప్రథమ పౌరురాలు అయిన గ్రామ సర్పంచ్ కి,భూ వివాదం కు సంబంధించిన సమస్య పరిష్కారానికి వెళ్లిన సర్పంచ్ భర్త రామాం జనేయులు ని కుట్రపూరితంగా రాళ్లతో దాడి చేశారు. పేదలు గ్రామ సర్పంచ్ లుగా గెలవడం ఇష్టం లేని వర్గమే ఇదంతా చేశారని గ్రామ ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు..ఒక గ్రామ సర్పంచ్ భర్తను కొంత మంది వ్యక్తులు విచక్షణ రహితంగా దాడి చేయడం సిగ్గుచేటని, గ్రామానికి పెద్దగా ఎన్నుకున్న సర్పంచ్ భర్తకే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతుంటే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటో అర్థం అవ్వడం లేదు.ఇంత కుట్రపురిమైన దాడులు చేస్తున్నా వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పవనంపల్లి గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.జిల్లా అధికారులు ఈ దాడికి సంబంధించిన విషయాల మీద దర్యాప్తు చేపించి, దాడి చేసిన వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరుతున్నారు..

## తెలంగాణ జాతీయ మద్దూర్ యూనియన్ ఎన్నికల శంఖారావం పూరించిన మెదక్ రీజియన్

### -టి.జె.యం.యు వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హనుమంత్ ముదిరాజ్ -రీజియన్ గౌరవ అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ సారధ్యంలో సర్వసభ్య సమావేశం

సంగారెడ్డి బ్యూరో, జులై :22(విజన్ ఆంధ్ర)సంగారెడ్డి ఆర్టీసీ టీజేఎంయూను ఘన విజయం సాధింపజేయడమే తన ప్రధాన ధ్యేయమని టీజేఎంయూ గౌరవ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ అన్నారు. మంగళవారం నాడు సంగారెడ్డి ఉమ్మడి జిల్లా రీజియన్ -టి.జె.యం.యు సర్వసభ్య సమావేశం సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల మేరకు యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంగారెడ్డిలో టీజేఎంయూను విజయపథంలో నడిపిస్తానని తోపాజి అనంత కిషన్ స్పష్టం చేశారు. మెదక్ ప్రాంతం నుంచి ప్రారంభమైన ఎన్నో ఉ ద్యమాలు విజయవంతమయ్యాయని, తెలంగాణ ఉద్యమం కూడా ఇదే ప్రాంతం నుంచి బలపడిందని గుర్తు చేశారు. అదే స్పూర్తితో మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో జరిగే రాబోయే ఆర్టీసీ ఉద్యోగుల ఎన్నికల్లో టీజేఎంయూ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఆర్.టి.సి.ని ప్రభుత్వంలో విలినయం చేయడమే మొదటి లక్ష్యం.







ఆర్.టి.సి. కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులు చూడాలి అన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి డిపో గౌరవాధ్యక్షులు తోపాజి అనతకిషన్ కు ఘణంగా సత్కరించడం రించారు.తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి హనుమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ గత 55 రోజుల సమ్మెలో కార్మికులను నట్టేటముంచి ఆర్టీసీకి రాజీనామా చేసి మళ్లీ ఇప్పుడు ఎలక్షన్స్ అనగానే చందాలకోసమే తప్ప కార్మిక సంక్షేమం కొరకు వచ్చింది కాదని అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల ఆకాంక్ష అయిన ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అయినప్పటికీ ఈదురు వెంకన్న ఇ యు లేబర్ కమిషనర్ దగ్గర ఎలక్షన్స్ కావాలని రాసివ్వడం మూలాన విలీనం ముందుకెల్లి ఎలక్షన్స్ పెట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ స్థాపనే ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కొరకని మరోసారి తెలియజేయడం జరిగింది అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డీవీకే రావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డెమాన్ స్వాములయ్య, చీఫ్ వెస్ ప్రెసిడెంట్ శీనయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు గోలి రవిందర్ , రాష్ట్ర కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీవన్ కొండాపురం , రాష్ట్ర సలహాదారులు రాంచంద్రయ్య , సిటీ రీజినల్ కార్యదర్శి బుల్లెట్ పాండు , మెదక్ రీజియన్ కార్యదర్శి అంజయ్య గౌడ్, సంగారెడ్డి డిపో అధ్యక్షులు మహిందర్, డిపో కార్యదర్శి విక్రమ్, సలహదారులు విఠల్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుకర్, సయ్యోద్దిన్, పబ్లిసిటి సెక్రటరి యం.డి. అశోక్, గ్యారెజ్ సెక్రటరి శ్రావన్, ప్రభాకర్, మోహిన్, ప్రవీణ్ కుమార్, ఐ.ఎస్. రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, అంజలి, కార్యదర్శి విజయ, స్వరూప, గ్యారేజ్ సెక్రెటరీ కాళిదాస్ ప్రభు, రవిలతో పాటు వివిధ డిపోలలోని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నాయకులతో పాటు అత్యధికంగా మహిళా పాల్గొన్నారు.

## తెలంగాణ జాతీయ మద్దూర్ యూనియన్ ఎన్నికల శంఖారావం పూరించిన మెదక్ రీజియన్

### -టి.జె.యం.యు వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హనుమంత్ ముదిరాజ్ -రీజియన్ గౌరవ అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ సారధ్యంలో సర్వసభ్య సమావేశం

సంగారెడ్డి బ్యూరో, జులై :22(విజన్ ఆంధ్ర)సంగారెడ్డి ఆర్టీసీ టీజేఎంయూను ఘన విజయం సాధింపజేయడమే తన ప్రధాన ధ్యేయమని టీజేఎంయూ గౌరవ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ అన్నారు. మంగళవారం నాడు సంగారెడ్డి ఉమ్మడి జిల్లా రీజియన్ -టి.జె.యం.యు సర్వసభ్య సమావేశం సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల మేరకు యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంగారెడ్డిలో టీజేఎంయూను విజయపథంలో నడిపిస్తానని తోపాజి అనంత కిషన్ స్పష్టం చేశారు. మెదక్ ప్రాంతం నుంచి ప్రారంభమైన ఎన్నో ఉ ద్యమాలు విజయవంతమయ్యాయని, తెలంగాణ ఉద్యమం కూడా ఇదే ప్రాంతం నుంచి బలపడిందని గుర్తు చేశారు. అదే స్పూర్తితో మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో జరిగే రాబోయే ఆర్టీసీ ఉద్యోగుల ఎన్నికల్లో టీజేఎంయూ





ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఆర్.టి.సి.ని ప్రభుత్వంలో విలినయం చేయడమే మొదటి లక్ష్యం. ఆర్.టి.సి. కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులు చూడాలి అన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి డిపో గౌరవాధ్యక్షులు తోపాజి అనతకిషన్ కు ఘణంగా సత్కరించడం రించారు.తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి హనుమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ గత 55 రోజుల సమ్మెలో కార్మికులను నట్టేటముంచి ఆర్టీసీకి రాజీనామా చేసి మళ్లీ ఇప్పుడు ఎలక్షన్స్ అనగానే చందాలకోసమే తప్ప కార్మిక సంక్షేమం కొరకు వచ్చింది కాదని అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల ఆకాంక్ష అయిన ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అయినప్పటికీ ఈదురు వెంకన్న ఇ యు లేబర్ కమిషనర్ దగ్గర ఎలక్షన్స్ కావాలని రాసివ్వడం మూలాన విలీనం ముందుకెల్లి ఎలక్షన్స్ పెట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ స్థాపనే ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కొరకని మరోసారి తెలియజేయడం జరిగింది అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డీవీకే రావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డెమాన్ స్వాములయ్య, చీఫ్ వెస్ ప్రెసిడెంట్ శీనయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు గోలి రవిందర్ , రాష్ట్ర కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీవన్ కొండాపురం , రాష్ట్ర సలహాదారులు రాంచంద్రయ్య , సిటీ రీజినల్ కార్యదర్శి బుల్లెట్ పాండు , మెదక్ రీజియన్ కార్యదర్శి అంజయ్య గౌడ్, సంగారెడ్డి డిపో అధ్యక్షులు మహిందర్, డిపో కార్యదర్శి విక్రమ్, సలహదారులు విఠల్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుకర్, సయ్యోద్దిన్, పబ్లిసిటి సెక్రటరి యం.డి. అశోక్, గ్యారెజ్ సెక్రటరి శ్రావన్, ప్రభాకర్, మోహిన్, ప్రవీణ్ కుమార్, ఐ.ఎస్. రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, అంజలి, కార్యదర్శి విజయ, స్వరూప, గ్యారేజ్ సెక్రెటరీ కాళిదాస్ ప్రభు, రవిలతో పాటు వివిధ డిపోలలోని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నాయకులతో పాటు అత్యధికంగా మహిళా పాల్గొన్నారు.

## అసహనంతోనే ప్రధాని ఇంటి ముందు కాంగ్రెస్ ఆందోళన



నారాయణపేట జూలై 22 (విజన్ ఆంధ్ర) దేశంలో ఎక్కడ స్థానం లేక అసహనంతో కాంగ్రెస్ జాతీయ నాయకులు ప్రధాని నరేంద్రమోడీ ఇంటి ముందు హై సెక్యూరిటీ జోన్ నియమాలను ఉల్లంఘించి ఆందోళన చేపట్టిందని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్, అదనపు న్యాయవాదులు నందు నామాజీ, కర్మన్నగౌడ్ అన్నారు.బుధవారం వారు నారాయణపేటలో విలేకరుల తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో అరాచకం సృష్టిస్తున్నదని విమర్శించా రు.కాంగ్రెస్ పార్టీ దిన దినానికి దేశంలో అడ్రస్ గల్లంతు అవుతుండడంతో అసహనంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు.దేశ భద్రతను విచ్చిన్నం చేసే కుట్ర కు పూనుకుంటున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటు న్నప్పటికీ కాంగ్రెస్ అప్రజా స్వామికంగా వ్యవహరి స్తున్నదని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద అరాచకంగా వ్యవహరించి రాష్ట్రంలో శాంతి యుతం గా నిరసన తెలుపుతున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచం దర్ రావు ఇతర బిజెపి నాయకులను అరెస్ట్ చేయ డం ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరి కిపంద చర్య. ఒకవైపు ఢిల్లీ లో ప్రజాస్వామ్యం ముసు గులో విధ్వంసాలు సృష్టి స్తూ, రాష్ట్రంలో మాత్రం పోలీసుల అండతో ప్రతిప క్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ పార్టీ నియంతృత్వానికి, ద్వంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు. పోలీసు నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో బిజెపి నాయకులను, కార్యకర్తల ను ఎవరూ భయపెట్ట లేరనీ,కాంగ్రెస్ అప్రజాస్వా మిక, అరాచక విధానాలపై బిజెపి పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతా రని హెచ్చరించారు.

## వెంకట్రావుపేట లో రోడ్డు పరిస్థితి బురదలో ఇరుక్కుపోయిన మూడు భారీ వాహనాలు





సిర్పూర్ (టి), జూలై 22 (విజన్ ఆంధ్ర): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం వెంకట్రావుపేట గ్రామంలోని ప్రధాన రహదారి దుస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది. బుధవారం ఉదయం నుంచి ఒకే చోట మూడు భారీ వాహనాలు బురదలో ఇరుక్కుపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దీంతో బైక్‌లు, ఆటోలు, కార్లు సహా అన్ని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.గ్రామస్థుల ప్రకారం, ఈ సమస్య ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదు. వర్షం పడితే రోడ్డు మొత్తం బురదమయంగా మారుతుండగా, ఎండాకాలంలో దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు రోడ్డు మరమ్మతులు చేపట్టలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో పాటు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.“ప్రజల కష్టాలను నిజంగా అర్థం చేసుకోవాలంటే ఒక్కసారి ఈ రోడ్డుపై స్వయంగా ప్రయాణించండి. మీ వాహనం కూడా ఈ బురదలో ఇరుక్కుంటే ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలుస్తుంది. అభివృద్ధి మాటల్లో కాదు, ప్రజలకు ఉపయోగపడే పనుల్లో కనిపించాలి“ అని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## “షాప్ టూ షాప్“ కార్యక్రమాన్ని చేపట్టిన

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ వినియోగదారుల చెంతకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి.

### -నారాయణపేట బ్రాంచి నుంచి అందించే వివిధ పథకాలను వివరించిన బ్రాంచి మేనేజర్ బి.నర్సప్ప అందర్నీ ఆకట్టుకున్న“షాప్ టూ షాప్“కార్యక్రమం



నారాయణపేట,జూలై 22 (విజన్ ఆంధ్ర) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహబూబ్‌నగర్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో “షాప్ టూ షాప్ “వినియోగదారుల సేవా కార్యక్రమాన్ని బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ బి.నర్సప్ప తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహబూబ్‌నగర్ ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని అన్ని శాఖలు కస్టమర్ సర్వీస్ ఎక్సలెన్స్ కార్యక్రమంలో భాగంగా“షాప్ టు షాప్“ వినియోగదారుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బ్రాంచి మేనేజర్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారుల అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకొని,వారికి అవసరమైన బ్యాంకింగ్ సేవలు,ఆర్థిక పరిష్కారాలను అందించడం ప్రధాన లక్ష్యంగా చేపట్టబడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాఖలలోని అన్ని కేడర్లకు చెందిన ఉద్యోగులు,శాఖ మేనేజర్లు,అధికారులు, క్లరికల్ సిబ్బంది,సబార్డినేట్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.వ్యాపార సంస్థలు,దుకాణాలను ప్రత్యక్షంగా సందర్శించి, వినియోగదారులతో మమేకమై వారి అవసరాలను తెలుసుకొని తగిన బ్యాంకింగ్ ఉత్పత్తులను ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ బి.నర్సప్ప పరిచయం చేశారు.ఈ సందర్భంగా పొదుపు,కరెంట్ ఖాతాలు,వ్యక్తిగత రుణాలు, గృహ రుణాలు,ఎంఎస్ఎంఈ రుణాలు,వ్యవసాయ రుణాలు,డిజిటల్ బ్యాంకింగ్ సేవలు,బీమా,పెట్టుబడి పథకాలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించారు. అలాగే సురక్షితమైన, సులభమైన డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని ఆయన ఖాతాదారులకు ఈ సందర్భంగా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని తెలిపారు.వినియోగదారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూఅన్ని కేడర్ల ఉద్యోగులు అంకితభావంతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రాంతీయ కార్యాలయం అభినందనలు తెలిపింది.

## వృత్తి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలి: ఆర్ఐ విజయ్ భాస్కర్



నారాయణపేట, జూలై 22 (విజన్ ఆంధ్ర) పోలీసులు వృత్తి నైపుణ్యం మరింత పెంచుకోవాలని ఆర్ ఐ.విజయభాస్కర్ సూచించారు.జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తు న్న పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించ డం, శారీరక దారుఢ్యాన్ని మెరుగుపరచడం, ఆయు ధాల వినియోగంలో మరిం త ప్రావీణ్యం సాధించడం లక్ష్యంగా జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అత్యంత బాధ్యతాయుతమైనదని, ప్రతి పోలీసు సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటిక ప్పుడుమెరుగుపరుచుకుంటూ ఆధునిక పోలీసింగ్‌కు అనుగుణంగాపనిచేయాలని సూచించారు. విధి నిర్వహణలో ఆత్మవిశ్వా సంతో పాటు ఆయుధాల వినియోగంపై పూర్తి అవగాహన, నైపుణ్యం కలిగి ఉండడం అత్యంత అవసరమన్నారు.ప్రతి పోలీసు సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, పరేడ్, డ్రిల్, ఫైరింగ్, వెపన్ హ్యాండ్లింగ్ వంటి అంశాల్లో నిరంతరం సాధన చేయా లని తెలిపారు. శిక్షణద్వారా అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు.పోలీసు శాఖలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించవచ్చని అన్నారు.అంతేకాకుండా, చట్టాలపై అవగాహ న,ఆధునిక దర్యాప్తు విధానాలు, ప్రజా సంబం ధాల మెరుగుదల, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా ప్రతి పోలీసు సిబ్బంది పెంపొం దించుకోవాలని సూచిం చారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణ లో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించా లని పిలుపునిచ్చారు.ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ హెడ్ కానిస్టేబుల్ రాములు పోలీ సు సిబ్బందికి డ్రిల్, వెపన్ హ్యాండ్లింగ్, క్రమశిక్షణ, శారీ రక దారుఢ్యం తదితర అంశాలపై శిక్షణ అందిం చారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్సై శిరీష, ట్రైనర్ హెడ్ కానిస్టేబుల్ రాములు, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్బరాయుడు, సాంబశివారెడ్డిల ఆధ్వర్యంలో వైసీపీ నుండి 50 కుటుంబాలు టిడిపిలో చేరిక

బద్వేలు, జూలై 22 (విజన్ ఆంధ్ర) బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్డు లోగల 19 వార్డు విద్యానగర్ వైసిపి పార్టీకి చెందిన (యాదవ సంఘం నాయకుడు) బుర్రి రాజా యాదవ్, వారి అనుచరులు టిడిపి పార్టీలో చేరుతున్న సందర్భంగా బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి విచ్చేసిన సందర్భంగా భారీ ఎత్తున పటాసులు పేలుస్తూ పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు మొదటగా నూతనంగా నిర్మించిన రామాలయంలో పూజలు చేసిన అనంతరం ప్రధాన రహదారిలో భారీ ర్యాలీతో వెళ్లారు అనంతరం బుర్రి రాజా స్వగృహం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్ద ఎత్తున సూర్యనారాయణ రెడ్డి వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ప్రధానంగా వీరు బిజీ వేముల రమణారెడ్డి, బయన బోయిన నారాయణ, రమణ బోయిన శ్రీను, ఆవుల జయరాము, బుర్రి కృష్ణయ్య యాదవ్ , భూమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సింగనమల పెంచలయ్య, రమణ బోయిన రామయ్య, అందూరి వెంకటసుబ్బారెడ్డి, బుర్రి శివరామకృష్ణయ్య, బయ్యనబోయిన గణేష్, గోపి దేశి రాజా, రమణ బోయిన రామయ్య పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మీరందరూ పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉన్నాడని అదేవిధంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ కోసం, మీ యొక్క బంధువులు, స్నేహితులకు కూడా చెప్పి పార్టీకి సహాయం చేస్తారని, అదేవిధంగా రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరలో ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణంలోని టిడిపి నాయకులు వివిధ మండలాల నుంచి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసినఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట, జూలై 22 ( విజన్ ఆంధ్ర) పోలీసు శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే క్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని అన్ని విభాగా లను పరిశీలించి రికార్డులు, పెండింగ్ పిటిషన్లు, విచార ణల పురోగతి, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు.ఈ సంద ర్భంగా స్టేషన్‌లో నమోదైన ప్రతి పిటిషన్‌ను వెంటనే ఎంట్రీ చేసి, నిర్దిష్ట సమ యంలో విచారణ పూర్తి చేసి ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదే శించారు. ఎలాంటి పిటిష న్‌ను అనవసరంగా పెండిం గ్‌లో ఉంచరాదని, ఒకవేళ పెండింగ్‌లో ఉంటే దానికి గల కారణాలను వారికి తెలుపుతూ రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాల ని సూచించారు.ప్రతి రోజు జనరల్ డైరీ తప్పనిసరిగా నమోదు చేయాలని, రోజు వారి విధుల వివరాలు క్రమ బద్ధంగా నమోదు చేయాల ని ఆదేశించారు. బయటి విధులకు వెళ్లే ప్రతి పోలీసు సిబ్బందికి సంబంధిత డ్యూటీ పాస్/అధికార అనుమతి పత్రం జారీ చేసి, వారి రాకపోకల వివరాలు నమోదు చేయాలని సూచించారు.అన్ని కేసులను ఆన్‌లైన్ పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని, ఎలాంటి కేసు ఎంట్రీ పెండింగ్‌లో ఉండకూ డదని స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలో నమోద య్యే ప్రతి కేసు సమాచా రాన్ని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి నవీకరించా లని ఆదేశించారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, స్టేషన్ పరిధిలో 24 గంటల పాటు నిరంతర పెట్రోలింగ్ నిర్వ హించాలని సూచించారు. ప్రజలకు సామాజిక అంశా లపై సైబర్ నేరాలు, నేరాల నివారణ, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, రాత్రి వేళల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.ప్రతి రోజు విధులు ప్రారం భానికి ముందు రోల్ కాల్ నిర్వహించి, సిబ్బందికి విధుల కేటాయింపు, చట్టా లు, క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవ హరించే విధానంపై సూచ నలు ఇవ్వాలని తెలిపారు. స్టేషన్‌లోని అన్ని రికార్డులు, రిజిస్టర్లు, కేసు వివరాలు పూర్తిస్థాయిలో, ఎలాంటి లోపాలు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజలకు మరింత త్వరిత గతిన న్యాయం అందించేం దుకు అవసరమైన చోట ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమో దు చేసే విధానాన్ని సమర్థ వంతంగా అమలు చేయాల ని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యా దుదారునికి వారి ఫిర్యాదు కు సంబంధించిన రసీదు తప్పనిసరిగా అందజేయా లని, కేసు నమోదు చేసిన అనంతరం ఎఫ్ఐఆర్ కాపీని ఉ చితంగా ఇవ్వాల ని స్పష్టం చేశారు.పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ పాటించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా, గౌరవప్రదంగా వ్యవహరించి పోలీస్ శాఖపై ప్రజల విశ్వా సాన్ని మరింత పెంపొందిం చాలని ఎస్పీ సూచించారు.ఈ తనిఖీలో డీఎస్పీ నల్లపు లింగయ్య, టౌన్ సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తో పాటు పోలీసు అధికా రులు, సిబ్బంది పాల్గొన్నా రు.

## మూడోరోజూ పార్లమెంట్‌లో గందరగోళం

న్యూఢిల్లీ,జులై22: వరుసగా మూడో రోజు కూడా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యులు వాయిదా తీర్మానాలపై చర్చకు పట్టబట్టడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. బుధవారం కూడా లోక్‌సభ, రాజ్యసభలో గందరగోలం నెలకొన్నది. దీంతో రెండు సభలు 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ చేపట్టాలని లోక్‌సభలో విపక్షాలు డిమాండ్ చేశాయి. సభను ఆర్డర్‌లోకి తెచ్చేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. కానీ ఫలితం కనిపించలేదు. ప్రశ్నోత్తరాల సమయం జరిగే రీతిలో విపక్షాలు సహకరించాలని ఆయన కోరారు. ఎటువంటి సమస్యపైన అయినా చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. కానీ విపక్ష సభ్యులు వినిపించుకోలేదు. నినాదాలు చేశారు.

# సెప్టెంబర్ నెలాఖరు నాటికి భూ సేకరణ పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక

నారాయణపేట, జూలై 22 (విజన్ ఆంధ్ర) మక్తల్ – నారాయణ పేట – కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ ను సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఎం ఎన్ కే ఎల్ భూసేకరణపై రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సేకరణ ప్రక్రియ కు సంబంధించి రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించాలన్నారు. కాన్సెంట్ లు తీసుకుని అవార్డులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 30లోపు భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సాకులు చెప్పకుండా లక్ష్యాల ప్రకారం పని చేయాలన్నారు. అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని, లక్ష్మీపూర్ ట్యాంక్ ప్రాంతానికి సంబంధించిన పనులను ప్రాధాన్యంగా పూర్తి చేయాలని సూచించారు. ఆర్. ఐ లు తమ తమ పరిధిలో పట్టాల పరిశీలన చేసి, నాలుగు రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. నాలుగు సర్వే టీంలను ఏర్పాటు చేయాలన్నారు. స్పీడ్ పెంచి టేబుల్ వర్క్ పూర్తి చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతిరోజూ ఆయా మండలాల పరిధిలోని నిర్దేశించిన గ్రామాలలో ఎన్ని ఎకరాలు సేకరణ పూర్తి అయిందనే ప్రోగ్రెస్‌ను తానే ఫాలోఅప్ చేస్తానని కలెక్టర్ వెల్లడించారు. పని చేయలేని వారు తప్పుకోవాలని సున్నితంగా హెచ్చరించారు. దామర గిద్ద మండలంలోని గడప, విఠలాపూర్, అన్నాసాగర్ తదితర గ్రామాల పనులను వేగవంతం చేయాలన్నారు. పీ ఎన్ సూచనల ప్రకారం ప్రతిరోజూ ప్రోగ్రెస్‌ను సమీక్షిస్తామని తెలిపారు. గుండు మల్, కోస్గి మండలాలలో భూ సేకరణ ప్రక్రియ వేగిరం చేయాలని ఆయా మండలాల తహసిల్దార్ల ను ఆదేశించారు. మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి జిల్లాలోని ఆయా గ్రామాల్లో సేకరించాల్సిన భూ సేకరణ ను సెప్టెంబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సమీక్షలో డీ ఆర్ వో రాజ్యలక్ష్మీ, ఆర్ డి ఓ రమేష్, ఎస్. డీ.సీ. రాజేందర్ గౌడ్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# వెయ్యి మందితో నల్ల టీషర్ట్స్‌లో 5 కిలోమీటర్ల ర్యాలీ

## –టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి





సంగారెడ్డి బ్యూరో , జూలై :22( విజన్ ఆంధ్ర )ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్జీ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ సంగారెడ్డి పట్టణంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన రాంనగర్ రామాలయం నుంచి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ రాంనగర్, ఐబీ చౌరస్తా, బైపాస్ రోడ్, బసవేశ్వర చౌక్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా, కలెక్టరేట్, న్యూ బస్టాండ్ మీదుగా సాగి తిరిగి రామాలయం వద్ద ముగిసింది. గంజు మైదానంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన జగ్గారెడ్డి, ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జీ చేయడం దుర్మార్గమని విమర్శించారు. విద్యార్థులకు మద్దతుగా నిరసన తెలిపిన రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందని, మూడోసారి ప్రధానమంత్రి అయినప్పటికీ నరేంద్ర మోదీ యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన ఘటనకు ప్రధాని క్షమాపణ చెప్పాలని కూడా కోరారు. రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళన కొనసాగినన్ని రోజులు సంగారెడ్డిలో కూడా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే మంగళవారం ముంబై ‌హైదరాబాద్ జాతీయ రహదారిని దిగ్బంధించినట్లు తెలిపారు. గురువారం 1,000 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నల్ల టీషర్టు ధరించి ఐదు కిలోమీటర్ల భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు, అలాగే ఉద్యమిస్తున్న విద్యార్థులకు మద్దతుగా ప్రతిరోజూ నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు

# ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై పరిశీలన

### చనిపోయిన డబుల్ మైగ్రేషన్ ఓటర్ల ఓట్లు తొలగించి నూతన ఓటర్లు నమోదు

### ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బిఎల్ఏ బక్క యాదగిరి బిఎల్ఓ యాదమ్మ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 22 (విజన్ ఆంధ్ర) : ఎస్ఐఆర్ ప్రక్రియ తుది దశకు చేరుకున్నదని ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బిఎల్ఏ బక్క యాదగిరి బిఎల్ఓ యాదమ్మ అన్నారు. చనిపోయిన డబుల్ మైగ్రేషన్ ఓటర్ల ఓట్లు తొలగించి నూతన ఓటర్లు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 5వ వార్డుకు చెందిన కొత్రేపల్లి గ్రామంలో ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు గురించి ఇంటింటికి తిరిగి పరిశీలన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. చనిపోయిన వారు సుమారు 60, డబుల్ ఓటర్లు సుమారు 30, మైగ్రేషన్ ఓటర్లు సుమారు 10, నూతన ఓటర్లు సుమారు 100 వరకు ఉంటారని వారు అంచనా వేశారు. 5వ వార్డు నుండి అర్హులైన ఒక్క ఓటు కూడా నష్టపోకుండా జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు బక్క శ్రీకాంత్, నందా రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

### స్వయం ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలి

### అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల జూలై 22 (విజన్ ఆంధ్ర బ్యూరో)విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల పైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందేందుకు వివిధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే పలు శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. బుధవారం గద్వాలలోని ప్రభుత్వ ఎంఏఎల్డి డిగ్రీ కళాశాలలో ఆర్ సెటీ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకంపై విద్యార్థులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. పుట్టగొడుగుల పెంపకం తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని అందించే ఉపాధి మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్, ఎల్డీఎం శ్రీనివాసరావు, డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం.. కాంగ్రెస్ నాయకులు తీవ్ర నిరసన

### ఎంపీ నగేష్ క్యాంప్ కార్యాలయం ముట్టడికి యత్నం

### అడ్డుకున్న పోలీసులు.. కాంగ్రెస్ నేతల అరెస్ట్, పోలీస్ స్టేషన్‌కు తరలింపు



ఆదిలాబాద్, జులై 22 (విజన్ ఆంధ్ర):విద్యార్థులు, యువతపై పోలీసుల లాఠీఛార్జ్‌కి నిరసన తెలుపుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అత్యంత అప్రజాస్వామికమని బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఆడె గజేందర్, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ అన్నారు. రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ బుధవారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జీ చేయడాన్ని ఖండిస్తూ, వారికి సంఘీభావంగా నిలిచిన రాహుల్ గాంధీని అరెస్టు చేయడం దారుణమన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరు బ్రిటిష్ పాలనను తలపిస్తోందని తీవ్రంగా విమర్శించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి ఎంపీ గోడం నగేష్ క్యాంప్ కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేపట్టారు. కార్యాలయం ఎదుట బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. నీట్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ క్రమంలో నిరసనకారులను పోలీసులు అడ్డుకుని, పలువురు కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్లు గిమ్మ సంతోష్ రావు, రాజు యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజార్ పాషా, నాయకులు అల్లూరి సంజీవరెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు మంగేష్ దేవతడే, పరమేశ్వర్, దేర కృష్ణారెడ్డి, బెజ్జంకి అనిల్ కుమార్, మాధవ్ పటేల్, గౌలి సంజీవ్ కుమార్, దేవిదాస్ చారి, అక్తర్ అలీ, లక్ష్మారెడ్డి, హిమాభిషేక్ రెడ్డి, కౌన్సిలర్ అన్నపూర్ణ, ఇమ్రాన్, రమేష్ యాదవ్, మందాకిని, తొడసం దౌలత్ రావు, వెంకట యాదవ్, అరవింద్, అశోక్, దేవిదాస్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, సేవాదళ్ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# పోలీసుల పాత్ర ప్రశంసనీయం

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 22 ( విజన్ ఆంధ్ర ) : సిఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటన విజయవంతం అయిందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. సిఎం పర్యటనను విజయవంతం చేసేందుకు సహకరించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ బుధవారం అభినందనలు తెలిపారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల, హకీంపేట్ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా బందోబస్తు విధుల్లో పాల్గొన్న అదనపు ఎస్పీ రాజేశ్ మీనా, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసు కానిస్టేబుళ్లు, మహిళా పోలీసు సిబ్బంది, హోం గార్డులు, ప్రత్యేక బలగాల సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందించారు. అలాగే వికారాబాద్ జిల్లా పోలీసు సిబ్బందితో పాటు వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, గద్వాల్ జిల్లాల నుండి వచ్చిన పోలీసు బలగాలు సమన్వయంతో విధులు నిర్వహించి, ముఖ్యమంత్రి పర్యటనను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాయని ఎస్పీ ప్రశంసించారు. అత్యంత అప్రమత్తత, క్రమశిక్షణ, సమన్వయం, వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించిన ప్రతి పోలీసు అధికారి, సిబ్బందికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తి, అంకితభావంతో ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.

# వెల్ట్రిస్ 'వర్టికల్ ఏఐ అకాడమీ' ప్రారంభం



హైదరాబాద్, జూలై 22 (విజన్ ఆంధ్ర) : ఏఐ ఆధారిత డిజిటల్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్ సంస్థ వెల్ట్రిస్ దేశంలోనే తొలి 'వెల్ట్రిస్ వర్టికల్ ఏఐ అకాడమీ'ను ప్రారంభించిందని వెల్ట్రిస్ చీఫ్ ఏఐ ఆఫీసర్ డా. విశ్వకర్మ జై శంకర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాడమీకి తొలి ప్రైవేట్ విశ్వవిద్యాలయ భాగస్వామిగా వాక్సెన్ విశ్వవిద్యాలయంతో ఎంఓయూ కుదుర్చుకున్నట్లు చెప్పారు. వాక్సెన్ సెంటర్ ఆఫ్ టాలెంట్ డెవలప్‌మెంట్(సీఓటీడీ), స్టడీ అబ్రాడ్ సెల్ అధిపతి బెర్నార్డ్ భూటియా తోకలసి ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని వాక్సెన్ క్యాంపస్‌లో అకాడమీ ఏర్పాటు చేసి, డేటాబ్రిక్స్ పర్యావరణ వ్యవస్థ ఆధారంగా పరిశ్రమలకు సిద్ధమైన ఏఐ నిపుణులను తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు శిక్షణ, క్యాప్‌స్టోన్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన వర్టికల్ ఏఐ నిపుణులను తయారు చేయనున్నట్లు తెలిపారు.

# ఉట్నూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశం

### గిరిజన బాలికల హాస్టల్ ఆకస్మిక తనిఖీ..

### పర్వతారోహకులకు ఘన వీడ్కోలు

### తెలంగాణ జలసిరి కింద నీటికుంటల నిర్మాణం ప్రారంభం



ఆదిలాబాద్, జులై 22 (విజన్ ఆంధ్ర):భవిష్యత్తులో వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు నీటికుంటల నిర్మాణం మహత్తరమైన కార్యక్రమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అభిప్రాయపడ్డారు. బుధవారం ఉట్నూర్ మండలంలోని పెద్ద సుద్దగూడ, గంగాపూర్ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా పెద్ద సుద్దగూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని, లబ్ధిదారులకు అందుతున్న వసతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన లబ్ధిదారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని సకాలంలో అందిస్తామని హామీ ఇస్తూ, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను వెంటనే కల్పించాలని స్పష్టం చేశారు. అనంతరం ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటగది, భోజన శాల (డైనింగ్ హాల్), సరుకుల నిల్వ గదులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టల్ విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడి, వారికి అందుతున్న వసతులు, భోజనం నాణ్యత, విద్యాబోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఐటీడీఏ కాంప్లెక్స్ నుంచి ఎవరెస్ట్ శిఖర అధిరోహణకు బయలుదేరుతున్న గిరిజన పర్వతారోహకులు మాడవి కన్నీబాయి, కాట్లే ఆనందరావుల ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిని జిల్లా యంత్రాంగం తరపున శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం "తెలంగాణ జలసిరి" కార్యక్రమంలో భాగంగా గంగాపూర్ గ్రామంలో నీటికుంటల నిర్మాణాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అదేవిధంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార లోప నివారణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన "పోషకాహార తోట"ను ప్రారంభించి మొక్క నాటారు. ఈ పర్యటనలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, ఆర్డీవో రాథోడ్ మోహన్ సింగ్, ఎంపీడీవో రైసొద్దీన్, ఎమ్మార్వో రఘునాథ్, ఐటీడీఏ ఏపీఓలు నిసార్ వసంతరావు, బత్రం భాస్కర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ గడ్డం చంద్రశేఖర్, జగన్, గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, అధికారులు టి. దేవురావు, ఇతర మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

### –వీబీజీ రామ్ జీ ద్వారా నీటి సంరక్షణ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలి

### –భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### –కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై–22(విజన్ ఆంధ్ర)సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో తెలంగాణ జలసిరి కార్యక్రమం, వీబీజీ రామ్ జీ పథకం అమలుపై ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో పంట కుంటలు, ఇంకుడు గుంతలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించి, పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, ఆగస్టు 1 నుంచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టేలా మిషన్ మోడ్‌లో నీటి సంరక్షణ కార్యక్రమాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నాణ్యతతో పనులు పూర్తి చేసి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డి.ఆర్.డి.ఓ. కాళిందిని, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా కొగిల అజయ్ నియామకం

### రాష్ట్ర అధ్యక్షుడు సీనపల్లి కృష్ణ ప్రకటన విద్యార్థి సమస్యల పరిష్కారం, విద్యా చైతన్యమే లక్ష్యమని అజయ్ స్పష్టం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 22 ( విజన్ ఆంధ్ర )ఇంటెలెక్చ్యువల్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఐఎస్ఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా కొగిల అజయ్ను నియమిస్తున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సీనపల్లి కృష్ణ ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షుడు కొగిల అజయ్ మాట్లాడుతూ, తనపై సంస్థ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పూర్తి బాధ్యతతో పనిచేస్తానని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తానని, విద్యార్థుల్లో చదువుపై అవగాహన, చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. యువతను విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతల దిశగా నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సీనపల్లి కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను సంస్థ సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని, కొగిల అజయ్ నాయకత్వంలో హనుమకొండ జిల్లాలో సంస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు విద్యార్థులు పాల్గొని నూతన జిల్లా అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

# ఓట్లు చోరీ చేసేందుకు బీజేపీ పార్టీ సిద్ధమైంది

## ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పోరాడాలి

గద్వాల జూలై 22 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు గద్వాల టౌన్ ఎస్ఐఅర్. పై బిఎల్ఏ లకు సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమిషనర్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా ,ఉమ్మడి జిల్లా అసెంబ్లీ ఎస్ఐఅర్. ఇంచార్జ్ సిద్దేశ్వర గద్వాల ఎస్ఆర్ఐ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ లు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఎస్ఐఆర్ ప్రత్యేక సమగ్ర సవరణ పై నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొత్త ఓటర్లను చేర్చడం, మరణించిన లేదా స్థానికంగా నివాసం ఉందని వారి ఓట్లను తొలిగించే అంశాలపైన వివరణ ఇవ్వడం జరిగింది. ఎస్ఐఅర్. ప్రక్రియ పేరుతో ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే కుట్రలకు పార్టీ గట్టిగా ఎదురొడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఓటు హక్కు పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఇంచార్జ్ మాట్లాడుతూప్రతి ఒక్కరూ తమ వార్డులో ప్రతిరోజు నిరంతరం పనిచేయాలి ఎన్నికల సమయంలో ఏ విధంగా క్షేత్రస్థాయిలో పని చేస్తాము అదేవిధంగా ఈ ఎస్ ఆర్ ఐ ప్రక్రియలో కూడా పనిచేసే ఏ ఒక్క ఓటు కూడా తప్పిపోకుండా చూడాలని సూచించారు. మంచిగా పని చేసిన 100 మందికి రాహుల్ గాంధీని కల్పించి అవకాశం ఉందని సీఎం సూచించారు. వందమందిలో గద్వాల్ నుండి పదిమంది ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, జిల్లా డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, , జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, కౌన్సిలర్స్, నాయకులు కార్యకర్తలు బిఎల్ఏ. ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లేని బోడబండ ప్రభుత్వ పాఠశాలకు ప్రాణం పోసిన గ్రామ విద్యార్థులు!!

**- తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకే పంపించిన విద్యార్థుల తల్లిదండ్రులు**



కొల్లాపూర్ జూలై 22 : (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ మండలం బోడబండ తాండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఉదయం మళ్లీ మండల విద్యాశాఖ అధికారి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పి ఇమ్మాన్యుయల్ మాట్లాడుతూ,గత ఏడాది నుంచే కేవలం ఇద్దరు విద్యార్థులే ఉన్న ఈ పాఠశాలలో, ఈ సంవత్సరం ఆ ఇద్దరూ కూడా పాఠశాలకు రాకపోవడంతో పాఠశాలలో విద్యార్థులు లేని పరిస్థితి ఏర్పడింది అని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ పనిచేస్తున్న టీచర్‌ను పీఎం శ్రీ మొలచింతలపల్లికి బదిలీ చేయాలని జిల్లా అధికారులు నిర్ణయించాలని. అయితే బోడబండ గ్రామానికి చెందిన విద్యార్థులను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించడంపై అభ్యంతరం వ్యక్తమవడంతో జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ఎంఈఓ గా గ్రామాన్ని సందర్శించి, మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్, సర్పంచ్, మాజీ సర్పంచ్, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువతతో సమావేశం నిర్వహించారు. అదే సమయంలో కొల్లాపూర్‌లోని ప్రైవేటు పాఠశాలలకు బోడబండ తండా నుంచి పిల్లలు 1 తరగతి నుంచి 5 తరగతుల వరకు అడ్మిషన్ పొందకుండా చూడాలని, ఎవరైనా చేర్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం పూర్వపు టీచర్‌ను తిరిగి బోడబండ తాండ గ్రామానికి పిలిపించి, మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్, సర్పంచ్, మాజీ సర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రార్థనతో తిరిగి పాఠశాలను ప్రారంభించామన్నారు. ఇకపై బోడబండ గ్రామానికి చెందిన విద్యార్థులు ఎవరైనా ప్రైవేటు పాఠశాలల్లో చేరితే తీవ్ర చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే ఉన్న అడ్మిషన్లను రద్దు చేయాలని ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలను కూడా హెచ్చరించినట్లు తెలిపారు. పాఠశాలలు మూతపడకుండా పాఠశాలలకు విద్యార్థులను పంపించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తూ చక్కటి విద్యను అందిస్తుందని హై క్వాలిఫికేషన్ తో ఉన్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నారని , అలాంటి ఉపాధ్యాయులతో విద్యను పొందాలని ఆయన తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ తో పాటు గ్రామ సర్పంచ్, మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాలో నకిలీ డీఏపీ ఎరువుల ముఠా గుట్టురట్టు



నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) జూలై 22 బుధవారం : నాగర్‌కర్నూల్ జిల్లాలో నకిలీ డీఏపీ ఎరువుల ముఠా గుట్టురట్టు, 2,900 నకిలీ డీఏపీ బస్తాల అక్రమ వ్యాపారం వెలుగులోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే, ఈరోజు సాయంత్రం నాగర్‌కర్నూల్ డీఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు మాట్లాడుతూ..తొమ్మిది మందిపై కేసు నమోదు. ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, మహదేవునిపేటలో 110 నకిలీ డీఏపీ బస్తాలు, అమ్మాపల్లిలో 80 బస్తాలు, వెల్గొండలో 185 బస్తాలు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. రైతుల వద్ద భారీగా నకిలీ ఎరువులు గుర్తించిన వ్యవసాయ, పోలీసు అధికారులు, రంగారెడ్డి జిల్లాలో తయారీ కేంద్రం నిర్వహిస్తున్న ప్రధాన నిందితుడి కోసం గాలింపు చేస్తున్నారని, నకిలీ ఎరువుల సరఫరాలో పలువురు మధ్యవర్తుల పాత్ర వెలుగులోకి వస్తున్నట్లు పోలీసుల విచారణలో జిల్లాలోని పలు మండలాలకు నకిలీ డీఏపీ సరఫరా జరుగుతున్నట్లు కావున ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల్లోనే ఎరువులు కొనాలని డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు తెలిపారు. ఎరువులు కొనుగోలు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచనలు చేస్తూ నకిలీ ఎరువుల సమాచారం వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసులకు ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# బల్మూరు మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన....



బల్మూరు, జులై 22, విజన్ ఆంధ్ర బల్మూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోడాన్ యార్డులో సీసీ రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన.....అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీ రోడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణంతో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మార్కెట్ ప్రాంగణం మరింత భద్రంగా, పరిశుభ్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత మల్లేష్, వైస్ చైర్మన్ రాసమల్ల వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రామ్ ప్రసాద్, సీనియర్ నాయకులు ఖదీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు , ప్రజాప్రతినిధులు, అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# స్కూల్లో చిన్నారులచే రాజకీయ చదరంగం..!!

**- వెంటనే టీచర్ శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలని పలువురి డిమాండ్..**




మక్తల్, జూలై 22 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని కొత్త పారేవుల పాఠశాలలో ఎస్ జీ టి ఉపాధ్యాయుడు శ్రీధర్ చిన్నారి విద్యార్థులతో ప్లకార్డులు పట్టించి దేశ ప్రధాని నరేంద్రమోడీ కి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం హేయమైన చర్య అని బిజెపి నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రధానికి వ్యతిరేకంగా స్కూల్లో ఆందోళన కార్యక్రమం చేపట్టిన ఉపాధ్యాయునిపై చర్యశ్రీబ తీసుకోవాలని డి ఈ ఓ కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు శ్రీధర్ పై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి ఇతర నాయకులు హెచ్చరించారు.

# జాతీయ రహదారులపై ఆక్రమణలను వెంటనే తొలగించాలి

**- సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రహదారి భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలి**

**- కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 22 (విజన్ ఆంధ్ర) : సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రహదారి భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుప్రీంకోర్టు జారీ చేసిన రహదారి భద్రతా మార్గదర్శకాల అమలుపై జిల్లా రోడ్డు భద్రతా కమిటీ, జాతీయ రహదారి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారులపై ఎలాంటి అక్రమ ఆక్రమణలు, అనధికార పార్కింగ్‌కు అవకాశం లేకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రహదారులపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి, తిరిగి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెద్దమందడి మండలం వెల్టూర్ నుంచి పెబ్బేరు మండలం రంగాపూర్ వరకు జాతీయ రహదారి పరిధిలో ఉన్న అక్రమ ఆక్రమణలు, అనధికార పార్కింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై దాబాలు, వ్యాపార సంస్థల వద్ద అనధికార పార్కింగ్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పార్కింగ్ స్థలాలను గుర్తించి సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పార్కింగ్ బేలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులకు ఇరువైపులా 20 మీటర్ల పరిధిలో ఎలాంటి ఆక్రమణలు అనుమతించరాదని స్పష్టం చేశారు. ఎవరైనా ఆక్రమిస్తే వెంటనే తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారుల వెంట ఉన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ట్రేడ్ లైసెన్సులు ఉన్నాయా లేదా సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు నిరంతర నిఘా, ప్యాట్రోలింగ్ నిర్వహించాలని, ప్రమాదకర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫుడ్ ప్లాజాలు, విశ్రాంతి కేంద్రాల వద్ద కూడా రహదారి భద్రతా ప్రమాణాలను పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వెల్టూరు, కనిమెట్ట, తోమలపల్లి ప్రాంతాల్లో అండర్‌పాస్ పనులు మంజూరై, రెండు చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని మరో చోట కూడా వేగవంతం చేయాలన్నారు. కనిమెట్ట వద్ద రహదారి చిన్నగా ఉండడంతో ప్రమాదకరంగా మారిందని, రహదారి సమస్యను త్వరలో పరిష్కరించాలని ఆదేశించారు. ముమ్మళ్లపల్లి సర్వీస్ రోడ్డు పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని, మోజెర్ల క్రాస్ రోడ్, పాలెం క్రాస్ రోడ్ వద్ద అండర్‌పాస్ నిర్మించే అవకాశాలను, లేదా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని హై వే అధికారులకు సూచించారు. కొత్తకోట మదర్ తెరిసా జంక్షన్‌లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తకోట సమీపంలోని నేషనల్ హైవే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన (ఫుడ్ పిరమిడ్ ప్రాంగణం) పార్కింగ్ సౌకర్యాన్ని హైవేపై ప్రయాణించే ప్రజలందరూ వినియోగించుకునే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల పిడి బన్సల్, ఆర్ అండ్ బి ఈఈ పరిమళ, డిటిఓ సురేష్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై 27న "ఛలో పార్లమెంట్"

**-జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా**

**-పోస్టర్ ఆవిష్కరించిన టీడబ్ల్యూజేఎఫ్**



హైదరాబాద్, జూలై 22 (విజన్ ఆంధ్ర) : కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్దత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్దరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని, అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. పాండురంగారావు, పి. అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెల వాసులకు 'ఇందిరమ్మ ఇళ్లు'.. వారంలో రీ-సర్వే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**- ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ ముప్పు..**

**- రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 22 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్‌తో కలిసి మండల స్థాయి అధికారులతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాలో గుడిసెలు, టార్పాలిన్ షెడ్లలో నివసిస్తున్న కుటుంబాలపై క్షేత్రస్థాయిలో మరోసారి సమగ్ర సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ప్రస్తుతం గుడిసెల్లో నివసించే వారికే ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న వారికి సంబంధించి ఇప్పటికే గుర్తించిన 1367 కుటుంబాల జాబితాపై ప్రభుత్వం రీ-సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినందున, ఎంపీడీవోలు, వెరిఫికేషన్ అధికారులు ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఈ ఏడాది జిల్లాపై ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని, ప్రస్తుతం వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించి, వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలైన కందులు, పెసర్లు, మినుములు, వేరుశెనగ, కూరగాయలు తదితర పంటల సాగుపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఉద్యాన పంటలు ఆయిల్ పామ్ ఇతరత్రా వాటిని కూడా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి రోజు కనీసం రెండు గ్రామాల్లో రైతు అవగాహన సమావేశాలు నిర్వహించాలని, వర్షాధార వ్యవసాయంపై పూర్తిగా ఆధారపడకుండా రైతులను చైతన్యపరచాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఒక సవాలుగా స్వీకరించి, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాధార పంటలు వేసి రైతులు నష్టపోకుండా వారిని అవగాహన కల్పించి రక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, హౌసింగ్ పీడీ విఠోబా, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, ఉద్యాన శాఖ అధికారి విజయభాస్కర్, పంచాయతీ అధికారి రఘునాథ్ రెడ్డి, మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఏఓ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా 91వ విశ్వశాంతి మహాయాగం

**- 500 మంది ఋత్వికులతో ప్రత్యేక హోమాలు..**

**- భక్తులతో కిటకిటలాడిన యాగశాల**





కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), జూలై 22: విశ్వమానవాళి సుఖశాంతి, లోకక్షేమం కోసం కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ మైదానంలో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహాయాగం ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతోంది. మొత్తం 16 రోజులపాటు నిర్వహించనున్న ఈ మహాయాగానికి నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. బుధవారం శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం, అఘోర పాశుపత రుద్ర హోమం, అమృత మృత్యుంజయ హోమం, చంద్రగ్రహ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుమారు 500 మంది ఋత్వికులు వేదమంత్రోచ్చారణల మధ్య హోమాల్లో పాల్గొని విశ్వశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యాగశాలలో హనుమాన్ చాలీసా పారాయణం, భగవద్గీత పారాయణం, భజన కార్యక్రమాలు వివిధ భక్త బృందాల ఆధ్వర్యంలో నిర్వహించగా, సాయంత్రం అష్టలక్ష్మి విశేష పూజలు, ద్వాదశ జ్యోతిర్లింగార్చన, అభిషేకాలు, కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. వేదపండితుల వేదఘోషతో కల్వకుర్తి పట్టణం మారుమోగింది. ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలు యాగ ఫలితమేనని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు. యాగంలో పట్టణానికి చెందిన అనేక మంది భక్తులు పాల్గొని హోమాలు నిర్వహించారు. ఆగస్టు 3 వరకు యాగ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగనున్నట్లు స్వామి తెలిపారు. యాగశాలలో జరుగుతున్న పూజలు, వేదమంత్రోచ్చారణలు పట్టణవాసులకు వినిపించేలా ప్రత్యేక ధ్వని వ్యవస్థను ఏర్పాటు చేశారు. భక్తులకు సుమారు 2 వేల మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాగ నిర్వాహకులు జూలూరు రమేష్ బాబు, బిచని బాలకృష్ణ, పోల సురేందర్, మదన మురళి, జంగయ్య గౌడు, ప్రకాష్, పెద్దయ్య గౌడు, కల్మచర్ల గోపాల్, బాదం రాఘవేందర్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో చోరీ కేసు ఛేదన... రూ.1.75 లక్షలు స్వాధీనం

**- కల్వకుర్తి పోలీసుల చాకచక్యం...**

**- వైన్ షాప్ దొంగ అరెస్ట్...**



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 22 (విజన్ ఆంధ్ర): కల్వకుర్తి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి వైన్ షాప్ చోరీ కేసును కేవలం 48 గంటల్లో ఛేదించారు. నిందితుడి నుండి చోరీకి గురైన మొత్తం రూ.1.75 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధి విద్యానగర్ కాలనీలోని శ్రీ మహాలక్ష్మి వైన్ షాప్‌లో 19వ తేదీ రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు షాపు వెనుక గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించారు. సీసీటీవీ ఆధారాలు లేకుండా చేయడానికి కెమెరాల వైర్లను కత్తిరించి, రూ.1,75,000/- నగదుతో పాటు డీవీఆర్ ను కూడా ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసుకున్న కల్వకుర్తి సీఐ భీమ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. 22వ తేదీన వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గాంధీనగర్ కు చెందిన సిమ్ముల మల్లికార్జున రెడ్డి (చిన్న)(32) అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరం అంగీకరించాడు. నిందితుడి నుండి రూ.1,75,000/- నగదు, ఒక డీవీఆర్, నేరానికి ఉపయోగించిన సుత్తి మరియు కట్టింగ్ ప్లయర్ లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ఈ కేసులో 48 గంటల్లోనే నిందితుడిని పట్టుకొని రికవరీ చేసిన సీఐ భీమ కుమార్, ఎస్సై కురుమూర్తి తో పాటు సిబ్బంది చిరంజీవి,నజీరుద్దిన్ లను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్,ఐపియస్, డీయస్పి వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# నేడు దేవుని తిరుమలాపూర్ కు సిపిఐ జాతీయ నాయకులు కే, నారాయణ రాక!!

**- బొల్లెద్దుల శ్రీనివాస్ సంస్కరణ సభలో పాల్గొననున్న సిపిఐ జాతీయ నాయకులు కే, నారాయణ**




కొల్లాపూర్ జూలై 22 : (విజన్ ఆంధ్ర) : పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిరుమలాపూర్ గ్రామంలో గురువారం జరిగే అమరుడు కామ్రేడ్ బొల్లెద్దుల శ్రీనివాస్ సంస్కరణ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కామ్రేడ్ కే, నారాయణ ముఖ్యఅతిథిగా వస్తున్నారని , ఆయన తో పాటు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎం, బాల నరసింహ, ఇతర రాష్ట్ర నాయకులు జిల్లాల , తాలూకాల, మండలల నాయకులు హాజరు కావడం జరుగుతుందని అలాగే ఆయన బంధుమిత్రులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొంటారని సిపిఐ నాయకులు ఎస్ఎండి ఫయాజ్ తెలిపారు. కావున సిపిఐ పార్టీ నాయకులు పెద్ద ఎత్తు పాల్గొనాలని ఎస్ఎండి ఫయాజ్ పిలుపునిచ్చారు.

## ఢిల్లీ విద్యార్థులపై దాడిని ఖండించిన ఎస్ఎఫ్ఐ.

**- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్.**




ములుగు జూలై 22 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఎస్ఎఫ్ఐ ఖండించింది. బుధవారం ములుగులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.జిల్లా అధ్యక్షులు రవితేజ మాట్లాడుతూ ..... నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై దాడులు, అరెస్టులను వెంటనే ఆపాలని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## క్లినిక్ ఒకరిది వైద్యం మరొకరిది.

**- జిల్లా కేంద్రంలో ఆగని నకిలీ వైద్యుల దందా.**






నిజామాబాద్ జూలై22:( విజన్ ఆంధ్ర ) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నకిలీ వైద్యులపై ఉక్కు పాదం మోపుతున్న వారి ఆగడాలు ఆగడం లేదు. ఏకంగా జిల్లా కేంద్రంలోనే నకిలీ వైద్యురాలి నిర్వాకం వెలుగులోకి వచ్చింది. ఓ పేరు మోసిన సీనియర్ వైద్యుని పేరిట కొనసాగుతున్న క్లినిక్ లో నకిలీ వైద్యురాలు రోగులను పరీక్షించడం విస్మయానికి గురిచేసింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పెద్ద బజార్ ప్రాంతంలో గల భారత్ క్లినిక్ లో కృష్ణమూర్తి సుదీర్ఘకాలంగా వైద్యశీ అందిస్తున్నారు. ఆ వైద్యునికి వయస్సు పై బడటంతో విశ్రాంతి నిమిత్తం ఇంటికే పరిమితమయ్యారు. అయితే ఆ క్లినిక్ ను నడుపుతున్న వైద్యుని కుమారుడు తన తండ్రి స్థానంలో అఖిల అనే మరో వైద్యురాలితో క్లినిక్ ను కొనసాగిస్తున్నారు. జిల్లా కేంద్రంలోనే నకిలీ వైద్యం దందా కొనసాగుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం లేకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఓ సీనియర్ వైద్యుని పేరిట మరొకరు వైద్యం నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని వైద్యాధికారులే వెల్లడించారు. కానీ వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పై ఉందని చెప్పడం కొసమెరుపు. దీనిని బట్టి పెద్ద ఎత్తున ఈ క్లినిక్ నుండి ముడుపులు అందడం వల్లే ఇటువైపు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి క్లినిక్ లపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మాడిపోయిన అన్నం,నీళ్ల సాంబారు తినలేకపోతున్నాం

*మా గోడు పట్టించుకోండి సారూ..!!*

**- నేరేడ్ మెట్ మండల ప్రాథమిక పాఠశాలలో నాసిరకం మధ్యాహ్న భోజనంపై విద్యార్థుల ఆవేదన**






మల్కాజిగిరి, జూలై 22,(విజన్ ఆంధ్ర): నేరేడ్ మెట్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ సరైన భోజనం పెట్టక పోవడంతో సగం మంది విద్యార్థులు ఇంటి బాట పట్టిన పట్టించుకునే వారు లేరు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేస్తూ, పాఠశాలల బలోపేతానికి ఒక వైపు కృషి చేస్తూ ఉంటే, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది. కొంత మంది విద్యార్థులు ఇంటి నుండి భోజనాలను టిఫిన్ బాక్సులలో తెచ్చుకుని భోజనాలు చేస్తున్నామని వాపోతు న్నారు. ఈ పాఠశాలలో మాడిపోయిన అన్నం, నీళ్ల సాంబారు అంద జేస్తున్నారని ఇది తినాలంటే మాకు ఇబ్బందిగా ఉందని పిల్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గోడు ఎవరికి చెప్పాలో అర్థం కాక పెట్టింది తినుకుండా ఉంటున్నామని వాపోయారు. మేం వండినది...పెట్టింది తినండి.లేకపోతే మీ ఇష్టం అని ఈ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట చేసే వాళ్ళ తీరు ఇలా ఉంది. మధ్యాహ్నం భోజనం పట్ల అటు భోజనం వండే నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తుండగా, ఇటు ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా నిర్లక్ష్యం వహించడంతో చాలామంది విద్యార్థులు తమకు సరైన పౌష్టికాహారం అందిం చడం లేదని లబోదిబోమంటున్నారు. ఇకనైనా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ , ఉన్నత అధికారులు స్పందించి ఈ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, నాసిరకం మధ్యాహ్నం భోజనం అందజేస్తున్న వారిని తొలగించి, వారి స్థానంలో కొత్త వారిని నియమించాలని విద్యార్థి సంఘం నాయకులు కోరుతున్నారు. విద్యార్థు లకు నాణ్యమైన పౌష్టికాహా రాన్ని అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## గుండాల మండలంలో అధికారుల కొరత..

# పాలనపై తీవ్ర ప్రభావం!

**- ఏడు గ్రామ పంచాయతీలకు రెగ్యులర్ కార్యదర్శులు లేరు కీలక పోస్టులు ఖాళీ**

**- సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, MPO పోస్టులు భర్తీ చేయాలని కలెక్టర్‌కు ప్రజల విజ్ఞప్తి**




గుండాల, జూలై 22 (విజన్ ఆంధ్ర): యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో ప్రభుత్వ యంత్రాంగం తీవ్ర సిబ్బంది కొరతతో నడుస్తుండటం ప్రజల్లో ఆందోళనకు గురి చేస్తోంది. మండల కార్యాలయంలో కీలక పోస్టులు నెలల తరబడి ఖాళీగా ఉండటంతో ప్రజలకు అందాల్సిన సేవలు ఆలస్యమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలకు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు లేకపోవడంతో పరిపాలన గాడి తప్పుతోంది. ఒకే కార్యదర్శి పలువురు గ్రామాల బాధ్యతలు నిర్వహించాల్సి రావడంతో ప్రజలకు సకాలంలో ధ్రువపత్రాలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ, గ్రామ పాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇదే సమయంలో ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, ఎంపీఓ వంటి అత్యంత కీలక పోస్టులు కూడా ఖాళీగా ఉండటంతో ఫైళ్లు పెండింగ్‌లో పడుతున్నాయని సమాచారం. ప్రజలు చిన్నచిన్న పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారుల కొరత కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాభివృద్ధి పనులు, పరిపాలనా వ్యవహారాలు మందగిస్తున్నాయని ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు చెబుతున్నారు.

"కలెక్టర్ తక్షణమే స్పందించాలి"

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గుండాల మండలంలోని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి, ప్రతి గ్రామ పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని జిల్లా కలెక్టర్‌కు ప్రజలు, ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారుల కొరతను వెంటనే పరిష్కరించి మండల పరిపాలనను గాడిలో పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రైవేటు పాఠశాలల నుంచి బలవంతంగా డబ్బులు వసూళ్లు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- మల్కాజ్గిరి సీపీ సుమతికి 'ట్రస్మా' నాయకులు వినతి**



మల్కాజిగిరి, జూలై 22,(విజన్ ఆంధ్ర): ప్రైవేట్ పాఠశాలల పై దౌర్జన్యాలకు పాల్పడుతూ, బలవంతం గా డబ్బులు వసూళ్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని 'ట్రస్మా' నాయకులు కోరారు. బుధవారం తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమా న్యాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో 'ట్రస్మా' నాయకులు, మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా 'ట్రస్మా' నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాల పేరుతో, కుల సంఘాల పేరుతో, ఆర్టిఐ యాక్టివిష్టుల పేరుతో పాఠశాల నిర్వాహకుల నుంచి బలవంతంగా డబ్బులు వసూళ్లు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. వాపోయారు. ప్రధానంగా ఉప్పల్ ప్రాంతంలో ఇలాంటివారు పాఠశాలల నిర్వాహకులను తాజాగా బెదిరిస్తున్నారని, కొందరిపై కేసులు నమోదు అయిన ట్లు కూడా ఆమెకు తెలిపారు.

**కఠిన చర్యలు తీసుకుంటాం:**

బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్న ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి తమకు స్పష్టమైన హామీని ఇచ్చారని ఈ సందర్భంగా ట్రస్మా నాయకులు తెలిపారు. పాఠశాల నిర్వహకుల పట్ల అనుచి తంగా వ్యవహరిస్తున్న వారిని ఉపేక్షించవద్దని సూచించారు. ఎవరు డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని ట్రస్మా సభ్యులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిరు ఆంజనేయులు, ఉప్పల్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు, పలు పాఠశాలల కరస్పాండెంట్స్ కిరణ్ కుమార్ రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**- గిరిజన సంక్షేమ వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ**





వనపర్తి జిల్లా ప్రతినిధి,జులై 22 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ వసతి గృహాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా రోజువారీగా శుభ్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని రాంనగర్ కాలనీలో ఉన్న కళాశాల బాలుర గిరిజన సంక్షేమ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటగది, స్టోర్‌రూమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ఆహార పదార్థాల నిల్వలు, పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ ఆవరణ, డ్రైనేజీ వ్యవస్థ, మరుగుదొడ్లను తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్యపై ఆరా తీయగా.. 140 మంది సామర్థ్యానికి గాను ప్రస్తుతం 111 మంది విద్యార్థులు ఉన్నారని వార్డెన్ కలెక్టర్‌కు వివరించారు.

నాలాను వెంటనే శుభ్రం చేయించాలి

హాస్టల్ సమీపంలోని నాలా చెత్త, పూడికతో నిండి ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే స్పందించారు. మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి నాలాలో పూడిక తీయించి, డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడటంతో పాటు విద్యార్థులకు తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉండే గదులు, మరుగుదొడ్లు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా వార్డెన్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.

బివిద్యార్థులతో ముఖాముఖిబి

అనంతరం కలెక్టర్ హాస్టల్ విద్యార్థులతో ఆప్యాయంగా ముఖాముఖి మాట్లాడారు. వారికి అందుతున్న వసతులు, భోజనం నాణ్యత, తాగునీరు, ఇతర సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మధు, మున్సిపల్ కమిషనర్, ఇతర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతానికి బీఎల్ఏల సహకారం అవసరం

**- రాజకీయ పార్టీలు చొరవ చూపాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**- జిల్లాలో 77.49% పూర్తయిన డిజిటైజేషన్**



వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 22 (విజన్ ఆంధ్ర) : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎల్ఏలు) ఎన్నికల అధికారులతో సమన్వయంతో పని చేసేలా చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ ఐ ఆర్ పురోగతిపై జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం సమావేశంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ డిజిటైజేషన్ 77.49% పూర్తయిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చురుగ్గానే కొనసాగుతున్నప్పటికీ, వనపర్తి, పెబ్బేరు వంటి పట్టణ ప్రాంతాల్లో కొంత నెమ్మదిగా కొనసాగుతోందని తెలిపారు. కాబట్టి, పట్టణ ప్రాంతాల్లో ఆయా రాజకీయ పార్టీల బీఎల్ఏలు స్థానికంగా పని చేస్తున్న బూత్ లెవల్ అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని తెలిపారు. బిఎల్ఓలతో సహకరిస్తూ ఓటర్లందరూ తమ ఎన్యూమరేషన్ ఫారంలను సమర్పించే విధంగా బి ఎల్ ఏ లు చొరవ తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు నుంచి నాలుగు రోజులు ఎస్ఐఆర్ ప్రక్రియలో అత్యంత కీలకమైనవని తెలిపారు. ఈ సమయంలో రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు అధికారులకు పూర్తి సహకారం అందించి, ఇంకా ఎవరైనా ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం లు తిరిగి ఇవ్వకపోతే, వారు పూరించి ఇచ్చేలా చొరవ తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియకు కూడా ఇదే సరైన సమయమని, ఇందుకు సంబంధించి కూడా రాజకీయ పార్టీలు ఏవైనా సూచనలు చేయదలుచుకుంటే అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు.సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 200 మందికి లేబర్ కార్డు ఈ శ్రమ్ కార్డుల నమోదు




మల్కాజిగిరి, జూలై 22,(విజన్ ఆంధ్ర): ఆశ్రయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏఐటీయూసీ యూనియన్ కాకతీయనగర్, నేరేడ్మెట్ . మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిజిస్ట్రేషన్ నెంబర్ బీ2829 లో సభ్యులైన కార్మికులు 200 మందికి లేబర్ కార్డు ఇశ్రమ కార్డు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అర్హులైన వారందరూ తప్పని సరిగా లేబర్ కార్డు, ఈ శ్రమ్ కార్డు నమోదు చేసుకోవాలని కోరారు. లేబర్ కార్డు ఉపయోగాలు, ఈ శ్రమ కార్డు లేబర్ కార్డు ఉపయోగాలను తెలియ జేశారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు వేతన సమస్యలు ఉంటే మ హెల్ప్ లైన్ నెంబర్ 180012011211 ను సంప్రదించాలని కోరారు. వారి సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెంకట రమణ, అధ్యక్షులు కన్నె గంటి ఆనంద్, ప్రధాన కార్యదర్శి చిలుమూరి ఆనందరావు, కోశాధికారి కాశీమ్ సాహెబ్, ఉపాధ్య క్షుడు కుంచెల మాధవ, క్యాషియర్ తన్నీరు మధు, సిరిగిరి వెంకట్ రెడ్డి, ఆర్గనైజర్ తన్నీరు నారా యణ, సహాయ కార్యదర్శి లు దుగ్గినేని కృష్ణయ్య, వల్లెపు వెంకట్రావు, ఉప్పు టూరి మాల కొండయ్య, దుగ్గినేని వెంకటేశ్వర్లు, ఉప్పటూరి శ్రీను, ఉంచల అంకమ్మరావు, యువజన నాయకులు ఉప్పుటూరి మాలయాద్రి, తన్నీరు పేరయ్య, తన్నీరు శ్రీను, చెంబేటి మాలయాద్రి, ప్రచార కార్యదర్శులు తన్నీరు రమేష్, కుంచెల శ్రీహరి, పాలేటి బాలాజీ, కొమరం శంకర్, ఆర్గనైజర్ తన్నీరు రవి పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**- రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు అరెస్ట్ గర్హనీయం**

**- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



మల్కాజిగిరి, జూలై 22, (విజన్ ఆంధ్ర): కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులపై దాడికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి మోడి , హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ చేపట్టిన ధర్నాలో ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలను అరెస్ట్ చేయడం గర్హనీయమని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమంలో లాఠీ చార్జిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఓల్డ్ ఆల్వాల్ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా తాము ఆందోళన చేపట్టినట్లు చెప్పారు.నిరుద్యోగులపైలాఠీచార్జీ, టియర్ గ్యాస్ ప్రయోగం సరికాదన్నారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జ్ తోట లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు వెంకటేష్ యాదవ్, నిమ్మ అశోక్ రెడ్డి కేబుల్ శేఖర్, కృష్ణ గౌడ్ సూర్య కిరణ్,మల్లె శివ, దేవేందర్, కృష్ణగౌడ్ భాస్కర్, భబిత, వీనస్ మేరీ, లావణ్య, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపర్తిలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ

**- ఆగస్టు 7, 8, 9 తేదీలలో పోటీలు**

**- విజేతలకు జాతీయ ఛాంపియన్‌షిప్‌లో అవకాశం**



వనపర్తి జిల్లా ప్రతినిధి,జులై 22 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఆగస్టు 7, 8, 9 తేదీలలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. మన్మోహన్‌రావు, కార్యదర్శి వెంకట్రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ ప్రతిష్టాత్మక పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల క్రీడాకారులతో పాటు, గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన పలువురు ప్రముఖ క్రీడాకారులు కూడా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన ప్రతిభావంతులైన క్రీడాకారులు సెప్టెంబర్ 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తిలో జరగనున్న 72వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్లో పాల్గొంటారని వివరించారు. క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ఈ పోటీలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# గిన్నిస్ విజేతలకు ఘన సన్మానం

- ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రతిభ చాటిన యువతకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు
- గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం
- ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తేనే మరిన్ని ప్రపంచ రికార్డులు సాధ్యం: ఎమ్మెల్యే



కాప్రా /జూలై 22 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్న గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ విజేతలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి ప్రోత్సహించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. గచ్చిబౌలి స్టేడియంలో గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థులను ఆయన ఘనంగా సన్మానించి సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 26న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో నాచారం టీం మాస్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బి. మోహన్ కుమారుడు బి. రాము, బి. గట్టు, బి. భరత్, బి. చెన్నమ్మ, జే. కృత్విక్, బి. యక్షిత్ వర్ధన్, శివచరణ్, శివకుమార్, మాణితేజ తదితరులు ప్రతిభ కనబర్చి గిన్నిస్ రికార్డు సాధించారు. కార్యక్రమం అనంతరం వారికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సంస్థ నుంచి సర్టిఫికెట్లు, మెడల్స్ అందాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం చేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని చాటుతున్న యువతకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు, ప్రత్యేక అవార్డులు, అత్యున్నత శిక్షణ అవకాశాలు కల్పించాలని కోరారు. ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు తెలంగాణ నుంచి మరిన్ని ప్రపంచ రికార్డు విజేతలు వెలుగులోకి వస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విజేతల విజయాలు రాష్ట్రానికే గర్వకారణమని, వారు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇది ప్రచురణకు సిద్ధంగా ఉండే స్థాయిలో ఉంది. శీర్షిక, భాష, పేరాగ్రాఫ్ నిర్మాణం అన్నీ ప్రాధాన్య తెలుగు దినపత్రికల శైలికి అనుగుణంగా ఉన్నాయి.

# సేవే లక్ష్యం - ప్రజాసేవే నా మార్గం

- దశదిన కర్మలకు నిత్యావసర సరుకులు అందజేసిన బాడిశ నాగరమేష్.



ములుగు జూలై 22 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు జిల్లా మంగపేట మండలం కొత్తమల్లూరు గ్రామానికి చెందిన లిబట్ట రమణలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నాగరమేష్ , బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా ముందుకు వచ్చారు. దశదిన కర్మల కోసం బియ్యం, నూనె డబ్బా, ఇస్త్రీ ప్లేట్లు, డిస్పోలు, కారంప్యాకెట్, పప్పులు తో పాటు వంటకు అవసరమైన నిత్యావసర సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తమల్లూరు మాజీ గ్రామ అధ్యక్షులు మునిగల సాంబుల్, పూర్ణయ్య, స్టాలిన్, రాధాకృష్ణ, అబ్బాయి, వైకుంఠం, లక్ష్మణు, రవి, మనోజ్, లావణ్య, నిర్మల, గణేష్, సోషల్ మీడియా వారియర్ మునిగెల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని గ్రామస్తులు కొనియాడారు.

# వర్షాకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి.

- ఆరోగ్య సిబ్బందికి డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు ఆదేశం.



ములుగు, జూలై 22, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నియంత్రణకు ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, అతిసారం, టైఫాయిడ్, హెపటైటిస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వీటిని నియంత్రించేందుకు జిల్లా స్థాయిలో రేపిడ్ యాక్షన్ టీమ్స్ ను ఏర్పాటు చేస్తున్నామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కూడా టీములు ఉండాలని ఆదేశించారు. జ్వరంతో బాధపడే ప్రతి వ్యక్తి నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షించాలని, గ్రామాల్లో నీటి నిల్వలు, దోమల లార్వా నిర్మూలన, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. "డ్రై డే" కార్యక్రమం, టీమోపాస్ పిచికారీ, పంచాయతీ సిబ్బందితో సమన్వయంతో ఫాగింగ్ చేయాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మలేరియా, డెంగ్యూ రాపిడ్ టెస్ట్ కిట్లు ఇప్పటికే పంపిణీ చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రవితేజ, ఏఎంఓ దుర్గారావు మాస్ మీడియా అధికారి సంపత్, సూపర్వైజర్ సురేష్ బాబు, సబ్ యూనిట్ ఆఫీసర్లు వెంకట్రెడ్డి, భూపాల్ రెడ్డి, సాంబయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా పూర్తి చేయాలి.

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు.



ములుగు జూలై 22 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 25 నుంచి బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే చేస్తూ ఎన్యూమరేషన్ ఫారాలు సేకరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే లి83.03 శాతంలి ఫారాల డిజిటైజేషన్ పూర్తయిందని, మిగిలిన పనిని కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న ఫారాలను సేకరించి వెంటనే డిజిటైజ్ చేసి అప్‌లోడ్ చేయాలన్నారు. ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆగస్టు 10 నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ ప్రారంభమవుతుందని తెలిపారు. ఓటర్ల పేర్ల చేర్పు, సవరణలు, తొలగింపులు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ప్రేమలత, తహసీల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల సిబ్బంది సలీం, నితీష్, రమాదేవి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు

- ఈగల్ ఫోర్స్ డీఎస్పీ సోమనాథం సూచన.
- సీబీసీ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం.






నిజామాబాద్, జూలై22:( విజన్ ఆంధ్ర) : మాధక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ఈగల్ ఫోర్స్ డీఎస్పి సోమనాథం సూచించారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), నిజామాబాద్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ సందర్భంగా బుధవారం గిర్‌రాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈగల్ ఫోర్స్ డీఎస్పి ఎం. సోమనాథం నిజామాబాద్ మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, మంచి స్నేహాలను ఎంచుకుని విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్-ఫ్రీ తెలంగాణ లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు, కఠిన అమలు చర్యలను సమర్థవంతంగా కొనసాగిస్తోందని తెలిపారు. కేవలం సరదాగా మాదకద్రవ్యాలను ఒకసారి వినియోగించినా అది వ్యసనానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాబోయే ఐదు నుంచి ఏడు సంవత్సరాలను విద్య, నైపుణ్యాభివృద్ధికి అంకితం చేసి, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని, సానుకూల స్నేహ వాతావరణాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల వ్యసనం ఆరోగ్యం, విద్య, ఉపాధి, కుటుంబ జీవితాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమానికి రాయబారులుగా మారాలని పిలుపునిచ్చారు. తోటి వారి ఒత్తిడికి లొంగకుండా కుటుంబ సభ్యులు, సమాజంలో అవగాహన కల్పించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా ప్రతీ ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. డ్రగ్-ఫ్రీ తెలంగాణ సాధనలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని కోరారు. శివచరణ్ రెడ్డి, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్, సీబీసీ, నిజామాబాద్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి వల్ల ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలు, ఆరోగ్య సమస్యలపై యువతలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. "డ్రగ్స్‌కు నో… జీవితానికి యెస్" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టి నషా ముక్త్ భారత్ అభియాన్ విజయవంతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈగల్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా ద్వారా సమకూరే నిధులు నేర, ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగించబడుతున్నాయని తెలిపారు. డ్రగ్ మాఫియా ప్రధానంగా యువతనే లక్ష్యంగా చేసుకుంటుందని, అందువల్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సాంగ్ అండ్ డ్రామా బృందం ప్రదర్శించిన పల్లె సుద్దులు జానపద కళారూపం ద్వారా నషా ముక్త్ భారత్ అభియాన్ సందేశాన్ని ఆకట్టుకునే రీతిలో ప్రజలకు చేరవేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు శ్రీమతి నహీదా బేగం, అధ్యాపకులు, శ్రీ మోహన్ దాస్, ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్, ఆకాశవాణి తో పాటు 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# కాక్రోజ్...దేశ ద్రోహుల పార్టీ

- నీట్ పేరుతో దేశ వ్యతిరేక కలాపాలు
- ప్రజాస్వామ్యం ముసుగులో ప్రజల్ని రెచ్చగొడుతున్నారు...
- రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం....



నిజామాబాద్ జూలై22:( విజన్ ఆంధ్ర )కాక్రోజ్ పార్టీ, దానికి మద్దతు తెలుపుతున్న పార్టీలు, నాయకులు దేశద్రోహ కార్యకలాపాలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధ్వజమెత్తారు. ప్రధాని నివాసం వద్ద అరాచకం సృష్టించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బుధవారం నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఒకప్పుడు ఆప్ పార్టీ సోషల్ మీడియా వాలంటీర్ గా పని చేశాడని గుర్తు చేశారు. ఒకవైపు ప్రపంచ దేశాల్లో భారత్ ఆగ్రహానికి నిలబడితే, కాంగ్రెస్ మాత్రం అధికారం కోసం అరాచక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. దేశ ప్రధాని మోదీ అభివృద్ధి పాలన చూడలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. కాక్రోచ్ పార్టీకి మద్దతు తెలుపుతున్న నాయకులంతా దేశద్రోహులేనని ధ్వజమెత్తారు. దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్ చుగ్ గతంలో జాతీయ వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టడంతో, ఆయనపై జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదయిందని తెలిపారు. కాక్రోచ్ పార్టీకి మద్దతు తెలిపే ప్రతి ఒక్కరూ బంగ్లాదేశ్ కి పాకిస్తాన్ కి మద్దతు తెలుపుతూ దేశ వ్యతిరేకులుగా మిగిలిపోతున్నారన్నారు. మమతా బెనర్జీ, స్టాలిన్, అద్దంకి దయాకర్, ప్రకాష్ రాజ్.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది హిందూ వ్యతిరేకులు ఏకమవుతున్నారని చెప్పారు. నీట్ పరీక్ష పేరుతో ఢిల్లీలో అరాచకం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నీట్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. విద్యార్థుల పాఠ్యాంశాల్లో అక్బర్, ఔరంగజేబు వంటి వారి చరిత్రను తొలగించినందుకా అని అన్నారు. అంతకు ముందు పోలీసులు దిష్టి బొమ్మ దహనాన్ని అడ్డుకోవడంతో కొంత తోపులాట జరిగింది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కార్ లక్ష్మీనారాయణ, నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, ఇప్పకాయల కిషోర్, చింతకాయల రాజేందర్, బెల్లాల్ శశాంక్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, న్యాలం సునీత రాజు, బంటు ప్రీతి ప్రవీణ్, మండలాధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఐఐటి విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష్యంగా నాణ్యమైన విద్యాబోధన సాగాలి

- నైపుణ్యాల పెంపుతో అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలపై దృష్టి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




నిర్మల్ జిల్లా,జూలై 22,(విజన్ ఆంధ్ర); ఐఐఐటి విద్యార్థులు విద్య పూర్తిచేసి బయటకు వెళ్లే నాటికే మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందేలా నైపుణ్యాభివృద్ధి ఆధారిత విద్యాబోధన చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ బాసర ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, విశ్వవిద్యాలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరిశ్రమలకు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించేలా విద్యా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించి, విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగాలకు పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని తెలిపారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలు ఏవైనా దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచిం చారు. అలాగే అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బందికి కూడా మెరుగైన పని వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. క్యాంపస్‌లో నిరంతర విద్యుత్ సరఫరా, సురక్షితమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాడమిక్, డిజిటల్, క్రీడా సదుపాయాల విస్తరణతో పాటు విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. క్యాంపస్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ ఇచ్చారు. అనంతరం బాసరలో ప్రతిపాదిత నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, తహసీల్దార్ పవన్ చంద్ర, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల డ్రాపౌట్ లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.




నిర్మల్ జిల్లా,జూలై 22,(విజన్ ఆంధ్ర); ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల డ్రాపౌట్ లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యాశాఖపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న బోధన, సౌకర్యాలు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ తప్పనిసరిగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు చేయాలని చెప్పారు. ఉపాధ్యాయుల హాజరు రోజూ 90 శాతానికి తగ్గకుండా ఉండాలని పేర్కొన్నారు. నూతన విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ మిగిలి ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. బడికి తరచూ రాని, దీర్ఘకాలికంగా హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు తరగతులకు వచ్చే విధంగా చొరవ చూపాలని అన్నారు. విద్యార్థుల అపార్ ఐడి నమోదు పూర్తి చేయాలని చెప్పారు. అపార్ ఐడి నమోదులో సాంకేతిక ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పిల్లలకి ఎవరికైనా ఆధార్ కార్డ్ లేనట్లయితే, వారు ఆధార్ కార్డు పొందేలా కృషి చేయాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల సంఖ్య మరింత పెంచేలా చూడాలన్నారు. అధునాతన బోధనా పద్ధతులు, బృంద చర్చలు, విద్యార్థులు – ఉపాధ్యాయుల ముఖాముఖి, నిరంతర ప్రోత్సాహం వంటి అంశాల ద్వారా చదువులో వెనుకబడిన పిల్లల ప్రగతికి పాటుపడాలన్నారు. ఎప్పటికప్పుడు పోషకులతో సమావేశాలు నిర్వహిస్తూ, అన్ని విషయాలు చర్చించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎం లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో గిరిజన ఆరోగ్య పరిశోధనల కేంద్రం ఏర్పాటు.

- ఎయిమ్స్, ట్రైబల్ యూనివర్సిటీ సంయుక్త ప్రతిపాదన.
- కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.



ములుగు జూలై 22 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు, వైద్య పరిశోధనలను మరింత బలోపేతం చేసేందుకు ములుగు జిల్లాలో "సెంటర్ ఫర్ ట్రైబల్ హెల్త్ అండ్ అకడమిక్ ఎక్సలెన్స్" ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావులి తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో బీబీనగర్ ఎయిమ్స్ డీన్ రిసెర్చ్ లిడా. రాహుల్ నరాంగ్‌లి బృందం కలెక్టర్‌ను కలిసి ఈ ప్రతిపాదనపై చర్చించింది. లిసమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలి సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించే లిసికిల్ సెల్ అనీమియా, తలసీమియా, మలేరియా, డెంగ్యూ, క్షయ, స్క్రబ్ టైఫస్‌లి వంటి వ్యాధులపై ప్రత్యేక పరిశోధనలు చేయనున్నట్లు చెప్పారు. టెలీమెడిసిన్ సేవలు విస్తరించడం, గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ బలోపేతం, గిరిజన యువతకు ఆరోగ్య విద్య, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు శిక్షణ ఇవ్వడం ఈ కేంద్రం ముఖ్య లక్ష్యాలని వివరించారు. ఎయిమ్స్ బీబీనగర్, ట్రైబల్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో వైద్య సేవలు, అకడమిక్ కార్యక్రమాలు నిర్వహించి ములుగును జాతీయ స్థాయి గిరిజన ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డా. గోపాలరావు, ములుగు, ఏటూరునాగారం ఆసుపత్రుల సూపరింటెండెంట్లు డా. చంద్రశేఖర్, డా. సురేష్ తో పాటు ఎయిమ్స్ వైద్య బృందం పాల్గొంది.

# క్రైస్తవ మైనారిటీ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు.

- జూలై 31 వరకు అవకాశం.



ములుగు జూలై 22 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువును జూలై 31 వరకు పొడిగించారు. ఈ మేరకు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి బి. రామ్మోహన్... బుధవారం ఒక ప్రకటనలో అర్హులైన యువతీ, యువకులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్లు, చిన్న వ్యాపారాలకు రూ. 50 వేలలి ఆర్థిక సహాయం అందిస్తోంది. అలాగే డ్రైవర్ సాధికారత కార్యక్రమంలో భాగంగా ఈ-బైక్‌లు, ఈ-స్కూటీలు, పెట్రోల్ బైక్‌లు, స్కూటీలను ఒక్కో యూనిట్ రూ. 1.50 లక్షల వరకు పంపిణీ చేయనున్నారు. కుట్టు మిషన్లు, వ్యాపారాలకు 21 నుంచి 55 ఏళ్ల వయసు, వాహనాలకు 21 నుంచి 50 ఏళ్ల వయసు కలిగిన క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు అర్హులు. కుటుంబ వార్షిక ఆదాయం పట్టణాల్లో రూ. 2 లక్షలు, గ్రామాల్లో రూ. 1.50 లక్షలు మించరాదన్నారు. ఆసక్తి గలవారు *https://tgobmms.cgg.gov.in/* వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు లి040-29801130, 040-23391067లి నంబర్లలో సంప్రదించవచ్చు .

# ఢిల్లీ లాఠీచార్జ్, రాహుల్-ప్రియాంక అరెస్టులను ఖండించిన ములుగు కాంగ్రెస్

- జిల్లా కేంద్రంలో శాంతియుత నిరసన.




ములుగు జూలై 22 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని, సంఘీభావంగా వెళ్లిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో విద్యార్థుల నిరసన రాజ్యాంగ హక్కు అన్నారు. వారిపై బలప్రయోగం చేయడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఖండించారు. రాహుల్, ప్రియాంకల అరెస్టు కేంద్ర ప్రభుత్వ అసహనానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వారిపై కేసులు ఉపసంహరించుకోవాలని, కాంగ్రెస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల గొంతును అణచివేయలేరని స్పష్టం చేశారు. ఈ నిరసనలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఆపద మిత్ర వాలంటీర్లకు 29న కిట్లు పంపిణీ

నిజామాబాద్, జూలై 22 : (విజన్ ఆంధ్ర )అనుకోని రీతిలో సంభవించే ప్రకృతి విపత్తుల సమయాలలో ప్రజలకు సహాయపడేందుకు వీలుగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆపద మిత్ర వాలంటీర్లకు 14 వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని డీ.ఆర్.డీ.ఓ, ఆపద మిత్ర నోడల్ అధికారి సాయన్న తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఈ నెల 29వ తేదీన ఉదయం 10.00 గంటలకు కిట్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని 300 మంది ఆపద మిత్ర వాలంటీర్లకు ఈ కిట్లు అందజేస్తామని, వాలంటీర్లు తమ గుర్తింపు కార్డులతో హాజరై కిట్లు పొందాలని నోడల్ అధికారి సాయన్న సూచించారు.

# చుట్టాలు కాదు... ఖాకీ బలగమే నిజమైన బంధం!

- క్యాన్సర్‌తో చనిపోయిన ఎస్సై కుటుంబాన్ని 2014 బ్యాచ్ 25 లక్షలతో ఆదుకుంది...
- మనసున్న మనుషులు పోలీసులు అని నిరూపించుకున్న వైనం...



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 22 (విజన్ ఆంధ్ర) : ఈ రోజుల్లో ఇంట్లో కష్టం వస్తే చుట్టాలు సైతం వెనక్కి తగ్గుతారు. "మా వల్ల కాదు" అని చేతులెత్తేస్తారు. కానీ రక్త సంబంధం లేకపోయినా "అన్నా నువ్వు ఒంటరివి కాదు" అంటూ 746 మంది కలిసి ఒక కుటుంబానికి అండగా నిలిచారు. వాళ్లే 2014 బ్యాచ్ ఎస్సై లు. "ఖాకీ బలగం" పేరుతో సమాజానికి ఆదర్శంగా నిలిచారు. క్యాన్సర్‌తో నెలల తరబడి పోరాడి మే 19న కన్నుమూసిన మల్కాజిగిరి కీర్తనపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకట నారాయణ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి. సూర్యాపేట జిల్లా తిమ్మాపూర్‌కు చెందిన అతనికి భార్య, బడికి వెళ్లే ఇద్దరు పిల్లలు, వృద్ధ తల్లిదండ్రులు ఉన్నారు. ఇంట్లో సంపాదించే వ్యక్తి లేడు. కుటుంబం ఏం చేయాలో తెలియక కన్నీరు పెట్టుకుంటున్న సమయంలో దేవుడిలా వచ్చారు అతని బ్యాచ్‌మేట్స్... విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్రమంతటా ఉన్న 2014 బ్యాచ్ సభ్యులు "ఒకడు తగ్గితే 745 మంది ఉన్నాం" అంటూ ఏకమయ్యారు. ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ వెల్ఫేర్ సొసైటీ ద్వారా వెంటనే 25 లక్షల రూపాయలు సమకూర్చారు. భార్య, పిల్లల పేర్లపై 20 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి భవిష్యత్తుకు భరోసా ఇచ్చారు. వృద్ధ తల్లిదండ్రులకు 5 లక్షలు ఇచ్చి వారి కళ్లల్లో ఆనందం నింపారు.

**ఇది ఒక్కసారితో ఆగలేదు అన్నా...**

2014లో శిక్షణ పూర్తి చేసినప్పటి నుంచి ఈ బ్యాచ్‌లో మరణించిన 26 మంది ఎస్సై ల కుటుంబాలకు ఇప్పటివరకు 3 కోట్ల 75 లక్షల రూపాయల సహాయం చేశారు. కొందరికి 10 లక్షలు, కొందరికి 25 లక్షలు. డబ్బు లెక్క కాదు, మనిషి ముఖ్యం అనేదే వారి నినాదం. "మేము కలిసి శిక్షణ తీసుకున్నాం. కలిసి ప్రమాణం చేశాం. కష్టమొస్తే కలిసే ఉంటాం. యూనిఫాం విప్పినా బంధం చావదు" అని కన్నీటితో చెప్పారు సొసైటీ సభ్యులు. పోలీస్ అంటే కేసు, లాఠీ అనే ముద్రను చెరిపేసిన ఈ చర్య చూసి జనం నిజంగా సెల్యూట్ చేస్తున్నారు. చుట్టాలు చేయని సహాయాన్ని ఖాకీ బలగం చేసి చూపించింది. రక్తం కన్నా గొప్పది స్నేహం అని ఈ 746 మంది ఆచరణలో నిరూపించారు. కుటుంబాన్ని ఆదుకున్న ఖాకీ బ్యాచ్ కు ప్రజలు మనసున్న మనుషులు పోలీసులని హర్షం వ్యక్తం చేశారు...

# "డ్రగ్స్ వద్దు - భవిష్యత్తు ముద్దు"

- యువతకు ఎస్పీ డి.జానకి పిలుపు
- మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ డెంటల్ కళాశాలలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ అవగాహన సదస్సు...
- 200 మంది విద్యార్థులకు యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ...

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జులై 22 (విజన్ ఆంధ్ర): "మాదకద్రవ్యాల నిర్మూలనే మా ప్రధాన లక్ష్యం. యువతే ఈ సమాజానికి నిజమైన మార్గదర్శకులు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి దేశ భవిష్యత్తును నిర్మించండి" అని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ శక్తివంతమైన సందేశం ఇచ్చారు. తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ డెంటల్ కళాశాలలో మంగళవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై భారీ




అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

**"జీవితాలను నాశనం చేసే డ్రగ్స్"**

కార్యక్రమంలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్, అవగాహన వీడియోల ద్వారా మాదకద్రవ్యాలకు బానిసైన వ్యక్తుల కుటుంబాలు ఎలా రోడ్డున పడ్డాయో కళ్లకు కట్టినట్లు చూపించారు. డ్రగ్స్ వల్ల ఆరోగ్యం, చదువు, ఉపాధి, స్నేహితులు, సమాజంలో గౌరవం అన్నీ కోల్పోతామని వివరించారు.

**ఎస్పీ డి.జానకి కీలక సూచనలు:**

యువత కీలక దశలో ఉన్నారు కాబట్టి ఈ సమయంలో తప్పటడుగు వేస్తే జీవితం నాశనం అవుతుందని,ఎవరైనా డ్రగ్స్ వాడుతూ,




అమ్ముతూ లేదా రవాణా చేస్తూ కనిపిస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.అలాగే వ్యసనపరులను శిక్షించడం లక్ష్యం కాదని, వారిని డి-అడిక్షన్ సెంటర్లకు పంపి మళ్లీ సాధారణ జీవితంలోకి తీసుకురావడమే మా ఉద్దేశం అని అన్నారు.

**విద్యార్థులకు సన్మానం**

జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈగల్ ఫోర్స్ నిర్వహించిన వ్యాసరచన, పోస్టర్, స్లోగన్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎస్పీ సన్మానించారు. ముగ్గురు విజేతలకు గోల్డ్, సిల్వర్, బ్రోన్జ్ మెడల్స్ అందజేశారు. మిగతా పాల్గొన్న విద్యార్థులందరికీ లిఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఐపీఎస్‌లి గారి అప్రిసియేషన్ లెటర్, "యాంటీ డ్రగ్ సోల్జర్" సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. చివరగా 200 మంది విద్యార్థులతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఈగల్ ఫోర్స్ డీఎస్పీ ఎన్.బుచ్చయ్య, ఎస్‌వీఎస్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్, అధ్యాపకులు,ఈగల్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

**ఎస్పీ తుది మాట:**

"ఒక విద్యార్థి మారితే ఒక కుటుంబం బతుకుతుంది. మీరే ఈ పోరాటంలో సైనికులు"

# నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంట్ ముందు విపక్షాల ఆందోళన

- విద్యార్థులపై పోలీసుల దాడి నిరసిస్తూ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నిరసన
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి:
- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య




హన్మకొండ జిల్లా బ్యూరో ఛిఫ్ 22జులై(విజన్ఆంధ్ర ) : నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పార్లమెంట్ ఆవరణలో విపక్ష ఎంపీలు బుధవారం నల్ల దుస్తులు ధరించి ఆందోళన చేపట్టారు. ఈ నిరసనలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును విమర్శించారు.ఈ సందర్భంగా నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ...విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ఘటనలను సహించబోము అన్నారు. పేపర్ లీక్‌లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠినచర్యలుతీసుకోవాలన్నారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేయడం కాకుండా వారి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది" అని పేర్కొన్నారు.నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు పరిరక్షణ కోసం పార్లమెంట్ లోపల, బయట తమ పోరాటం కొనసాగుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# ఆదాయంలో కోట్లు... వసతుల్లో చాట్లు...

## "విజన్ ఆంధ్ర" ప్రత్యేక కథనానికి స్పందన...

- రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు శాశ్వత భవనాల దిశగా అడుగు
- 35 గుంటల స్థలం కేటాయింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు, సిబ్బంది...


ఆదాయంలో 'కోట్లు'.. వసతుల్లో 'చాట్లు'
విజన్ ఆంధ్ర 17 Jul 2026 - Page 3

**VISION ANDHRA EFFECT**

షాద్ నగర్, జూలై22 (విజన్ ఆంధ్ర) : "ఆదాయంలో కోట్లు... వసతుల్లో చాట్లు "విజన్ ఆంధ్ర అనే శీర్షికతో వెలువడిన ప్రత్యేక కథనానికి ప్రభుత్వం, అధికారులు సానుకూలంగా స్పందించారు. ఎన్నో ఏళ్లుగా సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఫరూక్‌నగర్, షాద్‌నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాల యాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి కీలక అడుగు పడింది.



ప్రభుత్వం షాద్‌నగర్ పాత జాతీయ రహదారి పక్కన ఉన్న పాత కోర్టు స్థలంలోని సర్వే నంబర్ 178లో 35 గుంటల భూమిని రెండు రిజిస్ట్రేషన్ కార్యాలయాల భవనాల నిర్మాణం కోసం కేటాయించింది. బుధవారం ఫరూక్‌నగర్ తహసీల్దార్ సమక్షంలో స్థలానికి హద్దులు నిర్ణయించి, ఫరూక్‌నగర్ ఇన్‌చార్జ్ సబ్-రిజిస్ట్రార్ వికాస్ రెడ్డి, షాద్‌నగర్ సబ్-రిజిస్ట్రార్ శేషగిరికి అధికారికంగా స్వాధీనం చేశారు. ఏటా కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చే ఈ కార్యాలయాలు ఇప్పటి వరకు సరైన వసతులు లేక అద్దె భవనాల్లో కొనసాగుతుండటంతో ప్రజలు, సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై వెలువడిన ప్రత్యేక కథనం అనంతరం ప్రభుత్వం చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూమి కేటాయింపుతో నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమై, ఏడాది గడువులోపు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు అందుబాటులోకి వస్తాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో రిజిస్ట్రేషన్ సేవలు మరింత సమర్థవంతంగా, ప్రజలకు సౌకర్యవంతంగా అందే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.

# ఎల్లంపల్లి గుండె ఎండిపోతోంది...!!

# రైతు కంటిపాప కన్నీరవుతోంది

- జూలై ఆఖరైనా నిండని ఎల్లంపల్లి
- ఎత్తిపోయండి అని బీఆర్ఎస్
- అసలు నీళ్లే లేవని కాంగ్రెస్
- కాలం వెనుకడుగు వేసింది
- ఎల్నినో కన్నెర్ర చేసింది

*గోదావరి నిండాల్సిన వేళ శ్రీపాద ఎల్లంపల్లిలో 8 టీఎంసీలే మిగలడంతో, ఉమ్మడి కరీంనగర్‌లోని 1.88 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే ప్రమాదంలో పడింది. ఎల్నినో దెబ్బకు వర్షాలు పడక కరువు నీడలు కమ్ముకుంటే... 'నీళ్లు ఎత్తిపోసి నింపాలని' బిఆర్ఎస్, 'లభ్యత లేదని' కాంగ్రెస్ మాటల యుద్ధం సాగిస్తున్నాయి. ఇటు హైదరాబాద్ తాగునీరు, అటు ఎన్టీపీసీ అవసరాలు ప్రశ్నార్థకమవుతుండగా... నాయకుల సవాళ్ల నడుమ నీటి చుక్క కోసం అమాయక రైతన్నే నలిగిపోతున్న నేపథ్యపు "ఎల్లంపల్లి డ్యాం విజన్ ప్రత్యేక కథనం".*





హైదరాబాద్, జూలై 22:

పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల సరిహద్దులో గోదావరి నదిపై నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైన బహుళార్థసాధక బ్యారేజీగా సేవలందిస్తోంది. సుమారు 20.175 టీఎంసీల పూర్తి నీటి నిల్వ సామర్థ్యంతో, 62 క్రస్ట్ గేట్లతో నిర్మితమైన ఈ డ్యామ్ ప్రధానంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ఉమ్మడి ఆయకట్టుకు తాగు, సాగునీటిని అందిస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని విస్తృత ప్రాంతాలకు దశలవారీగా నీరు అందుతోంది. ఎల్లంపల్లి కెనాల్ నెట్‌వర్క్, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా సుమారు 1.51 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించడంతో పాటు, మరో 37,000 ఎకరాల పాత ఆయకట్టును స్థిరీకరించేందుకు ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. అంతేకాకుండా, రామగుండం ఎన్టిపిసి థర్మల్ పవర్ ప్లాంట్‌కు, హైదరాబాద్ మహానగర తాగునీటి అవసరాలకు, పరిసర జిల్లాల్లోని పరిశ్రమలకు నీటిని సరఫరా చేస్తూ ఈ ప్రాంత వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే జూలై చివరివారం వచ్చినకూడా కనీసం 8 టిఎంసిల నీరు కూడా ఎల్లంపల్లి డ్యాంలో నిల్వ లేదు. నాయకుల మాటల మూటల మధ్య, గోదావరి తల్లి ఒడిలో నీళ్లు ఇంకిపోయి అన్నదాతల పేగులు తెగుతున్నాయి. కాలువల ముందర కాపలా కాస్తున్న రైతు కళ్లల్లో ఇప్పుడు ఆశాభంగపు ఆరాటమే కనిపిస్తోంది. నీళ్లొస్తాయని, ఎండబెట్టిన ఆశలు చిగురిస్తాయని ఎదురుచూస్తున్న అన్నదాతలకు వానదేవుడి లీలలు, నాయకుల మాటల యుద్ధాలు మిగిల్చింది దిగులు మాత్రమే.

**శ్రావణం వచ్చేస్తోంది... సాగునీరు ఏది బాబోయ్?**

జూలై ఆఖరి వారంలోకి అడుగుపెట్టినా, ఎల్లంపల్లి ప్రాజెక్టు వైపు చూస్తే గుండె తల్లడిల్లుతోంది. కిలోమీటర్ల మేర పరుచుకోవాల్సిన జలసిరి, కేవలం 8 టీఎంసీల వద్దే ఆగిపోయి ప్రాజెక్టు అడుగంటిన దృశ్యాలను ఆవిష్కరిస్తోంది. వానకాలం సగం గడిచినా 'గోదారి తల్లుడు' పారకపోవడంతో, ఆయకట్టు కింద ఎకరాన్ని ఆశగా నమ్ముకున్న అన్నదాతలు ఆకాశం వైపు దీనంగా చూస్తున్నారు.

**సవాళ్లు - ప్రతిసవాళ్ల నడుమ నీటి బొట్టు బందీ!**

ప్రాజెక్టు అడుగంటితే నాయకుల మాటల తూటాలు మాత్రం ఎల్లంపల్లిని వేడెక్కిస్తున్నాయి.

**బిఆర్ఎస్ డిమాండ్**

కాళేశ్వరం నుంచి నీళ్లను ఎత్తిపోసి వెంటనే ఎల్లంపల్లిని నింపాలి. రైతులకు నీరందించి పంటలను కాపాడాలి అని బిఆర్ఎస్ గళమెత్తుతోంది.

**కాంగ్రెస్ సమాధానం**

ఎగువన అసలు ప్రాజెక్టుల్లోనే సరిపడా నీళ్లు లేవు, అలాంటప్పుడు నీటిని ఎలా ఎత్తిపోయాలి? ఉన్న నీటిని సర్దుబాటు చేస్తూనే ప్రయత్నిస్తున్నాంఅని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

ఈ రెండు వైపుల మాటల యుద్ధంలో మధ్యలో నలిగిపోతోంది మాత్రం అమాయక రైతన్నే. రాజకీయం రాజకీయాన్నే చేస్తోంది... కానీ, కాల్వ చివరన నీటి కోసం పాతపడే రైతు గుండెల్లో మాత్రం ఆందోళన మంటలు రేగుతున్నాయి.

**ఎల్నినో కన్ను... ప్రకృతి కన్నెర్ర!**

ఈ ఏడాది కాలం మునుపటిలా లేదు. రుతుపవనాలు ముఖం చాటేశాయి, 'ఎల్నినో' ప్రభావం కన్నెర్ర చేసి వర్షాలను ఎగరగొట్టింది. సకాలంలో పడాల్సిన వానలు పడకపోవడంతో చెరువులు, బావులు, ప్రాజెక్టులు ఎండమావుల్లా మారుతున్నాయి. కాలం వెనుకడుగు వేసింది...

**ఎల్నినో కన్నెర్ర చేసింది...**

రైతన్న శ్రమను, ఆశలను బూడిదలో పోసిన పన్నీరు చేసింది. నేలలో విత్తనం నాటి, ఆకాశం వైపు దండం పెట్టి, ఎల్లంపల్లి నీటి కోసం కళ్లల్లో వత్తులేసుకుని చూస్తున్న రైతన్నకు కావాల్సింది ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలు కావు...ఒక్క నీటి బొట్టు.

మరి ప్రకృతి కరుణిస్తుందో, లేక ఉన్న వనరులనే ఉపయోగించి పాలకులే ఆదుకుంటారో వేచి చూడాలి. ఏది ఏమైనా, ఎల్లంపల్లి ఎండకుండా, రైతు కన్ను కలత పడకుండా కాలం కరుణించాలని కోరుకుందాం.

**- గడ్డం సంతోష్ రాజ్**
**స్పెషల్ కరస్పాండెంట్ (విజన్ ఆంధ్ర)**

# వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

**వృద్ధుల మెయింటెనెన్స్ అమలును పర్యవేక్షించాలిలి**

**మండల వారీగా పర్యవేక్షణ కమిటీలు - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్, జులై 22 విజన్ ఆంధ్ర : వయోవృద్ధుల సంక్షేమ చట్టాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని, వయోవృద్ధుల శాఖ, రెవిన్యూ, పోలీస్ సమన్వయంతో వయోవృద్ధుల మెయింటెనెన్స్ యాక్ట్ అమలును పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు, మెయింటెనెన్స్ యాక్ట్ అమలు పర్యవేక్షణ తదితర అంశాలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధులు తమ పిల్లలనుండి పరిహారం కోరుతూ వచ్చిన దరఖాస్తులు ఏ స్థాయిలో ఉన్నాయో 15 రోజులకు ఒకసారి సమీక్షించాలని ఆదేశించారు. ఇదివరకే ఆర్డీవో కార్యాలయం నుండి మెయింటెనెన్స్ ఉత్తర్వులు జారీ అయి ఉన్న తల్లిదండ్రులకు ప్రతినెలా పిల్లల సొమ్ము అందుతున్నదీ లేనిదీ పర్యవేక్షించాలని అన్నారు. వయోవృద్ధుల మెయింటెనెన్స్ ఇతర అంశాలకు సంబంధించి మండల స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈ కమిటీలో సిడిపిఓ, తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ తదితర అధికారులను నియమించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ కమిటీ వయోవృద్ధుల కేసుల స్థాయిని పరిశీలించాలని, మెయింటినెన్స్ పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆర్డీవో జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం తల్లిదండ్రులకు ప్రతినెలా మెయింటెనెన్స్ ఇవ్వని వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. వయోవృద్ధుల ఫిర్యాదులు పరిష్కరించేందుకు కౌన్సిలింగ్, మెయింటెనెన్స్ ఉత్తర్వులు తదితర చర్యల అనంతరం సమస్యలు పరిష్కారం




కానిపక్షంలో తదుపరి చర్య కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సిఫారసు చేయాలని అన్నారు. వయోవృద్ధుల కేసులకు సంబంధించి తీసుకున్న చర్య పై పోలీసు శాఖ ప్రతి 15 రోజులకు ఒకసారి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రుల మెయింటినెన్స్ విషయంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు తూచా తప్పకుండా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ హరిప్రసాద్, ఆర్ డి ఓ లు షర్మిల, జల కుమారి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, న్యాయ సేవాధికార సంస్థ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్, సిడిపిఓలు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.

# ట్రాన్స్ కో డివిజనల్ ఇంజనీర్ ఇంట్లో ఏసీబీ సోదలు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 22 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ ట్రాన్స్కో లో డివిజనల్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ము త్యం వెంకటరమణ, నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికా రులు బుధవారం ఉదయం ఆకస్మితగా ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. ఆయన ఆదాయానికి మించి అక్రమంగా ఆస్తులు కూడబెట్టా రనే ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ముత్యం వెంకట రమణకు సంబంధిం చిన నివాసాలు, బంధువుల ఇళ్లతో పాటు పలు ప్రాంతా ల్లో ఏకకాలంలో సోదాలు కొనసాగు తున్నాయి. ఆదా యానికి మించిన ఆస్తులు కూడబెట్టా రన్న ఆరోపణలపై ఈ దాడులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం నుంచి ఏసీబీ బృందాలు రంగంలోకి దిగాయి. మాదాపూర్ లోని మీనాక్షి టవర్స్ లో ఉన్న ఏడో అంతస్తు ఫ్లాట్ సహా రాష్ట్రంలోని మొత్తం 10కి పైగా ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తు న్నారు. ఈ ఆపరేషన్ లో సుమారు 10 ప్రత్యేక బృందాలు పాల్గొన్నట్లు సమాచారం. ఖమ్మం జిల్లా పాల్వం చలోని ఆస్తులతో పాటు కుటుంబ సభ్యులు, బంధువు లకు సంబంధించిన నివాసాల్లో కూడా అధికారులు తనిఖీలు చేపట్టారు. సోదాల సందర్భంగా ఇంట్లో విలాసవంత మైన ఖరీదైన చేతి గడియారాలు, 20కి పైగా విదేశీ మద్యం బాటిళ్లు లభించాయి. స్వాధీనం చేసుకున్న వాచీల మార్కెట్ విలువను అధికారు లు ఆన్‌లైన్ ద్వారా పరిశీలిస్తున్నారు. వీటి అసలు ధర, కొనుగోలు వివరాలపై కూడా విచారణ కొనసాగుతోంది. ఇంట్లో వ్యవసాయ భూములు, ఓపెన్ ప్లాట్లు, ఇతర స్థిరాస్తు లకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాల్లో భాగంగా ముత్యం వెంకట రమణకు సంబంధిం చిన బ్యాంకు లాకర్లు కూడా గుర్తించినట్లు సమాచారం. వాటిని తెరిచి పరిశీలించేం దుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నా రు. లాకర్లలో లభించే నగదు, బంగారం లేదా ఇతర విలువైన వస్తువుల ఆధారంగా కేసులో మరిన్ని వివ రాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# అయ్యప్ప ఆలయం లో అత్యశీత వైభవం గా లక్ష్మీ గణపతి హోమం,



పెబ్బేరు జులై 22.(విజన్ ఆంధ్ర ) : వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న వారాహి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శ్రీ లలితా త్రిపురసుందరి దేవి సన్నిధానంలో ఎనిమిది రోజులుగా నిర్వహిస్తున్న వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగిన హోమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా, భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. వారాహి దేవి అత్యంత శక్తివంతమైన దేవతగా భక్తులు విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ మహిళలు విశేష భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, ప్రతి రోజూ భిన్నమైన అలంకరణలతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. వివిధ పుష్పాలు, ఆభరణాలు, సంప్రదాయ అలంకరణలతో దర్శనమిచ్చిన శ్రీ వారాహి దేవిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు వెంకటేశ్వర్ గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని భక్తులు అభినందించారు. ఈ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, మహిళా భక్తులు, యువత, గ్రామ పెద్దలు మరియు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల "జై వారాహి మాత" నినాదాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమోగింది.

## పదోన్నతి పొందిన ప్రొఫెసర్లకు సత్కారం



మహబూబ్నగర్ జూలై 22 (విజన్ ఆంధ్ర) : పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాలలో పదోన్నతి పొందిన అధ్యాపకులను ఒప్పంద అధ్యాపకుల ఐకాస ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పియువిసి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత స్థానంలోకి తీసుకెళ్లాలన్నారు. ప్రొఫెసర్లు డాక్టర్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ చంద్ర కిరణ్ డాక్టర్ నూర్జహాన్ డాక్టర్ కిషోర్ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నాగం కుమారస్వామిలను శాలువాలతో సత్కరించారు.

# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పై పోలీసుల దాడి ప్రజాస్వామ్యంపై దాడే - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

- విద్యార్థులు, కాంగ్రెస్ నేతలపై లాఠీచార్జీ ఖండనీయం ఎమ్మెల్యే
- ఛలో లోక్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- శాంతియుత నిరసనకారులపై బలప్రయోగం దురదృష్టకరం
- భిన్నాభిప్రాయాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత: అనిరుధ్ రెడ్డి
- ప్రజల గొంతును అణచివేసే చర్యలు తగవు




జడ్చర్ల, జులై 22, (విజన్ ఆంధ్ర): రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన ఛలో లోక్ భవన్ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, మంగళవారం ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులు, కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుతంగా తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుంటూ నిరసన తెలుపుతున్న వారిపై లాఠీచార్జీలు చేసి, రక్తసిక్తమైన పరిస్థితులు సృష్టించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని మండిపడ్డారు. ప్రజల గొంతును అణచివేసేందుకు బలప్రయోగం చేయడం ఏ ప్రభుత్వానికీ తగదని, ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌పై కాంగ్రెస్ ఆగ్రహం!

- గాంధీ చౌక్‌లో హోరెత్తిన నిరసన ధర్నా
- ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం.. దద్దరిల్లిన నినాదాలు
- నీట్ లీకేజీపై ప్రశ్నిస్తే కక్షసాధింపా?

కాంగ్రెస్ నాయకుల మండిపాటు





వనపర్తి జిల్లా ప్రతినిధి,జులై 22 (విజన్ ఆంధ్ర) : నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో బుధవారం నిర్వహించడం జరిగింది. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం పై కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే.. సమాధానం చెప్పకుండా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వం నిర్బంధ ధోరణి అవలంబిస్తుందని మండిపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇంటి ముందు ప్రతిపక్ష నేతలు ధర్నా చేస్తున్న సందర్భంలో.. అక్రమంగా అరెస్టులకు పాల్పడుతున్నారని దుయ్యబడ్డారు. దేశ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల, పేద వర్గాల పక్షాన గళం విప్పుతోందని పేర్కొన్నారు. లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తోందని నాయకులు మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలి. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి. గాంధీ చౌక్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. లేనిపక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు .దేశ ప్రధాని మోదీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్, పట్టణ అధ్యక్షులు కదిరి రాములు, వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, గోపాల్పేట మండల అధ్యక్షులు నరహరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కాకుల సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదిత్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి అని తహసిల్దార్ కి వినతి!!

- ఎస్, హన్మంతు సిపిఎం మండల కార్యదర్శి



కొల్లాపూర్ జూలై 22 : ( విజన్ ఆంధ్ర ) : పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులు కల్పించాలని బుధవారం మండల తహసిల్దార్ భాస్కర్ కి సిపిఎం పార్టీ పెంట్లవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ ,హన్మంతు మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న జిల్లా పరిషత్, యుపిఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలలో సర్వే చేయడం జరిగింది అని ,కొన్ని పాఠశాలలో వంట గదిలు నిర్మాణంలో లేవని ,అలాగే ప్రహరీ గోడలు లేవని విద్యార్థులకు టాయిలెట్స్ మరుగుదొడ్ల సౌకర్యం లేక తీవ్రమైనటువంటి ఇబ్బందులు పడుతున్నారని, ఆర్వో తాగునీటి కూడా లేనటువంటి పరిస్థితి ఉందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూరగాయల ధరలు పెంచక ఇవ్వకపోవడం వలన విద్యార్థులు నాణ్యమైన పౌష్టికాహారాన్ని తినలేక పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని స్కూళ్లు గదులు పై పెచ్చులు ఊడిపోతున్నాయని అట్లాగే కొన్ని స్కూళ్లలో అదనపు గదులు నిర్మాణాలు జరుగుతున్నాయి అని తక్షణమే వాటిని నిర్మాణం చేసి స్కూళ్లకు అప్పగించాలని అన్నారు. విద్యార్థులకు అల్పాహారం ఎక్కడ అమలు చేయడం లేదని యూనిఫార్మ్ ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పెంట్లవెల్లి ఎంపీపీఎస్ స్కూల్ కు గదులు నిర్మాణం చేశారని వాటిని ప్రారంభం చేసి విద్యార్థులకు అప్పజెప్పడంలో అధికారులు చొరవ చూపాలని కోరారు. హైస్కూల్ గదుల కొరత తీవ్రంగా ఉందని గదులు నిర్మాణంలో ఉన్నాయి, తక్షణమే వాటిని ప్రారంభం చేసి ఇవ్వాలని కోరారు. కంప్యూటర్ విద్యను అందించాలని శారీరకంగా విద్యార్థులు ఎదుగుదల కోసం పీఈటీలు చాలా స్కూళ్లలో లేరని తక్షణమే పిఈటిల పోస్టులను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి విద్యార్థులకు నిర్మాణంలో ఉన్నటువంటి గదిని తక్షణమే నిర్మాణం చేసి ఇవ్వాలని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల క్రీడా వస్తువుల దుర్వినియోగంపై జిల్లా విద్యాశాఖ అధికారులు నిగా పెట్టాలని జిఎస్టి బిల్లులతో విద్యార్థుల ఆటవస్తులను కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని వాళ్ళు జిల్లా అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీమండల కమిటీ సభ్యులు ఎల్లగౌడ్ బండారుశ్రీనివాసులు ఎస్ గోపాల్ నాయకులు మంజునాథ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎంఎంఎస్ (చీవీమీ) పరీక్షకు ఆగస్టు 24 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

- ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు గడువులోపు దరఖాస్తులు పూర్తి చేయాలి
- జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) జూలై 22 బుధవారం : నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించే 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (చీవీమీ) పరీక్ష కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 24వ తేదీ వరకు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరుకావాలనుకునే విద్యార్థులు ష్ట్రజు://ఎంవ్.వశ్రీఖఅ–స్త్రుఖు.స్త్రశీజ.ఱఅ అనే వెబ్‌సైట్ ద్వారా నిర్దేశిత గడువులోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదు అనంతరం దరఖాస్తు ఫారం, ఎన్ఆర్ (రెండు కాపీలు), ఎస్‌బీఐ కలెక్ట్ ఫీజు రసీదు ప్రింటెడ్ కాపీలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధృవీకరించి సెప్టెంబర్ 1, 2026 లోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. ధృవీకరణ లేకుండా వచ్చిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు తమ కుల ధృవీకరణ పత్రాల ధృవీకరించిన ప్రతులను తప్పనిసరిగా జతచేయాలని, దివ్యాంగ (గాం) అభ్యర్థులు వైద్య ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని సూచించారు. సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించని పక్షంలో వారిని జనరల్ అభ్యర్థులుగా పరిగణిస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రతి అభ్యర్థి ఆదాయ ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా జతచేయాలని, లేనిపక్షంలో దరఖాస్తు రద్దు చేయబడుతుందని తెలిపారు. ఎన్‌ఎంఎంఎస్ పరీక్షను 2026 డిసెంబర్ 1న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు ఎలాంటి ఆలస్యం చేయకుండా గడువులోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని డిఇఓ రమేష్ కుమార్ కోరారు.

# ఎరుకలి చౌడమ్మకు 2.50 లక్షల ఎల్‌వోసీ అందజేత

## - ఎమ్మెల్యే మేగారెడ్డి చొరవతో ఎల్‌వోసీ సాయం

పెబ్బేరు జులై 22 (విజన్ ఆంధ్ర ): పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన ఎరుకలి చౌడమ్మ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండటంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని కోరింది. దీనిపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెంటనే స్పందించి, రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయల) విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ (ఎల్ ఓ సి ) ని మంజూరు చేయించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఎల్‌వోసీ పత్రాన్ని బాధితురాలు ఎరుకలి చౌడమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో ఎమ్మెల్యే ముందుంటారని కొనియాడారు. సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ ద్వారా పేదలకు పెద్ద ఆసుపత్రుల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. ఆపద సమయంలో రూ. 2.50 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేగారెడ్డికి, అందజేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్‌కు బాధితురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంతం దయాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్ సురేందర్ గౌడ్ బుగ్రమౌని రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్రహారం తండాలో ఘనంగా వనమహోత్సవం..

- ఇంటింటికి మొక్కల పంపిణీ



చారకొండ,జులై 22(విజన్ ఆంధ్ర )మండలంలోని అగ్రహారం తండాలో వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని,పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఉపసర్పంచ్ ఉమా రవి నాయక్,వార్డు సభ్యులు రాంలాల్ ,రఘు,గ్రామ మహిళలు,స్థానిక ప్రజలు పాల్గొని మొక్కలను స్వీకరించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని,అందరూ నాటిన మొక్కలను సంరక్షించాలని అధికారులు సూచించారు.

# వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- మునిసిపల్ కమీషనర్ పి చంద్ర శేఖర్ రావు



అయిజ జూలై 22 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశానుసారం ఏర్పాటు చేసిన కో ఆర్డినేషన్ సమావేశంలో కమీషనర్ పి చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్నినో ప్రభావం వలన వర్షాలు అతి తక్కువగా కురిసే అవకాశం ఉందని, అందువలన పట్టణంలోని అన్ని వార్డులలోని ప్రజలకు వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేలా ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్ల ముందు చిన్న చిన్న ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా మునిసిపల్ సిబ్బంది,అర్ పి. లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే వర్షాలు తక్కువ గా కురిసి తీవ్ర నీటి యద్దడి ఏర్పడుతుందని, అందువలన ఇప్పుడు నీటిని పొదుపుగా వినియోగించాలని, నీటిని వృథాగా పోనివ్వరాదని ప్రజలకు తెలియజేయాలని, సూచించారు. అలాగే ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల కూడా అవగాహన కల్పించాలని, ఇంటి పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, పాత టైర్లు,పూల కుండీలలో,తాగి పడేసిన కొబ్బరి బొండాలలో, వాడని నీటి నిల్వ పాత్రలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసి లార్వా లాంటి వ్యాధికారక కీటకాల పెరుగుదల లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటి దగ్గర ఉన్న నల్లా లకు మూతలు లేదా టాప్ లు ఉన్నాయో లేదో చూసుకోవాలని, టాప్ లేకుండా నీరు వృథా గా పోయే వారికి ఒకటి రెండు సార్లు చెప్పి తదుపరి నల్లా లకు డమ్మీ లు వేసి నీటి వృదా ను అరికట్టాలని వాటర్ సప్లయ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఇంజనీర్ రాజశేఖర్, టిపిబిఓ సాత్విక్, కౌన్సిలర్లు సంతోషమ్మ, మాదిగ జ్యోతి, రాధమ్మ, సులోచనమ్మ, యుగంధర్, మద్దిలేటి , మునిసిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మునిసిపల్ సిబ్బంది,అర్ పి. లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు



పెబ్బేరు జులై 22 ( విజన్ ఆంధ్ర ) : పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బి ఎల్ ఓ లకు అవసరమైన దిశానిర్దేశం చేస్తూ, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలో ఇప్పటికే 80 శాతం ఎస్ ఐ ర్ ప్రక్రియ పూర్తవడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అధిక శాతం పూర్తవడానికి కృషి చేసిన బి ఎల్ ఓ లను అభినందిస్తూ , మిగిలిన ప్రక్రియను కూడా అదే నిబద్ధతతో పూర్తి చేసి ప్రతి అర్హ ఓటరు వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ వడ్డె రమేష్ రాంచంద్రయ్య గోపాల్ బాలస్వామి యాదగిరి నరేందర్ రెడ్డి బి ఎల్ ఓ లు పరమేష్ హైమావతి పద్మ అలివేల పాల్గొన్నారు.

# పార్కిన్సన్ వ్యాధిబాధితుడికి రూ.2.25 లక్షలు మంజూరు

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందచేత

నిజామాబాద్,జూలై22 : వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన మాడవేడి బాలకుమార్ పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బాధితుడి వైద్య చికిత్స కోసం రూ. 2,25,000 విలువైన ఎల్ఓసీ మంజూరు చేయించి, బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా మాడవేడి బాలకుమార్ కుటుంబ సభ్యులు తమ క్లిష్ట సమయంలో అండగా నిలిచి, చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు